

'రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కళకళలాడాలి. పాడిపంటలతో పులకించిపోవాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 192

ఆదివారం 2-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్‌లో కొనుగోలుదారుల సందడి

దసరాకు సోనోవిజన్ అందించే డిస్కౌంట్ సేల్‌ను ఈ సంవత్సరం ప్రజలు అనూహ్యంగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా సోనోవిజన్‌లో లభించే స్క్రాచ్ కార్డ్ స్కీమ్ అందరిని ఆకట్టుకుంటుంది. మాములు డిస్కౌంట్‌తో పాటు కార్డ్ స్క్రాచ్ చేయగా మినిమం 6% పైన కొంతమందికి మరింత ఎక్కువ పర్సంటేజ్ డిస్కౌంట్ రావడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరియు క్యాష్ బ్యాక్ ఆఫర్స్‌లో 22.5% వరకు అదనంగా డిస్కౌంట్ లభించడం వలన కొనుగోలుదారులకు లాభదాయకంగా ఉంది.



దసరా శుభాకాంక్షలతో...
సోనోవిజన్ దసరా సేల్
Lowest Prices GUARANTEED Best Service
LG
Life's Good
OLED
Experience the Best of Cinema, Sports and Gaming.
THE ONE AND ONLY
Celebration Of Your Success
LG OLED
WORLD'S LARGEST OLED TV | 97 G2
WORLD'S ONLY ROLLABLE OLED TV | 65 R1
WORLD'S FIRST 8K OLED TV | 88 Z2
Range Starts from ₹119990*
SELF-LIT OLED
α9 AI Processor
Dolby VISION IQ
Dolby ATMOS
NVIDIA G-SYNC
Eye Comfort Display
ThinQ AI
FESTIVE OFFERS*
FREE LG Smart TV worth up to ₹31490* (With OLED42 C2)
FREE* Soundbar worth up to ₹64990* (With select LG TVs)
Upto 20%* CASHBACK Max ₹20000* ON CREDIT / DEBIT CARDS
1 EMI FREE*
5 YEAR* ASSURANCE On purchase of select LG TVs
TONE Free FN5 SPECIAL PRICE ₹2990* (With select OLED TVs)
AWARDS*
World's No.1 OLED TV Brand* For 9 Consecutive Years
CES Innovation Awards 2022
Power of Trust India's Most Trusted TV Brand For 3 Consecutive Years
Power of Desire India's Most Desired TV Brand For 3 Consecutive Years
Care & Delight LG Service
LG 24 x 7 CUSTOMER CARE 1800-315-9999 1800-180-9999 (Toll Free) 5757554 (Send SMS)
www.lg.com/in/support
LG WhatsApp No. 9711709999
LG Service India Mobile App Available at Google Play
www.facebook.com/lgindiapage/
www.twitter.com/LGIndia
To know more about LG, visit www.lg.com/in
Regd. Office: LG Electronics India Pvt. Ltd., A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044 CIN No. U32107DL1997PTC220109
Contact your nearest LG Authorised Dealer.
Bank of Baroda
citi
FEDERAL BANK
SBI card
Standard Chartered
amazon pay Upto 2.5% క్యాష్ బ్యాక్ (1000/- వరకు క్యాష్‌బ్యాక్ క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు, షరతులు వర్తిస్తాయి)
BharatPe PhonePe బ్యాంక్ కార్డు పై చెల్లించే సదుపాయం (అదనపు చార్జీలు లేకుండా)
visit : www.sonovision.in మా టీమ్ ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్ సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నారు.
అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన APలో అత్యంత నమ్మకమైన షోరూం సోనోవిజన్
విజయవాడ, ఏలూరు రోడ్, రామమందిరం దగ్గర. 9440804182, 9246666202
విజయవాడ, విజయప్లాజా, ఏలూరు రోడ్, విజయవాడ 9154281648, 649, 650.
విజయవాడ, ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట. 9100991701, 9440804184
విజయవాడ, యం.జి.రోడ్, ఆల్ ఇండియా రేడియో ఎదురు. 9246666203, 9154281640
విజయవాడ, పటమట, మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. 9246661616, 9100991702
విజయవాడ, కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్ 9440804183, 9246666209
శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్డు, విజయవాడ. 8712600531, 32, 33
గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్. 8333924930, 9154281628
ఎనికేపాడు, ఏలూరు రోడ్. 9100991703, 9154281626
పోరంకి, మెయిన్ రోడ్ సెంటర్. 9154281645, 46, 47
గుడివాడ, ఏలూరు రోడ్. 9154281178, 79
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368
మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు. 7331149379, 80, 81
వైజాగ్ డైమండ్ పార్క్ : 9390006608, వైజాగ్ ద్వారకా నగర్ : 9246667474, మధురవాడ : 9246666214, గాజువాక : 9246667575, న్యూగాజువాక : 9440804187, గోపాలపట్నం : 9100991704, శ్రీకాకుళం : 9154281140,
విజయనగరం : 9246666208 ★ గుంటూరు జిన్నాటవర్ సెంటర్ : 9246667373, గుంటూరు లక్ష్మీపురం : 9246666204, గుంటూరు బ్రాడీపేట : 9246666215 ★ రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ : 9246662288,
రాజమండ్రి జె.యన్.రోడ్ : 9100991700, రాజమండ్రి ఇన్నీస్‌పేట జంక్షన్ : 9154281197, కాకినాడ రామయ్య స్ట్రీట్ : 9246665511, కాకినాడ సర్పవరం జంక్షన్ : 7331149376
ఏలూరు బిర్లా పార్క్ ఎదురు : 9246666205, ఏలూరు అశోక్ నగర్ : 9390006620, భీమవరం : 8333924936, తణుకు : 8333924938 ★ తెనాలి బోస్‌రోడ్ : 9246666211, తెనాలి రత్నా టాకీస్ : 8333924937,
తాడేపల్లి : 7331149366, రేపల్లే : 9390006609, నెల్లూరు చెన్నయ్ బస్టాండ్ దగ్గర : 9246666206, నెల్లూరు మిని బైపాస్ రోడ్ : 8712600519, ఒంగోలు : 9246666329 ★ తిరుపతి నేతాజి రోడ్ : 9440804186,
తిరుపతి లీలామహల్ సెంటర్ : 9100991707, తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్ : 7331149370, చిత్తూరు : 8712600528 ★ కర్నూలు అమ్మ హాస్పిటల్ సెంటర్ : 8333924947, కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు : 9154281642,
నంద్యాల : 8712600525, అనంతపురం : 9154281191 కడప : 9154281194 ★ ఖమ్మం : 9246666319, ఖమ్మం వైరా రోడ్ : 9100991709, ఖమ్మం వర్తకాల : 8333924931, హైదరాబాద్ పంజాగుట్ట : 9440804181,
హైదరాబాద్ కూకట్‌పల్లి : 9154281180, హైదరాబాద్ హైదర్‌నగర్ : 7331149363 హైదరాబాద్ మలక్‌పేట : 8333924932, హైదరాబాద్ ఎల్.బి.నగర్ : 8333924943


'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15 సంచిక: 192

SUNDAY Special ఆదివారం 2-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



జ్యోతి పసిడి పరుగు

జాతీయ క్రీడల్లో ఏపీ క్రీడాకారులు మెరిశారు. మహిళల అథ్లెటిక్స్ 100 మీటర్ల విభాగంలో జ్యోతి స్వర్ణ పతకం సాధించగా.. 400 మీటర్ల విభాగంలో జ్యోతిక, వెయిట్‌లిఫ్టింగ్‌లో నీలం రాజు రజత పతకాలు గెలుచుకున్నారు.


- వివరాలు 10లో



వైభవంగా గరుడోత్సవం

శ్రీ వేంకటేశ్వరుడు శనివారం గరుడ వాహనంపై ఊరేగుతూ అశేష భక్తకోటిని అనుగ్రహించారు. లక్షలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో తిరుమల గిరులు మార్మోగాయి. నేడు స్వర్ణ రథోత్సవం నిర్వహించనున్నారు.

- వివరాలు 7లో



యూపీలో ప్రమాదం..

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లా భడేవునా వద్ద ట్రాక్టర్ ట్రాలీ నీటికుంటలోకి బోల్తాపడటంతో 22 మంది మరణించారు.

వివరాలు 6లో



నేడు దుర్గమ్మకు పట్టువస్త్రాలు

దసరా ఉత్సవాల సందర్భంగా మూలా నక్షత్రం రోజైన ఆదివారం కనకదుర్గమ్మకు సీఎం జగన్ పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

వివరాలు 7లో

కళ్లెదుటే మార్పు

అభివృద్ధితో ఊరు మారింది.. రాష్ట్రమూ మారింది



సచివాలయ వ్యవస్థకు మూడేళ్లు.. పాలనలో స్పష్టమైన మార్పు

- ఒకేసారి 4 లక్షల కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- అవినీతి, పక్షపాతం, పైరవీలకు తావులేకుండా సంక్షేమ పథకాల అమలు
- ఈ వ్యవస్థకు అనుబంధంగా విలేజ్ క్లినిక్‌లు, ఆర్బీకేలు, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు
- ఒకప్పుడు ఐదారు గ్రామాలకు ఒకే పంచాయతీ కార్యదర్శి
- ఇప్పుడు ఒక్కో గ్రామంలో పది మంది ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులు
- ఇంటర్‌నెట్‌కు నోచుకోని వేలాది గ్రామాల్లో ఇప్పుడన్నీ డిజిటల్ సేవలు
- డిజిటల్ లైబ్రరీల ద్వారా ఉన్న ఊరి నుంచే వర్క్ ఫ్రమ్ హోం
- గ్రామాల్లో ప్రభుత్వ ఆఫీసుల కోసం కొత్తగా 37 వేల భవన నిర్మాణాలు

5 లో

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలోని కుగ్రామాల్లో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఏకంగా 1.34 లక్షల మంది శాశ్వత ఉద్యోగులు, 2.65 లక్షల మంది వలంటీర్లు ఈ వ్యవస్థలో భాగస్వాములై ప్రజల గడప వద్దకే సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం మూడేళ్లు పూర్తి చేసుకున్న ఈ వ్యవస్థకు అనుసంధానంగా ఏర్పాటైన విలేజ్ క్లినిక్‌లు ప్రజారోగ్య సంరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. ఇదివరకెన్నడూ లేని విధంగా ఏర్పడ్డ రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) విత్తనం మొదలు పంట విక్రయం వరకు అన్నదాతల చేయి పట్టుకుని నడిపిస్తున్నాయి. ఇదే సమయంలో నాడు–నేడుతో ప్రభుత్వ స్కూళ్ల స్వరూపమే మారిపోయింది. గ్రామ గ్రామాన ఇంగ్లిష్ మీడియం చదువులు పేదల ఇళ్లలో విద్యా వెలుగును నింపుతున్నాయి. డిజిటల్ లైబ్రరీలతో యావత్ ప్రపంచం కుగ్రామాలకు మరింత చేరువైంది. తద్వారా ఎంతో మంది యువతీ యువకులు వర్క్ ఫ్రమ్ హోం ద్వారా సొంత గ్రామం నుంచే పెద్ద పెద్ద ఐటీ కంపెనీల్లో పని చేస్తున్నారు. నభూతో అన్న రీతిలో ఏకంగా 37,181 శాశ్వత భవనాల నిర్మాణం ద్వారా ఆస్తుల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేవలం మూడంటే మూడేళ్లలోనే మన కళ్లెదుటే ఇలా ఎన్నో అనూహ్య మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక ప్రజలకు సేవలందించే విషయంలో దేశంలోని ఏ రాష్ట్రం కూడా ఏపీ దరిదాపుల్లో లేదనడం అతిశయోక్తి కాదు. ఏకంగా 4.70 కోట్ల సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఎంతగా లబ్ధి కలిగించిందనేది అంచనాలకు అందనిది.

రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు

- తిరుపతికి 'సఫాయిమిత్ర సురక్షా సెహెర్' అవార్డు
- జాతీయ స్థాయి టాప్–10లో విశాఖ, విజయవాడ, తిరుపతి
- చెత్త రహిత నగరాలుగా ఎంపిక
- టాప్–100 యూఎల్బీల్లో రాష్ట్రంలోని 21 నగరాలు, పట్టణాలు

9 లో

భారత్‌లో 5జీ శకం

5జీ టెలీ సేవలను లాంఛనంగా ప్రారంభించిన ప్రధాని మోదీ

విప్లవాత్మకమైన మార్పుకు నాందిగా అభివర్ణించిన ప్రధాని.. తొలి దఫాలో ఢిల్లీ సహా 8 నగరాల్లో ఎయిర్‌టెల్ 5జీ సేవలు షురూ



స్వీడన్‌లోని కారును 5జీ లింక్ ద్వారా ఢిల్లీ నుంచి నడుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- వివరాలు 6లో

వికేంద్రీకరణకే జై

- మూడు రాజధానులతోనే రాష్ట్ర భవిష్యత్
- విద్యార్థులు, యువత ముందుకు రావాలి
- కాకినాడ, ఎచ్చెర్ల సమావేశాల్లో మేధావుల ఉద్ఘాటన

9 లో

55.55 లక్షల మందికి పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారులకు ఒకటో తేదీనే ఠంఛన్‌గా పింఛను డబ్బులు
- రూ.1,412.31 కోట్లు అందజేసిన వలంటీర్లు
- తొలిరోజునే 88.84 శాతం పంపిణీ పూర్తి

వివరాలు 2లో

గ్రానైట్ లీజులకు ఈ–వేలం కరెక్టే

- రాష్ట్ర ప్రభుత్వ నూతన మైనింగ్ విధానానికి హైకోర్టు సమర్థన
- కొత్త వేలం నిబంధనలు కేంద్ర గ్రానైట్ నిబంధనలకు విరుద్ధం కాదు
- వేలం ద్వారా లీజుల మంజూరు పారదర్శకం
- ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుంది
- ఈ విషయాన్ని సుప్రీం చాలా స్పష్టంగా చెప్పింది
- న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు తీర్పు

వివరాలు 8లో

క్లుప్తంగా

సత్యం,అహింసకు పునరంకితమవుదాం

మహాత్మా గాంధీ 153వ జయంతికి గవర్నర్ విశ్వభూషణ్ సందేశం



సాక్షి, అమరావతి: దేశం కోసం త్యాగం, ప్రజా చైతన్యానికి శాశ్వతమైన బోధనలతో భారత జాతికి మార్గనిర్దేశకుడిగా నిలిచిన జాతిపిత అడుగుజాడల్లో నడుస్తూ సత్యం, అహింసకు పునరంకితమవుదామని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ 153వ జయంతి(అక్టోబర్ 2)ని పురస్కరించుకుని గవర్నర్ తన సందేశాన్ని శనివారం మీడియాకు విడుదల చేశారు. గాంధీజీ బోధనలు ప్రపంచ నాయకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శాంతియుత ప్రతిఘటన, సామూహిక శాసనోల్లంఘన వంటి మహాత్ముని మార్గాలను విశ్వవ్యాప్తంగా అనుకరించారని తెలిపారు. మహాత్మా గాంధీ 'సత్యం', 'అహింస'లను జీవిత మార్గంగా భావిస్తూ, అతి సామాన్య జీవితం గడుపుతూ భావితరాలకు స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. గాంధీ జయంతిని ప్రపంచ వ్యాప్తంగా 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా జరుపుకుంటున్నారని తెలిపారు. మనమంతా జాతిపిత అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేద్దామని గవర్నర్ పిలుపునిచ్చారు.

ముగ్గురు ఐఏఎస్‌ల బదిలీ

- సెర్ప్ సీఈవోగా ఎం.గౌతమి
- సీసీఎల్ఏ అదనపు కమిషనర్, కార్యదర్శిగా ఇంతియాజ్
- ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎండీగా బాబు

సాక్షి, అమరావతి: ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ క్లస్టర్ సీఈవోగా పనిచేస్తున్న ఎం.గౌతమిని సెర్ప్ సీఈవోగా బదిలీ చేశారు. సెర్ప్ సీఈవోగా ఉన్న ఇంతియాజ్‌ను సీసీఎల్ఏ అదనపు చీఫ్ కమిషనర్, కార్యదర్శిగా నియమించారు. మైనారిటీ శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలను కూడా ఇంతియాజ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. సీసీఎల్ఏ కార్యదర్శిగా ఉన్న ఎ.బాబును ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఏపీ అమూల్ ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా, కో–ఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో–ఆపరేటివ్ సొసైటీ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతల్లో కూడా బాబు కొనసాగుతారని తెలిపారు.



పల్నాడు జిల్లా క్రోసూరులో వికలాంగుడు జానీబాషాకు పింఛన్ అందచేస్తున్న వలంటీర్ సీహెచ్ దేవకీ



కాకినాడ జిల్లా కరపలో మంచానికే పరిమితమైన వృద్ధురాలు కూళ్ల మహాలక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ నాగదేవి



బెంగళూరులో చికిత్స పొందుతున్న చిత్తూరు జిల్లా కీలపట్లకి చెందిన కుళ్ళాచారికి అక్కడికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శివ



అనంతపురం నగరంలో శేషమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వార్డు వలంటీర్ కళ్యాణి



ఒంగోలు ఇందిరమ్మ కాలనీలో వర్షం పడుతున్నా ఆదిలక్ష్మికి వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ లావణ్య



విజయనగరం జిల్లా ధర్మపురిలో వృద్ధుడు సన్యాసికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ పార్వతి



ఆసుపత్రిలో ఉన్న కడపవాసి నారాయణమ్మకు పింఛన్ అందజేస్తున్న 23వ డివిజన్ వార్డు సంక్షేమ కార్యదర్శులు



కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వితంతువు సువర్ణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ పద్మ



ఏలూరులోని లక్ష్మీవారపుపేటలో మరుబరి అప్పాయమ్మకు వృద్ధాప్య పింఛన్ అందచేస్తున్న వలంటీర్ జి.వెంకటలక్ష్మి



శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్‌లో లబ్ధిదారు బోర ఆదిలక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వద్ది రాము



విశాఖ జిల్లా ఆరిలోవలో లబ్ధిదారుడికి వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సాయి



నెల్లూరు నగరంలో దివ్యాంగురాలు పెంచలమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఎస్‌కే షాకీర్



విజయవాడ కృష్ణలంకలోని రామాలయం రోడ్డులో వృద్ధురాలు లలితకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ కృష్ణ

55.55 లక్షల మందికి పింఛన్ల పంపిణీ

సాక్షి, అమరావతి: దసరా పండుగ రోజుల్లో రాష్ట్రంలో అవ్వాతాతలు, వితంతు, దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం 1వ తేదీనే పింఛను డబ్బులు పంపిణీ చేసింది. అక్టోబర్ నెలకుగాను రాష్ట్రవ్యాప్తంగా 62,53,506 మంది లబ్ధిదారుల నిమిత్తం రూ.1,590.53 కోట్లను ప్రభుత్వం విడుదల చేయగా.. శనివారమే 55,55,481 మందికి రూ.1,412.31 కోట్ల పంపిణీ పూర్తయింది. వలంటీర్లు తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సొమ్ము అందజేశారు. తొలిరోజున 88.84 శాతం మందికి పంపిణీ పూర్తయింది.

ఏపీ బాటలో కేవీలు..

కేంద్రీయ విద్యాలయంలో 'బాలవాటిక'

- ప్రీ ప్రైమరీ నుంచి విద్యాబోధన ప్రారంభం
- దేశవ్యాప్తంగా 50 కేవీలను ఎంపిక చేసిన కేంద్రం
- ఏపీ, తెలంగాణ నుంచి ఒక్కోటి ఎంపిక
- అక్టోబర్ 10 వరకూ దరఖాస్తుల స్వీకారం



విశాఖ ఎన్‌ఏడీ జంక్షన్ కేంద్రీయ విద్యాలయం

సాక్షి, విశాఖపట్నం: విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంస్కరణలు భేష్ అంటూ జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ)తోపాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రశంసలు వస్తున్న తరుణంలో.. కేంద్ర ప్రభుత్వం కూడా అదే బాటలో పయనించేందుకు ముందడుగు వేసింది. పునాది స్థాయి నుంచే చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తే.. అద్భుత ఫలితాలు ఉంటాయని పదేపదే చెబుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానాన్ని కేంద్రీయ విద్యాలయాల్లో (కేవీ) కూడా అమలుకు శ్రీకారం చుట్టారు. నూతన విద్యా విధానం–2020 మార్గదర్శకాల్లో భాగంగా కేవీల్లో ప్రీ–ప్రైమరీ విద్యా విధానం అమలుచేసేందుకు మార్గదర్శకాలు విడుదల చేశారు. బాలవాటిక పేరుతో ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, యూకేజీలకు కూడా కేవీల్లో శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. బాలవాటిక–1 పేరుతో మూడేళ్లు నిండిన చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్యాబోధన, బాలవాటిక–2లో నాలుగేళ్లు నిండిన చిన్నారులు ఎల్‌కేజీ, బాలవాటిక–3లో ఐదేళ్లు నిండిన చిన్నారులకు యూకేజీలో విద్యాబోధన చేయాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా 50 కేంద్రీయ విద్యాలయాల్లో ఈ బాలవాటికను ప్రయోగాత్మకంగా అమలుచేసేందుకు ఎంపిక చేశారు. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి రెండు పాఠశాలలు ఎంపికయ్యాయి. ఏపీ నుంచి విశాఖ ఎన్ఏడీ జంక్షన్‌లోని కేంద్రీయ విద్యాలయం, తెలంగాణ నుంచి గోల్కొండ కేవీ ఎంపిక చేసినట్లు కేంద్రీయ సంఘటన్ ప్రకటించింది. మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో 72 కేంద్రీయ విద్యాలయాలుండగా.. వీటిల్లో రెండింటిని మాత్రమే బాలవాటికకు ఎంపికచేశారు.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకారం

నూతన విద్యావిధానం ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. పునాదిస్థాయి నుంచే విద్యా బోధనను, నైపుణ్యాల్ని పటిష్టం చేసేందుకు బాలవాటికలు దోహదపడతాయని ఎన్ఏడీ జంక్షన్ కేవీ ప్రిన్సిపాల్ ఆదిశేషు శర్మ తెలిపారు. బాలవాటికలో ప్రవేశాలకు ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని.. ఇప్పటివరకూ 330 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 10 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మూడు బాలవాటికలకు కలిపి 120 సీట్లు కేటాయించినట్లు చెప్పారు. బాలవాటికలో ప్రవేశం పొందిన విద్యార్థులు.. ప్లస్–2 వరకూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుకునేందుకు అర్హులన్నారు. అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

డోర్ డెలివరీ వెరీగుడ్

సెంట్రల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ కార్యదర్శి సుధాన్స్‌పాండే

- ఏపీ సివిల్ సప్లయ్ పనితీరు బాగుంది
- కార్డుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తే సక్సెస్ అయినట్లే
- రేషన్ దుకాణాలు, రైస్‌మిల్స్, వాహనాల పరిశీలన



తిరుపతిలోని పార్వతీపురంలో రేషన్‌దుకాణం వద్ద సరుకులు పంపిణీ చేస్తున్న వాహనాన్ని పరిశీలిస్తున్న సుధాన్స్‌పాండే

తిరుపతి అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లో సివిల్ సప్లయ్‌కి సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డోర్ డెలివరీ సిస్టం వెరీగుడ్ అని సెంట్రల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ కార్యదర్శి సుధాన్స్‌పాండే (ఐఏఎస్) అన్నారు. శనివారం ఆయన రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ అరుణ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండియన్‌తో కలసి తిరుపతిలోని పార్వతీపురం నెం.102 రేషన్ దుకాణంతో పాటు బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ వాహనాలను పరిశీలించారు. అనంతరం తనపల్లి సమీపంలోని కుంట్రపాకంలో ఓ రైస్‌మిల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రేషన్‌కార్డు దారులను డోర్‌డెలివరీ సిస్టమ్‌పై ప్రశ్నించారు. వారు డోర్ డెలివరీ సిస్టం ద్వారా ప్రతి కార్డుదారునికి బియ్యం అందుతోందని, తమకు సౌకర్యంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఆయన ఏపీ ప్రభుత్వాన్ని అభినందించారు. అంతేకాకుండా ఫోర్టిఫైడ్ రైస్ ఇవ్వడం అభినందనీయమన్నారు. జిల్లాలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు తదితర ప్రాంతాల్లోని సివిల్ సప్లయ్ గిడ్డంగులను పరిశీలించడంతోపాటు మధ్యాహ్నం కలెక్టరేట్‌లో సివిల్ సప్లయ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సివిల్ సప్లయ్ డీఎస్‌వో ఉదయ్‌భాస్కర్, మేనేజర్ వై.సుమతి ఉన్నారు.


JioMart.com
JioMart
FESTIVE READY SALE
30 సెప్టెంబర్ - 2 అక్టోబర్
ఉచిత హోమ్ డెలివరీ
కనీస ఆర్డర్ లేదు
ఇండియా యొక్క అతి పెద్ద ఎలక్ట్రానిక్స్ సేల్
ADDITIONAL ₹500 OFF ON PURCHASE OF ₹7500+ & ₹1000 OFF ON PURCHASE OF ₹15000+#
OFFERS ALSO AVAILABLE AT NEARBY JioMart digital PARTNER STORES
మొబైల్స్ & ఆడియో
స్మార్ట్‌ఫోన్స్‌పై గొప్ప ఆఫర్లతో స్మార్ట్‌గా ఉండండి
ఐఫోన్ 12 మొదలు
₹59900
@₹ 44,990*
మోటోరోలా E32s 3GB | 32GB
₹12299
@₹ 6,199*
శామ్సంగ్ గాలాక్సీ M13 5G 6GB|128GB
₹19499
@₹ 12,599*
టెక్నో పాప్ 6 ప్రో 2GB+32GB 5000 mAh
₹7999
@₹ 6,099
యాపిల్ ఎయిర్‌పోడ్స్ ప్రో
₹26300
@₹16,900
బోట్ రాకర్జ్ 255R ప్రో నెక్‌బ్యాండ్
₹3499
@₹699
టివి & అప్లయెన్సెస్
మీ ఇంటిని నవీకరించుకోండి మరియు అద్భుతమైన డీల్స్‌ని ఆనందించండి
శామ్సంగ్ స్మార్ట్ ఎల్ఇడి టీవి
80 cm (32) ₹22900 @₹ 13,490*
138 cm (55) ₹76900 @₹ 45,990*
బిపిఎల్ 81.28 cm (32) HD Ready LED TVs మొదలవుతుంది
₹ 6,999
సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్
LG 190L ₹19499 @₹ 12,591*
Kelvinator 170L ₹15990 @₹ 9,441
బిపిఎల్ 450L డబల్ డోర్ రిఫ్రిజిరేటర్
₹58990
@₹ 29,990
ఫుల్లీ ఆటోమాటిక్ వాషింగ్ మెషీన్
Sansui ₹18990 @₹ 9,001*
Samsung ₹16800 @₹ 12,861*
లాప్‌టాప్స్ & యాక్సెసరీస్
సాటిలేని ఆఫర్లతో టెక్ సావీని పొందండి
మ్యాక్‌బుక్ ఎయిర్ | M1 Chip | 8 GB| 256 GB
₹99900
@₹ 83,990*
లెనోవా 11th Gen Gaming Laptop with MS Office
₹95090
@₹ 54,990
హెచ్‌పి ల్యాప్‌టాప్ | ఏఎండి రైజెన్ 3 | 8 GB | 256 GB
₹41204
@₹ 30,990
పోర్ట్రోనిక్స్ పవర్‌బ్యాంక్స్ మొదలవుతుంది
@ ₹ 549
నోయిస్ టిడబల్యూఎస్ బడ్స్ ఏస్
₹3499
@₹699
నోయిస్, ఫిట్రోన్, బోట్, ఫైర్ బోల్ట్ స్మార్ట్‌వాచెస్ మొదలు
@ ₹999
కిచెన్ మరియు పర్సనల్ కేర్ అప్లయెన్సెస్
అద్భుతమైన ఆఫర్లతో మీ ఇంటికి పండుగ అలంకరణలని ఇవ్వండి
లైఫ్‌లాంగ్ 3 జార్ మిక్సర్ గ్రైండర్ 500W
₹2899
@₹ 999
గ్రీన్‌షెఫ్ 1.5 లీటర్స్ 1500 వాట్స్ ఎలక్ట్రిక్ కెటిల్
₹1299
@₹ 399
జానోవ్లే 750 W 3 జార్ మిక్సర్ గ్రైండర్స్
₹4349
@₹ 1,249
మహారాజా వైట్‌లైన్ స్పీడ్ మిక్స్ సూపర్ హ్యాండ్ బ్లెండర్
₹1149
@₹ 599
పర్సనల్ కేర్ అప్లయెన్సెస్ మొదలు
@₹ 199
లైఫ్‌లాంగ్ 3L ఇన్‌స్టంట్ గీజర్
₹5000
@₹1,799
Paytm CASHBACK
Up to ₹1000
Min payment of ₹1,000
Paytm Postpaid
Paytm Wallet
SCAN THE QR CODE TO DOWNLOAD THE APP NOW.
10% SAVINGS
HDFC BANK
10% Instant Discount up to ₹1,500 on Full Swipe transactions with HDFC Bank Credit Cards. 10% Instant Discount up to ₹2,500 on EMI transactions with HDFC Bank Credit Cards. Offer valid from 22nd September 2022 to 2nd October 2022 on a minimum purchase of ₹10,000. Offer applicable only on electronics purchases at JioMart. Offer valid on select products only.
Terms & Conditions Apply. Offer valid till stocks last and all offers are subject to change without prior intimation/notice. The pictures/photographs of the products shown are for representation purposes only. MRP of all products are inclusive of all taxes. All offers are valid till 2nd October. All disputes are subject to the exclusive jurisdiction of the courts in Mumbai only.
*Including Bank Offer/Cart Discount
#The offer is applicable only for First Electronics purchase on JioMart on select products



పాలు తరచగా వెన్న పుట్టును,
ముక్కు పిండగా రక్తము వచ్చును,
కోపము రేపగా కలహము పుట్టును.

– క్రైస్తవ ధర్మం

ఫోకస్

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం
దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం
తిథి: శు.సప్తమి సా.6.24 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** మూల రా.2.28 వరకు తదుపరి పూర్వాషాఢ, **వర్జ్యం:** ఉ.11.28 నుండి 12.57 వరకు, తిరిగి రా.12.58 నుండి 2.28 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.11 నుండి 5.01 వరకు **అమృతఘడియలు:** రా.8.30 నుండి 9.57 వరకు

సూర్యోదయం : 5.54
సూర్యాస్తమయం : 5.48
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

శశి థరూర్ (కాంగ్రెస్ ఎంపీ)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

లార్డ్ గణేశ నా ఇష్టదైవం. ఎంతగానంటే, ఇంట్లో ప్రతి గదిలోనూ ఆయన విగ్రహం ఒకటి ఉంటుంది. అన్నీ వేర్వేరు శిలలు, లోహాలతో మలిచిన విగ్రహాలు.

'ఇదంతా నా పర్సనల్ కలెక్షన్' అంటూ.. రెండేళ్ల క్రితం ఫేస్‌బుక్‌లో పెట్టినప్పుడు... 'ఇలా చేయడం ద్వారా ఈ దేశ లౌకిక వస్త్రాన్ని మీరు చింకిపాతగా మారుస్తున్నారు..' అని అమేథీలోని రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న 'శ్రీవాత్సవ'... నాపై ఆగ్రహించారు. ఆయన అనడం.. పవిత్ర 'కాబా' గృహాన్ని కూడా ప్రతి గదిలోనూ ఉంచడం సముచితమని!

తర్వాత మనోజ్ నాయర్ అనే ఆయన స్పందించారు. "గొప్ప కలెక్షన్ సర్ మీది. త్వరలోనే మీరు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని చేపట్టాలి.." అని! ఆ తర్వాత ప్రకాశ్ చౌదరి.. "మీపై గణేశుడి ఆశీస్సులు ఉండాలి. మీరు ఈ దేశానికి అధ్యక్షత వహించాలి.." అని కామెంట్! దేశాధ్యక్షత అనడంలో ఆయన ఉద్దేశం కాంగ్రెస్ అధ్యక్షత అని కావచ్చు.

ఏమిటి సంబంధం గణేశుడికి, కాంగ్రెస్ అధ్యక్ష పదవికి?! ఏం లేదు.



ఒకవేళ నేనారోజు విఘ్నేశ్వరుడిని కాకుండా దుర్గామాత విగ్రహాలను షేర్ చేసినా కూడా వారంతా నేను కాంగ్రెస్ అధ్యక్షుడిని కాకూడదనో, కావాలనో ఆకాంక్షించేవారు. ఎందుకంటే ఆ సందర్భం అలాంటిది.

అంతకు పది రోజుల క్రితమే మేం కొంతమందిమి కలిసి సోనియాజీకి ఒక లేఖ రాశాం. "మేడమ్‌జీ! పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించండి..." అని విజ్ఞప్తి చేస్తూ అందరం సంతకాలు పెట్టాం. రాహుల్ అధ్యక్ష పదవి వద్దనుకున్నా, రాహుల్‌ను అధ్యక్ష పదవి వద్దనుకోవడం లేదు. ఆ పరిస్థితిలో రాసిన లేఖ అది. ఆ లేఖ తర్వాతనే దేశంలోని కాంగ్రెస్ అభిమానులు రెండుగా విడిపోయారు. గాంధీల కుటుంబానికే అల్టిమేటమ్ ఇస్తారా అని శ్రీవాత్సవలు, గాంధీల పార్టీని మీరైనా నిలబెట్టండి అని మనోజ్‌లు, ప్రకాశ్‌లు!

సోనియాజీకి అలా లేఖ రాశాక, 'జి–23' అని మీడియా మాకొక పేరు పెట్టింది! జి అంటే గ్రూప్ అని. అప్పటివరకు మేమొక గ్రూపుగా ఏర్పడ్డామన్న భావనే మాలో లేదు. 23 అంటే.. సంతకాలు పెట్టినవాళ్ల సంఖ్య. అప్పటివరకు మాలో 23 మందిమి ఉన్నామని మేమెవరం లెక్కవేసుకోలేదు! 'జి–23' అన్నది ఒక భ్రాంతి. మేమంతా కలిసి పార్టీని నిలబెట్టాలనుకున్నది మాత్రమే సత్యం.

ఇష్టదైవాలు ఉన్నట్లే ఇష్టమైన వ్యక్తులూ ఉంటారు. శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ వేయడానికి ముందు... ఇంటి నుంచి నేరుగా నేను రాజ్‌ఘాట్‌కు వెళ్లాను. బాపూజీకి, ఆ తర్వాత స్వర్గీయ రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించాను. అక్కడి నుంచి ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యాలయానికి వెళ్లాను.

136 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరిగింది నాలుగేసార్లు! ఆ ఎన్నికల్లో సుభాస్ చంద్రబోస్ గెలిచి, పట్టాభి సీతారామయ్య ఓడిపోయారా; కృపలానీ ఓడిపోయి పురుషోత్తం దాస్ గెలిచారా; సీతారామ్ కేసరి గెలిచి.. శరద్‌పవార్, రాజేశ్ పైలట్ ఓడిపోయారా; జితేంద్ర ప్రసాద ఓడిపోయి సోనియాజీ గెలిచారా అని కాదు. ఇప్పుడీ ఎన్నికల్లోనైనా భీష్మ పితామహుడి వంటి మల్లికార్జున్ ఖర్గే గెలుస్తారా, మార్పు కోసం పట్టుపట్టిన నేను గెలుస్తానా.. అని కాదు. ఇరవై రెండేళ్లకు తొలిసారిగా పార్టీ ఎన్నికలు జరుగుతున్నాయి! అదీ గెలుపు. పార్టీ గెలుపు!

"చూస్తుంటే ఖర్గేని సోనియాజీ ఏకగ్రీవం చేసినట్లే ఉన్నారు థరూర్‌జీ.." అని.. నేను నామినేషన్ వేసి బయటికి వస్తున్నప్పుడు కె.ఎస్. శబరినాథన్ అన్నారు. నన్ను సపోర్ట్ చేసిన యూత్ లీడర్‌లలో ఆయన ఒకరు.


నవ్వి ఊరుకున్నాను.

ఏకగ్రీవం మంచిదే. పార్టీకి బలాన్నిస్తుంది. ఎన్నికలతో కూడిన ఏకగ్రీవం మరీ మంచిది. పార్టీకి గౌరవాన్ని, ప్రతిష్ఠను తెచ్చిపెడుతుంది.

లోపలి శత్రువు

ప్రతి మనిషికీ అంతరంగంలో ఆరుగురు శత్రువులు ఉంటారని చెబుతారు. ఆ శత్రువును ఓడించి అదుపులో పెట్టగలిగినప్పుడు ఆ మనిషికి పురోగతి సాధ్యమవుతుంది. అదుపులో పెట్టలేకపోతే పతనం తప్పదు. ఇది మనకు చిరకాలంగా వినిపిస్తున్న పర్సనాలిటీ డెవలప్‌మెంట్ థియరీ. కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనేవి విడివిడిగా వ్యక్తులకు ఉండే ఆరుగురు అంతః శత్రువులు. వీటినే అరిషడ్వర్గాలు అంటున్నాము.

వ్యక్తులపై కాకుండా సమూహాలపై దాడి చేసే అంతః శత్రువులు కూడా ఉంటారు. ఈ శత్రువులు సామాజిక విలువల రూపంలో కూడా ఉండవచ్చు. కట్టుబాట్ల రూపంలో ఉండవచ్చు. ఆచార సంప్రదాయాల రూపంలో కూడా ఉండవచ్చు. ఈ సంప్రదాయాలు మన మెదళ్లలో తిష్ఠ వేసుకొని ఆలోచనలను తమ గుప్పెట్లోకి తీసుకుంటూ ఉండవచ్చు. సమాజం గతిశీలమైనది. నిరంతర చలనం దాని స్వభావం. వస్తుగత మార్పులను ఎప్పటికప్పుడు అది ఆహ్వానిస్తూనే ఉంటుంది. సామాజిక చైతన్యాన్ని శాశ్వత విలువలతో, కట్టుబాట్లతో నియంత్రించడం సాధ్యం కాదు. ఒకప్పుడు సదాచారాలు అనుకున్నవి కాలక్రమంలో దురాచారాలుగా పరిగణించవచ్చు.



జనతంత్రం



వర్ధెల్లి మురళి

అటువంటి దురాచారాలను క్రమానుగతంగా మన సమాజం తొలగించుకుంటూ పురోగమిస్తున్నది. అట్లా తొలగించుకోలేక మిగిలిపోయిన దురాచారాలే సమాజ వికాసానికి ప్రతిబంధకాలవుతున్నాయి.

కాలానుగుణమైన మార్పుల్ని ఆహ్వానించడం ఒక పురోగామి సూత్రం. అటువంటి మార్పులు మన ఆలోచనల్లో రావాలి. మనం ఏర్పరచుకున్న చట్టాల్లో కూడా రావాలి. మొన్న ఒక అబార్షన్ సంబంధిత కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం చెప్పింది ఇదే. అవాంఛిత గర్భాన్ని తొలగించుకోవడం మహిళలకు ఉండే తిరుగులేని హక్కుగా సమున్నత న్యాయస్థానం గుర్తించింది. ఇది వైవాహిక స్థితిగతులతో సంబంధం లేకుండా మహిళలందరికీ వర్తిస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. మనదేశంలో పెళ్లి కాకుండానే గర్భం దాలుస్తున్న బాలికలు, యువతుల సంఖ్యకు లెక్కలేదు. ఇటువంటి అవాంఛిత గర్భాలకు వారినే బాధ్యులుగా చేయటం దుర్మార్గం. తాము ఎదిరించలేని వారు, తమ వారు అనుకున్న వారి అఘాయిత్యాల బారిన పడుతున్న యువతులు ఎంతో మంది ఉంటున్నారు. కామాంధుల అత్యాచారాలకు గురవుతున్న వారు కూడా ఎంతోమంది ఉంటున్నారు. వీరే కాదు, వ్యక్తిగత కారణాల రీత్యా వివాహానికి దూరంగా ఉండదలచిన వారు, విడాకులు తీసుకున్న వారు కూడా చాలామంది ఉంటారు. ఇష్టపూర్వకమైన కలయికలు చట్టవిరుద్ధం కాదని గతంలోనే న్యాయస్థానం తీర్పు చెప్పింది. కలయిక చట్టవిరుద్ధం కానప్పుడు గర్భస్రావం మాత్రం ఎట్లా చట్టవిరుద్ధమవుతుంది? ఈ వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు తొలగించింది. పునరుత్పత్తి సామర్థ్యం కలిగిన స్త్రీలకు పునరుత్పాదక హక్కులనేవి సహజ హక్కులు. ఈ సత్యాన్ని న్యాయస్థానం గుర్తించినట్లయింది.

మన న్యాయస్థానాలు అప్పుడప్పుడు ఇటువంటి ప్రగతి శీలమైన తీర్పులనివ్వడం ద్వారా సామాజిక వికాసానికి దోహదం చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలోనే అమెరికా సుప్రీంకోర్టు ఇదే విషయంలో భిన్నమైన తీర్పు చెప్పిన నేపథ్యంలో మన సుప్రీం తీర్పు గర్వకారణం. అయితే మన న్యాయస్థానాలు కూడా చాలా సందర్భాల్లో సామాజికాంశాలకు సంబంధించి ప్రగతి నిరోధకమైన తీర్పుల్ని ఇవ్వకపోలేదు. న్యాయమూర్తులు కూడా సమాజంలో భాగమే కనుక సామాజిక విలువలుగా చలామణిలో ఉన్న భావజాల ప్రభావం వారిపై కూడా ఉండవచ్చు. పితృస్వామిక వ్యవస్థ భావజాల ప్రభావం నుంచి చాలా సందర్భాల్లో న్యాయమూర్తులు కూడా తప్పించు కోలేకపోతున్నారు. పదేళ్ల కిందట సుప్రీంకోర్టులోనే ఒక విడాకుల పిటిషన్ మీద ఇచ్చిన తీర్పు సంచలనం కలిగించింది. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేస్తున్నా సరే భర్త బదిలీపై వెళ్లినప్పుడు భార్య తన ఉద్యోగాన్ని వదిలేసైనా సరే వెళ్లాలని కోర్టు చెప్పింది. సీతాదేవి శ్రీరాముడిని అనుసరించి వెళ్లినట్లు

కాలానుగుణమైన మార్పుల్ని ఆహ్వానించడం ఒక పురోగామి సూత్రం. అటువంటి మార్పులు మన ఆలోచనల్లో రావాలి. మనం ఏర్పరచుకున్న చట్టాల్లో కూడా రావాలి. మొన్న ఒక అబార్షన్ సంబంధిత కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం చెప్పింది ఇదే. అవాంఛిత గర్భాన్ని తొలగించుకోవడం మహిళలకు ఉండే తిరుగులేని హక్కుగా సమున్నత న్యాయస్థానం గుర్తించింది. ఇది వైవాహిక స్థితిగతులతో సంబంధం లేకుండా మహిళలందరికీ వర్తిస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. మనదేశంలో పెళ్లి కాకుండానే గర్భం దాలుస్తున్న బాలికలు, యువతుల సంఖ్యకు లెక్కలేదు. ఇటువంటి అవాంఛిత గర్భాలకు వారినే బాధ్యులుగా చేయటం దుర్మార్గం. తాము ఎదిరించలేని వారు, తమ వారు అనుకున్న వారి అఘాయిత్యాల బారిన పడుతున్న యువతులు ఎంతోమంది ఉంటున్నారు. కామాంధుల అత్యాచారాలకు గురవుతున్న వారు కూడా ఎంతో మంది ఉంటున్నారు. వీరే కాదు, వ్యక్తిగత కారణాల రీత్యా వివాహానికి దూరంగా ఉండదలచిన వారు, విడాకులు తీసుకున్న వారు కూడా చాలామంది ఉంటారు. ఇష్టపూర్వకమైన కలయికలు చట్టవిరుద్ధం కాదని గతంలోనే న్యాయస్థానం తీర్పు చెప్పింది. కలయిక చట్టవిరుద్ధం కానప్పుడు గర్భస్రావం మాత్రం ఎట్లా చట్టవిరుద్ధమవుతుంది? ఈ వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు తొలగించింది. పునరుత్పత్తి సామర్థ్యం కలిగిన స్త్రీలకు పునరుత్పాదక హక్కులనేవి సహజ హక్కులు. ఈ సత్యాన్ని న్యాయస్థానం గుర్తించినట్లయింది.

మన న్యాయస్థానాలు అప్పుడప్పుడు ఇటువంటి ప్రగతిశీలమైన తీర్పులనివ్వడం ద్వారా సామాజిక వికాసానికి దోహదం చేస్తున్నాయి. ఈ మధ్య కాలంలోనే అమెరికా సుప్రీంకోర్టు ఇదే విషయంలో భిన్నమైన తీర్పు చెప్పిన నేపథ్యంలో మన సుప్రీం తీర్పు గర్వకారణం.

భార్య కూడా భర్తను అనుసరించి వెళ్లాలని కోర్టు అభిప్రాయ పడింది. అంతేకాదు, భార్యల సంపాదనను 'లిప్‌స్టిక్ మనీ'గా కూడా పోల్చింది.

2018లో కేరళ హైకోర్టులో మరో న్యాయమూర్తి ఒక తీర్పును ఇస్తూ చేసిన వ్యాఖ్యానం మరింత దిగ్భ్రాంతికరంగా ఉన్నది. భార్యకు ఉండవలసిన లక్షణాలను చెప్పడానికి ఆయన ఒక సంస్కృత శ్లోకాన్ని ఉదహరించారు. పితృస్వామిక భావజాలానికి పరాకాష్ఠ ఈ శ్లోకం. బాగా పాపులర్. పురుషుల్లో చాలామందికి నచ్చుతుంది కూడా! 'కార్యేషు దాసీ, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, శయనేషు రంభ, రూపేచ లక్ష్మీ, క్షమయా ధరిత్రి...'! భార్య చూడటానికి లక్ష్మీదేవిలా ఉండాలట! భర్తకు దాసి లాగా సేవ చేయాలి. మంత్రిలా సలహాలివ్వాలి. అమ్మలా తినిపించాలి. రంభలా శయనించాలి. భూదేవికి ఉన్నంత ఓర్పు ఉండాలి. పురుషాధిక్య సమాజం కనుక పురుషుని కోణం నుంచి, కోర్కెల నుంచి అల్లిన శ్లోకం బాగానే ఉన్నది. కానీ దీన్నే తిరగేసి స్త్రీల కోణం నుంచి కొత్త శ్లోకం అల్లితే? తమ పురుషునిలో స్త్రీ కోరుకునే లక్షణాలపై పరీక్ష పెడితే ఎంతమంది పురుష పుంగవులు పాస్ మార్కులు తెచ్చుకోగలరు? చెప్పడం కష్టం. ఇటువంటి కాలం చెల్లిన మౌఢ్యాన్ని సమాజం వదిలించుకోలేకపోతే ఇప్పుడు మనకు అవసరమైన పురోగతిని సాధించటం సాధ్యం కాదు.

అండపిండ బ్రహ్మాండమైన విశ్వంలో భూగోళమే ఒక పిపీలికం. మన పిపీలికం ఉన్న పాలపుంత ఈ చివరి నుంచి ఆ చివరవరకు కాంతి వేగంతో ప్రయాణం చేస్తే లక్ష సంవత్సరాలు పడుతుందట! ఈ పాలపుంతను పోలిన గెలాక్సీలు విశ్వంలో వందల కోట్లు ఉన్నాయి. ఇప్పుడు నరజాతి సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రతిభ ఎక్కడున్నట్టు? విశ్వ రహః పేటికా విపాటన లక్ష్యం సాధించేది ఎప్పుడు? భూగోళంలో తన చరిత్రను తాను ఇప్పటికీ మానవుడు పూర్తిగా ఆవిష్కరించలేదు. క్రీస్తు పుట్టిన తర్వాత రెండు వేల యేళ్లు, అంతకుముందో వెయ్యేళ్లు తప్ప అంతకుమించి మనకున్నది అరకొర జ్ఞానమే. ఎన్నో మహోన్నతమైన నాగరికతలు ఎందుకు అంతరించాయో తెలియదు. ఆ నాగరికతల పూర్తి వివరాలూ తెలియవు. మూడున్నర వేల ఏళ్లకు పూర్వమే మహిళలకు సురక్షితమైన గర్భస్రావ విధానాలు ఎటువంటి వివక్ష లేకుండా అందుబాటులో ఉన్నాయని ఆధారాలు కూడా ఈజిప్టులో దొరికాయి. ఇన్నాళ్లకు ఇప్పుడు మనం సుప్రీంకోర్టు తీర్పును గొప్ప ముందడుగుగా వర్ణించుకునే దుఃస్థితిలో ఉన్నాము.

ఎటువంటి అరమరికలు, విభేదాలు లేనప్పుడే, ప్రజలందరూ ఐక్యమైనప్పుడే, విజ్ఞానవంతులైనప్పుడే మానవజాతి శాస్త్ర సాంకేతిక పురోగతి సాధించగలుగుతుంది. కానీ మతాన్ని సంకుచితంగా అన్వయించి, మౌఢ్యంగా అనువదించి విసురుతున్న కత్తులతో, పారిస్తున్న నెత్తురుతో నరజాతి శత్రు శిబిరాలుగా విడిపోతున్నది. మనదేశంలో కులోన్మాదం

ఈ పితృస్వామిక భావజాలం ఓ సైలెంట్ కిల్లర్. మతాలు, కులాలు, దురాచారాలు చేసిన నష్టం కంటే ఎక్కువ నష్టాన్ని నిశ్శబ్దంగా చేసుకుపోతున్నది. అభ్యుదయవాదులు, విప్లవకారులుగా చెప్పుకునే వాళ్లు కూడా దీని కనికట్టు పట్టులో చిక్కుకుంటున్నారు. ఇందుకు అనేక ఉదాహరణలు ఇవ్వవచ్చు. మన టెలివిజన్లలో వచ్చే కార్యక్రమాల్లో చెత్త కార్యక్రమాలు కోకొల్లలు. సకుటుంబ సపరివార సీరియళ్ల పేరుతో కొన్ని సీరియళ్లు బోలెడంత సామాజిక కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇన్ని చెత్తల్లో ఒక చెత్త 'బిగ్ బాస్'. కానీ మన అభ్యుదయవాదుల టార్గెట్ మాత్రం 'బిగ్ బాస్' ఒక్కటే. ఎందుకంటే అందులో ఓ పదిమంది అమ్మాయిలు, ఓ పదిమంది అబ్బాయిలు కొంతకాలం పాటు కలిసి ఉంటారట! ఎంతో పరిణతి పొందిన యువతీ యువకులు వీరు. చదువుకున్న వాళ్ళు, స్వతంత్రంగా జీవన గమనాన్ని సాగిస్తున్న వారు. వాళ్ళంతా కలిసి కొన్ని రోజులపాటు ఒకే ఇంట్లో ఉండి ఆటలాడినంత మాత్రాన ఏదో ప్రళయం ముంచుకొస్తుందట! ఆకాశం కుంగిపోతుందట! అగ్నిపర్వతాలు బద్దలవుతాయట! మన సంస్కృతీ సంప్రదాయాలను ఈ కార్యక్రమం మంటగలుపుతున్నదని విమర్శించేవాళ్లు ఉన్నారు. ఏ సంస్కృతిని? కార్యేషు దాసి సంస్కృతినేనా? అది మంటగలిస్తేనే మానవజాతి విముక్తి సాధించగలుగుతుంది.

'బిగ్‌బాస్' అనేది సమాజానికి పనికి వచ్చే గొప్ప కార్యక్రమం కాకపోవచ్చు. అంతమాత్రాన అందులో పాల్గొంటున్న యువతీ యువకుల క్యారెక్టర్‌ను దెబ్బతీసే కామెంట్లు చేయడం న్యాయం కాదు. వాళ్ల మీద వేస్తున్న నిందలు అమానుషం.

కలిగిస్తున్న నష్టం ఇంతా అంతా కాదు. వీటితో పాటు ఇంకా మన మెదళ్లలో తిష్ఠవేసిన పితృస్వామిక భావజాలం సగం జనాభాలోని ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని చంపేస్తున్నది.

ఈ పితృస్వామిక భావజాలం ఓ సైలెంట్ కిల్లర్. మతాలు, కులాలు, దురాచారాలు చేసిన నష్టం కంటే ఎక్కువ నష్టాన్ని నిశ్శబ్దంగా చేసుకుపోతున్నది. అభ్యుదయవాదులు, విప్లవకారులుగా చెప్పుకునే వాళ్లు కూడా దీని కనికట్టు పట్టులో చిక్కుకుంటున్నారు. ఇందుకు అనేక ఉదాహరణలు ఇవ్వవచ్చు. మన టెలివిజన్లలో వచ్చే కార్యక్రమాల్లో చెత్త కార్యక్రమాలు కోకొల్లలు. సకుటుంబ సపరివార సీరియళ్ల పేరుతో కొన్ని సీరియళ్లు బోలెడంత సామాజిక కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇన్ని చెత్తల్లో ఒక చెత్త 'బిగ్ బాస్'. కానీ మన అభ్యుదయవాదుల టార్గెట్ మాత్రం 'బిగ్ బాస్' ఒక్కటే. ఎందుకంటే అందులో ఓ పదిమంది అమ్మాయిలు, ఓ పదిమంది అబ్బాయిలు కొంత కాలం పాటు కలిసి ఉంటారట! ఎంతో పరిణతి పొందిన యువతీ యువకులు వీరు. చదువుకున్న వాళ్ళు, స్వతంత్రంగా జీవన గమనాన్ని సాగిస్తున్న వారు. వాళ్ళంతా కలిసి కొన్ని రోజులపాటు ఒకే ఇంట్లో ఉండి ఆటలాడినంత మాత్రాన ఏదో ప్రళయం ముంచుకొస్తుందట! ఆకాశం కుంగిపోతుందట! అగ్నిపర్వతాలు బద్దలవుతాయట! మన సంస్కృతీ సంప్రదాయాలను ఈ కార్యక్రమం మంటగలుపుతున్నదని విమర్శించేవాళ్లు ఉన్నారు. ఏ సంస్కృతిని? కార్యేషు దాసి సంస్కృతినేనా? అది మంటగలిస్తేనే మానవజాతి విముక్తి సాధించగలుగుతుంది.

'బిగ్‌బాస్' అనేది సమాజానికి పనికి వచ్చే గొప్ప కార్యక్రమం కాకపోవచ్చు. అంతమాత్రాన అందులో పాల్గొంటున్న యువతీ యువకుల క్యారెక్టర్‌ను దెబ్బతీసే కామెంట్లు చేయడం న్యాయం కాదు. వాళ్ల మీద వేస్తున్న నిందలు అమానుషం. ముఖ్యంగా చాలామంది యువతులు ఎన్నో అడ్డంకుల్ని దాటుకుని, ఎన్నో మూతివిరుపుల్ని అధిగమించి స్పాట్‌లైట్లోకి దూసుకొస్తున్నారు. సమాన స్థాయి కోసం ప్రపంచం మీదకు దండెత్తి వస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో, నవ చైతన్యంతో కదం తొక్కుతూ వస్తున్నారు. వీళ్ళూ అందులో భాగమే! వీరైతే స్వాగతిద్దాం. కాకపోతే చచ్చుబడిన మోకాళ్ళను అడ్డం పెట్టకుండా పక్కకు తప్పుకుందాం. మహిళా సాధికారత సాధ్యం కాకుండా ముందు ముందు మరే గొప్ప నాగరికత నిర్మాణం కాబోదు. ఆ సాధికారత సాధ్యం కావాలంటే పితృస్వామిక భావజాలాన్ని ఓడించక తప్పదు.

vardhelli1959@gmail.com

సమగ్ర సమదర్శి... గాంధీజీ!

సందర్భం




ప్రొ॥ ఎమ్‌ఆర్‌కే కృష్ణారావు

పుణ్యదంపతులు పుత్లీబాయి, కరంచంద్ గాంధీలకు 1869 అక్టోబర్ 2న జన్మించిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ మహాత్ముడై మనదేశానికి ఖ్యాతి తెచ్చిన వారిలో అగ్రగణ్యుడుగా నిలిచాడు. మానవాళికి ఎన్నో కొత్త మార్గాలతో తనదైన సరళిలో వెలుగు చూపిన పుణ్యపురుషుని గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆ మహాత్ముని జీవితం నుంచి మనం నేర్చుకోదగినవి ఎన్నో. జాతిని ఏకతాటిపై నడిపించే నాయకులకు ఆర్థిక, సామాజిక, నైతిక విధానాలపై ఎంతటి అవగాహన ఉండాలో గమనిద్దాం.

మహాత్మా గాంధీ అనగానే మనకి స్వతంత్ర సమరం గుర్తుకొస్తుంది. స్వాతంత్ర్యమనగానే గాంధీజీ గుర్తుకొస్తారు. అన్ని మత ధర్మాలను చదివి, మంచి విషయాలను ఏరుకొని తనదైన సరళిలో కొత్త కొత్త మార్గాలను సృష్టించారు. వారి విధానాలకు ఎంతో ప్రభావితులమైన మనకు 'ఒక చెంప కొడితే మరో చెంప చూపడమ'నేది సనాతన ధర్మంలో లేని విషయం అంటే ఆశ్చర్యమేస్తుంది. మన ఆలోచనా విధానాలను ఆయన అంతగా ప్రభావితం చేశారు. ఒక్క మనల్నేమిటి సమస్త ప్రపంచాన్నీ ఎంతో ప్రభావితం చేశారు. అందుకే ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ 'గాంధీజీ లాంటి వ్యక్తి రక్తమాంసాలతో ఈ నేలపై నడయాడారంటే ముందుతరాలవారు నమ్మలేకపోతారు' అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలలో గాంధీజీపై ఏకంగా కోర్సులే నిర్వహిస్తున్నారు (ఉదాహరణకు వర్జీనియా, కొలంబో, ఎడింబరో విశ్వవిద్యాలయాలు).

'సత్యమేవ జయతే' అన్నది ఎన్నోతరాలుగా తెలిసిన సత్యం. కానీ ఆచరణలో చూపి అది అందరికీ సాధ్యమని, సత్యాగ్రహం ఒక గొప్ప ఆయుధం అని నిరూపించారు గాంధీజీ. జీవన మార్గాలపై ఎన్నో ప్రయోగాలు చేసిన గాంధీజీ తన ఆత్మకథకు 'మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్' అని పేరుపెట్టారు. దానికి అదే సరైన పేరు. అప్పటికే మహాత్ముడిగా పేరొందిన గాంధీజీ (ఆ బిరుదును రవీంద్రనాథ్ టాగోర్ ఇచ్చారు), తన ఆత్మకథలో తన తప్పిదాలను ఎన్నో ప్రస్తావించారు. చిన్నప్పుడు పొగతాగుతూ పట్టుబడి తండ్రి చేతిలో దెబ్బలుతిన్న విషయం ప్రస్తావించారు. పెళ్లైన తరువాత విదేశాలకు వెళ్తున్నప్పుడు తల్లితో మద్యం, మాంసం, మగువలను ముట్టనని ఒట్టువేసి వెళ్ళారు. మద్యం ఒకసారీ, మాంసం ఒకసారీ రుచిచూడడం చేశానని రాసుకొన్నారు. మగువ విషయంలోనూ ఒకానొకప్పుడు ఎంతో ఉద్వేగానికి గురై త్రుటిలో తప్పించుకొన్నాననీ రాసుకొన్నారు. మామూలు మనుషులైతే తప్పిపోయిన ఒట్టు గురించి ప్రస్తావనే



నేడు గాంధీ జయంతి

చేసేవారు కాదేమో. అంతటి సత్యవాది కనుకనే ఆయన మహాత్ముడైనాడు.

అహింస గురించి బుద్ధుడు, అశోకుడు ఎంతో ప్రచారం చేశారు. కానీ అహింస ఒక తిరుగులేని గొప్ప ఆయుధం అని నిరూపించడం గాంధీకే సాధ్యమైంది. ఆయన చూపిన అహింస సత్యాగ్రహాలను వాడి మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా మహోన్నత చరితులుగా నిలిచారు. కొద్ది సంవత్సరాల క్రితం మండేలా కనుమూసినప్పుడు ఆయనను, ఆయన అనుసరించిన అహింసామార్గాన్ని శ్లాఘించని ప్రపంచ పత్రిక లేదు. అసంఖ్యాకులు పాల్గొనే ఉద్యమంలో అహింసామార్గాన్ని మొదటిసారిగా ప్రయోగించి దానికి వెలుగు తెచ్చిన మహాత్ముడు మన గాంధీజీ.


రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వంటి సంఘసంస్కర్తలు అంటరానితనాన్ని ఖండించారు. ఐతే వారి ప్రభావం కేవలం విద్యావంతుల మీద మాత్రమే వున్నది. కానీ గాంధీజీ అస్పృశ్యతా నివారణ చేపట్టిన తరువాత అంటరానితనం అమానుషమని చాలామంది గమనించారు. బాల్యవివాహాలను ఖండించారు. బాలవితంతువుల పునర్వివాహాలను ప్రోత్సహించారు. బోధించిన ప్రతిదాన్ని ఆచరణలో చూపే గాంధీజీ తత్వం, ఆయన ఏ ఉద్యమం చేపట్టినా విజయవంతం చేసేది.

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని నినదించి పల్లెసీమల బడుగు వర్గాల అభివృద్ధికి పాటుబడ్డారు. పదిమందికీ మేలుజరగని దేశాభివృద్ధి అర్థరహితమైన అభివృద్ధని కుటీర పరిశ్రమలను ప్రోత్సాహించారు. విదేశీ వస్తువులను బహిష్కరించి తన స్వహస్తాలతో రాట్నం తిప్పి నూలు వడికి ఖద్దరు ధరించి స్వాతంత్ర్య సమరానికి రాట్నాన్ని చిహ్నం చేశారు. దేశ ఆర్థిక, సామాజిక, నైతిక పరిస్థితుల గురించి ఆలోచించే సమగ్ర సమదర్శకులు ఆయన. అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించే సంపూర్ణ మేధావిగా గాంధీజీ నిలిచారు. అనుక్షణం దైవ స్మరణలో జీవితం గడిపే గాంధీజీకి తెలుగువారిలో ప్రముఖ నాస్తికవాదులుగా పేరొందిన గోరాకి సత్సంబంధాలుండేవి. మార్గాలు వేరైనా మానవతావాదులుగా ఒకటైన వారి స్నేహం ఎలాగుండేదంటే గోరా పుత్రుడైన లవణంకు ప్రముఖ తెలుగు కవి గుర్రం జాషువా పుత్రిక హేమలతతో వివాహం గాంధీ ఆశ్రమంలో వారి అభినందనలతో జరిగింది. బాపూజీతో ఎన్నో అభిప్రాయభేదాలున్న నేతాజీ గాంధీజీని అందరికన్నా ముందుగా జాతిపితగా అభివర్ణించారు.

వ్యాసకర్త ప్రొఫెసర్, గాయత్రీ విద్యాపరిషత్, వైజాగ్
మొబైల్: 93924 81282

ప్రయత్నం ముఖ్యం

ఒక శిష్యుడు తన గురువు దగ్గరకు వెళ్ళి నమస్కరించాడు. 'స్వామీ, ప్రపంచంలో ఎన్నో మతాలు ఉన్నాయి. వాటిలో మనిషిని దేవుడి దగ్గరకు చేర్చే మతమేదో తెలుసుకోవడం ఎలా' అని అడిగాడు. అతని మాటలు విన్న గురువుగారు శిష్యుడిని ఓ నదీ తీరానికి తీసుకుపోయారు. అక్కడ బోలెడన్ని పడవలు ఉన్నాయి. వాటిని చూపిస్తూ గురువు 'ఆవలి తీరానికి వెళ్ళేందుకు ఏదన్నా ఒక పడవను ఏర్పాటు చేసుకో. నువ్వొక్కడివే వెళ్ళిరా. నేను నీ వెంట రాకపోయినా నీ ప్రశ్నకు జవాబు దొరుకుతుంది అక్కడ. నువ్వే ఆ విషయాన్ని గ్రహించగలవు' అంటారు. సరేనన్న శిష్యుడు ఒడ్డున ఉన్న ఒక్కో పడవను



జ్యోతిర్మయం

చూపించాడు. కానీ గురువుగారు ప్రతి పడవకూ ఏదో ఒక లోపం చెప్పి తిరస్కరించారు. ఇక లాభం లేదనుకున్న శిష్యుడు 'గురువుగారూ! నేను ఆ పడవ ఎక్కి ఆవలి తీరానికి పోయి నా ప్రశ్నకు జవాబు తెలుసుకుని వస్తాను' అన్నాడు. గురువుగారు ఓ నవ్వు నవ్వారు. శిష్యుడు పడవలో ఆవలి తీరానికి చేరాడు. కానీ అతనికి అక్కడ ఎలాంటి జవాబూ తెలియలేదు. దాంతో వచ్చిన పడవే ఎక్కి గురువుగారి దగ్గరకు వచ్చాడు.

'స్వామీ! మీరన్నట్టు ఆవలి తీరానికి వెళ్ళొచ్చాను కానీ నా ప్రశ్నకు ఎలాంటి జవాబు దొరకలేద'ని బాధ పడ్డాడు. 'నీకు నిజం తెలుసుకోవడం కోసం ఆవలి తీరానికి వెళ్ళాలన్న ఉద్వేగమే ప్రధానమైనదిగా అనిపించింది. అంతేతప్ప నిన్ను ఆవలి తీరానికి తీసుకుపోయే పడవ ముఖ్యమైనదిగా అనిపించలేదు. అలాగే భగవంతుడి వద్దకు చేరుకోవాలన్న తపనైతే నీకుంది. అందుకు అనుసరించే మతం గురించి ఆలోచిస్తున్నావు తప్ప ఆ దిశలో ఏ ప్రయత్నమూ చేయడం లేదు. ఏ మతమైనా మనిషిని భగవంతుడి వద్దకు తీసుకుపోతుంది. అయితే అందుకు అనుసరించాల్సిన పద్ధతులను తెలుసుకోవాలి. వాటిని క్షుణ్ణంగా పాటించాలి. అంతేతప్ప కేవలం పుస్తకాలు చదివితే సరిపోదు' అన్న గురువు మాటలతో శిష్యుడికి నిజం అర్థమైంది.

– యామిజాల జగదీశ్

క్లుప్తంగా

నేడు అన్ని సచివాలయాల్లో 'సెల్యూట్ సీఎం సర్'

సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకాలు, అన్నదానం నిర్వహణ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటై మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులందరూ ఆదివారం అన్ని సచివాలయాల్లో 'సెల్యూట్ సీఎం సర్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జానీపాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టిన వెంటనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ఒకేసారి లక్షల మందికి ఉద్యోగాల కల్పనతో పాటు.. ఆ తర్వాత కూడా అర్హులకు ప్రొబేషన్ డిక్లేర్ చేసినందున ప్రతి సచివాలయ ఉద్యోగి కృతజ్ఞతగా 'సెల్యూట్ సీఎం సర్' కార్యక్రమం విధిగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా.. రాష్ట్రవ్యాప్తంగా కేక్ కటింగ్‌లు, సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించడంతోపాటు వృద్ధులు, అనాథలు, పేదలకు అన్నదానం చేయనున్నట్లు జానీపాషా తెలిపారు. మరోవైపు.. ప్రొబేషన్ ఖరారుకు ముందే చనిపోయిన సచివాలయ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి గొప్ప మనసుతో కారుణ్య నియామకాలకు ఆమోదం తెలపడం ఆయన మంచి మనసుకు నిదర్శనమని పాషా పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులందరి తరఫున సీఎం జగన్‌కు పాషా కృతజ్ఞతలు తెలిపారు.

జ్యుడిషియల్ ప్రివ్యూకు కృష్ణా కరకట్ట పనుల టెండర్

సాక్షి, అమరావతి: విజయవాడలోని పద్మావతి ఘాట్ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు కృష్ణా కరకట్ట నిర్మాణానికి సంబంధించిన మూడో దశ పనుల టెండర్ షెడ్యూల్‌ను జలవనరుల శాఖ జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 13లోగా అభ్యంతరాలు, సూచనలు తెలపవచ్చని ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి సూచించారు. వాటిని పరిగణనలోకి తీసుకుని జ్యుడిషియల్ ప్రివ్యూ జడ్జి ఆమోదించే షెడ్యూల్ ఆధారంగా.. ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. కృష్ణా నది కరకట్ట మూడో దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 24న పరిపాలన అనుమతి ఇచ్చింది. ఈ పనులకు రూ.118.64 కోట్లను కాంట్రాక్టు విలువగా నిర్ణయించిన జలవనరుల శాఖ.. రెండేళ్లలో పూర్తి చేయాలనే గడువుతో.. ఎల్ఎస్ విధానంలో టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడం కోసం షెడ్యూల్‌ను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపింది.

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ఏడాదిలో పూర్తి

ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, ఎంపీ బాలశౌరి

విమానాశ్రయం(గన్నవరం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)లో సుమారు రూ.471 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులను ఏడాదిలోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి చెప్పారు. విమానాశ్రయంలో శనివారం ఎయిర్‌పోర్ట్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. విమానాశ్రయంలో అభివృద్ధి పనులు, విమాన సర్వీస్‌లు, ప్రయాణికుల సదుపాయాలపై చర్చించారు. అనంతరం ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణానికి మూడేళ్ల క్రితమే నిధులు మంజూరైనా వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు 30 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన పనులను ఏడాదిలోపు పూర్తవుతాయన్నారు. త్వరలోనే షార్జాకు ఎయిర్ ఇండియా వారానికి రెండు సర్వీస్‌లను ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ సర్వీస్ వల్ల షార్జాతో పాటు దుబాయ్, అబుదాబికి రాకపోకలు సాగించవచ్చని వివరించారు. దేశీయంగా గతంలో నడిచిన ముంబయి, వారణాసి సర్వీస్‌లను పునరుద్ధరించాలని, న్యూఢిల్లీకి అదనంగా మూడో విమాన సర్వీస్ నడపాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ పి.జాషువా, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎం.లక్ష్మీకాంతరెడ్డి, సివిల్ జనరల్ మేనేజర్ తాజుద్దీన్, ఎయిర్‌పోర్ట్ ఏసీపీ వెంకటరత్నం, గన్నవరం డీఎస్పీ కె. విజయపాల్ పాల్గొన్నారు. ఈ నెల 2 నుంచి 30వ తేది వరకు జరిగే స్వచ్ఛత క్యాంపైన్ 2.0కు సంబంధించి రూపొందించిన క్లాత్ పోస్టర్‌ను ఎంపీ బాలశౌరి, కలెక్టర్, ఎస్పీ, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఆవిష్కరించారు.

పునరావాస కాలనీలను తక్షణమే నిర్మించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

కూనవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా): పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి, పునరావాస కాలనీల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. స్థానిక బస్టాండ్‌లో శనివారం నిర్వహించిన ప్రజాపోరు సభలో ఆయన మాట్లాడుతూ అప్పుడు టీడీపీ, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్లే పోలవరం నిర్వాసితులు ముంపునకు గురవుతున్నారని చెప్పారు. పోలవరం నిర్మాణానికి సంబంధించిన లెక్కలు కేంద్రానికి ఇవ్వకపోవడం వల్లే నిర్వాసితులకు ప్యాకేజీ విషయంలో జాప్యం జరుగుతోందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకొంటే కేంద్రమే చేపట్టి, పునరావాసం కల్పిస్తుందని వీర్రాజు చెప్పారు.

మహిళా పక్షపాత ప్రభుత్వం ఇది

చేయూత చెక్కుల పంపిణీలో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: దేశ చరిత్రలోనే మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వారి కుటుంబాల్లో వెలుగునింపేందుకు నిత్యం సంక్షేమ పథకాల ద్వారా వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు అన్నారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి సంబంధించి మహిళలకు చెక్కులను రాష్ట్రవ్యాప్తంగా శనివారం కూడా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ క్షీరాభిషేకాలు నిర్వహించారు. తమకు ఆసరాగా నిలుస్తోన్న సీఎం జగన్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా మహిళలు చెప్పారు.


తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో మహిళలకు చేయూత చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి


తూర్పుగోదావరి జిల్లా ద్వారకాతిరుమలలో చేయూత చెక్కు అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


కావలిలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మహిళల క్షీరాభిషేకం. చిత్రంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి


అన్నమయ్య జిల్లా గుర్రంకొండలో లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు


విశాఖలోని అడవివరంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


కృష్ణాజిల్లా కూచిపూడిలో చెక్కు అందచేస్తున్న ఎంపీ బాలశౌరి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

కళ్లెదుటే మార్పు

సచివాలయ వ్యవస్థకు మూడేళ్లు.. పాలనలో స్పష్టమైన మార్పు

ఎంతలో ఎంత తేడా!

- అవ్వాతాతలు పింఛను కోసం ఒకప్పటిలా.. గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ, ఆ ఊళ్లో పెద్దలు.. అధికార పార్టీ రాజకీయ నాయకుల ఇంటి చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి ఇప్పుడు లేదు.
- నడవలేని స్థితిలో ఉండే అవ్వాతాతలు ఆపసోపాలు పడుతూ ప్రతి నెలా తమ పింఛను డబ్బులు తీసుకోవడానికి ఊళ్లో పంచాయతీ ఆఫీసు దాకా కూడా వెళ్లాల్సిన అవసరమే లేదు.
- ఒకేసారి రూ.15 – 20 వేలు ప్రభుత్వ లబ్ధి కలిగేటప్పుడు కూడా లక్షల సంఖ్యలో ఉండే లబ్ధిదారుల్లో ఏ ఒక్కరినీ ఎవరూ కూడా ఒక్క రూపాయి లంచం అడిగే పరిస్థితి అసలే లేదు.
- ప్రభుత్వ ఆఫీసుల్లో ఎలాంటి చిన్నా.. పెద్దా పని పడినా మారుమూల కుగ్రామాల్లో ఉండే ప్రజలు ఊరు దాటి మండలానికో, పట్టణానికో వెళ్లాల్సిన పని అంతకంటే లేదు.
- పింఛనే కాదు మరే ప్రభుత్వ సంక్షేమ పథకం కోసమైనా పేదలెవరూ పైరవీ చేసుకోవాల్సిన అవసరం లేనే లేదు.
- సీఎం వైఎస్ జగన్ మానస పుత్రిక అయిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఇలాంటి అనేక స్పష్టమైన మార్పులను తీసుకొచ్చింది.

సాక్షి, అమరావతి: వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే విప్లవాత్మక రీతిలో శ్రీకారం చుట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ మూడేళ్లు పూర్తి చేసుకుంది. ఈ వ్యవస్థ ద్వారా కొత్తగా 1.34 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టించి.. కేవలం నాలుగు నెలల్లోనే అత్యంత పారదర్శకంగా వాటిని భర్తీ చేశారు. అప్పట్లో ఉద్యోగాలు పొందిన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇప్పుడు ప్రొబేషనరీని కూడా పూర్తి చేసుకొని.. ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి పే-స్కేళ్లతో కూడిన వేతనాలు అందుకుంటున్నారు. ప్రజల గడప వద్దకే ప్రభుత్వాన్ని తీసుకెళ్లందుకు.. సచివాలయ వ్యవస్థకు అనుబంధంగా గ్రామాల్లో ప్రతి 50 ఇళ్లకు, పట్టణాల్లో ప్రతి 70–100 ఇళ్లకు ఒకరి చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 2.65 లక్షల మంది వలంటీర్లను నియమించి వారికి ప్రతి నెలా రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం కూడా అందజేస్తున్నారు.



మొత్తంగా.. ఒక్క సచివాలయ వ్యవస్థ ఏర్పాటు నిర్ణయం ద్వారానే ప్రభుత్వం నాలుగు లక్షల కుటుంబాలకు ఉద్యోగావకాశాలను కల్పించింది.

11,354 ప్రభుత్వ భవనాల నిర్మాణం

- సచివాలయ వ్యవస్థ.. కేవలం ఉద్యోగుల నియామకం, ప్రజలకు సేవలు అందించడానికే పరిమితం కాలేదు. ప్రతి గ్రామంలో ఇలాంటి సేవలు అందజేసేందుకు శాశ్వత గ్రామ సచివాలయాల భవనాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవనాలు, డిజిటల్ లైబ్రరీ భవనాలు మొత్తం 37,181 నిర్మాణం కూడా చేపట్టింది.
- అందులో 11,354 భవన నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తవగా, మిగిలిన వాటిలో చాలా వరకు శ్లాబ్ దశలో ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి గ్రామ సచివాలయ, రైతు భరోసా, హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నారు.
- ఈ వ్యవస్థకు అనుబంధంగా ఏర్పాటైన విలేజ్ క్లినిక్‌లు, ఆర్బీకేలు, డిజిటల్ లైబ్రరీలు.. ప్రజలు, రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాయి. ఆర్బీకేల ద్వారా అందుతున్న సేవలు దేశ వ్యాప్తంగా ప్రశంసలందుకుంటున్నాయి. ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు పేదల స్థితిగతులను సమూలంగా మార్చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాయి.

కుగ్రామాల్లోనూ ప్రతి రోజూ 'స్పందన'

- గ్రామాల్లో బడి కాకుండా ఉండే ప్రభుత్వ ఆఫీసు ఒక్క పంచాయతీ కార్యాలయమే. సగానికి పైగా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలు ఏడాదికి ఓ 12 నుంచి 15సార్లు మించి తెరుచుకోని పరిస్థితి ఉండేది. మూడేళ్ల క్రితం వరకు అసలు గ్రామ పంచాయతీ కార్యదర్శి సైతం లేని గ్రామాలు ఎన్నో ఉండేవి. ఉన్నా.. నాలుగైదు గ్రామాలకు ఒకరు ఇన్‌చార్జిగా ఉండే పరిస్థితి. ఇప్పుడు ఒక్కో గ్రామంలో పదేసి మంది పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు పని చేస్తున్నారు.
- రైతులకు వ్యవసాయ సలహాలిచ్చేందుకు ప్రతి చోట ఓ వ్యవసాయ అసిస్టెంట్ పని చేస్తున్నారు. అనారోగ్యం పాలైన పశువులకు వైద్యం చేసేందుకు మరో ఉద్యోగిని నియమించారు. కరెంట్ అంతరాయాలను వెంటనే సరిచేయడానికి ప్రతి గ్రామానికీ ఓ ఎనర్జీ అసిస్టెంట్‌ను కూడా ప్రభుత్వం నియమించింది. ఏ ఊరికి ఆ ఊరిలో అక్కడి ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా ఆ గ్రామ సచివాలయంలో పనిచేసే ఉద్యోగులందరూ ప్రతి రోజూ సాయంత్రం 3–5 గంటల మధ్య 'స్పందన' కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

ఇంటర్‌నెట్ లేని గ్రామాలు 110 లోపే..

- మూడేళ్లకు ముందు రాష్ట్రంలో మూడొంతుల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కనీసం కంప్యూటర్లు కూడా లేవు. కంప్యూటరు ఉన్న చాలా గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో ఇంటర్‌నెట్ వసతి లేక అవి పూర్తిగా నిరుపయోగంగా ఉండేవి. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు సమయంలో ప్రభుత్వం ప్రతి గ్రామ వార్డు సచివాలయానికి కొత్తగా రెండేసి కంప్యూటర్లు, కరెంటు లేని సమయంలో అది పనిచేయడానికి ఓ యూపీఎస్, ఇతరత్రా ఫర్నిచర్‌ను అందజేసింది.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికకు ప్రతి ఒక్కరి బయోమెట్రిక్ నమోదుకు ఫింగర్ ప్రింట్, ఐరిష్ స్కానర్లను కూడా అందజేశారు. సచివాలయంలోనే లబ్ధిదారులకు పింఛను కార్డు, ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసేందుకు ప్రతి సచివాలయానికి ప్రింటర్, లామినేషన్ మిషన్‌లను సరఫరా చేశారు.
- సచివాలయంలో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ ఎప్పటికప్పుడు ఆ సచివాలయానికి అందే దరఖాస్తులు ఆయా శాఖల వెబ్‌సైట్లలో నమోదు చేయడానికి ప్రతి సచివాలయానికి ఇంటర్ నెట్ వసతిని కూడా కల్పించారు. రాష్ట్రంలో కుగ్రామంలో ఉండే సచివాలయంలో కూడా ఇప్పుడు డిజిటల్ సేవలే కొనసాగుతున్నాయి.
- రాష్ట్రంలో 11,162 గ్రామ సచివాలయాలు ఉండగా, కొండ ప్రాంతాల్లో ఉండే కేవలం 110 సచివాలయాల్లో మాత్రమే ఇంటర్‌నెట్ సౌకర్యం లేదని, ఆయా సచివాలయాల్లో మొదట మాన్యువల్‌గా ఆ సేవలు అందజేస్తున్నట్టు గ్రామ, వార్డు సచివాలయ శాఖ అధికారులు చెప్పారు.

సచివాలయాల ద్వారానే ఐదు కోట్ల ప్రభుత్వ సేవలు

- నగరాల్లో ఉండే వార్డు సచివాలయాలు, కుగ్రామంలో ఉండే సచివాలయం అన్న తేడా లేకుండా 2020 జనవరి 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో 545 రకాల రాష్ట్ర ప్రభుత్వ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారు.
- కొన్ని ఎంపిక చేసిన సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ సేవలు కూడా మొదలయ్యాయి. దశల వారీగా అన్ని సచివాలయాల్లోనూ ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తర్వాత దశలో పాస్‌పోర్టు, ఆధార్ సేవలు వంటి దాదాపు 200కు పైగా కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, కార్పొరేట్ సంస్థల సేవలను కూడా సచివాలయాల్లో అందుబాటులో ఉంచారు.
- ఇప్పటి దాకా.. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి 4.70 కోట్ల వినతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాల్లో 10.50 లక్షల మంది ఆధార్ సేవలను కూడా వినియోగించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ బీమాకు సంబంధించి 8.93 లక్షల మంది అసంఘటిత కార్మికులకు సచివాలయాల ద్వారానే ఈ–శ్రమ్ కార్డులను అందజేశారు.

యూనిసెఫ్ గుర్తింపు

- ప్రపంచ వ్యాప్తంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా పనిచేసే యూనిసెఫ్ సంస్థ సైతం మన రాష్ట్రంలో అమలవుతున్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ పట్ల ప్రశంసలు తెలిపింది. రాష్ట్రంలో ఆ సంస్థ అందజేసే సేవల్లో గ్రామ, వార్డు సచివాలయాలను, వలంటీర్లను భాగస్వామ్యం చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా యూనిసెఫ్‌కు చెందిన యూఎన్ వలంటీర్ల విభాగం ప్రతినిధుల బృందం కూడా పని చేస్తుండటం విశేషం.
- దీనికి తోడు రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు జాతీయ స్థాయిలోనూ పెద్ద ఎత్తున ప్రశంసలు దక్కాయి. ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారుల బృందాలు వేర్వేరుగా మన రాష్ట్రంలో పర్యటించి.. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థపై అధ్యయనం చేసి వెళ్లాయి.
- పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలు వలంటీర్ల వ్యవస్థ స్థితిగతుల గురించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన సమాచారం కావాలని తెలుసుకొని, వాటిని తమ రాష్ట్రాల్లోనూ అమలు చేసే విషయమై అధ్యయనం చేస్తున్నాయి.

గ్రామాలు, వార్డుల్లో పనుల జోరు

- గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు నిమగ్నం
- ఇప్పటి వరకు 4,199 సచివాలయాల సందర్శన
- వాటి పరిధిలో 12,428 ప్రాధాన్యత పనుల గుర్తింపు
- ఇందులో 7,329 పనులు మంజూరు.. 1,044 పనులు ప్రారంభం
- మిగతా 5099 పనులు 5వ తేదీలోగా మంజూరు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వేగం పుంజుకుంటోంది. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శిస్తూ.. ప్రాధాన్యత పనులను గుర్తిస్తున్నారు. వాటిని మంజూరు చేసి, పనులు ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్రంలోని 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇప్పటికే 4,199 సచివాలయాలను ఎమ్మెల్యేలు, మంత్రులు సందర్శించారు. ఈ సందర్భంగా వాటి పరిధిలో 12,428 ప్రాధాన్యత పనులను గుర్తించగా, వాటి వివరాలను అప్‌లోడ్ కూడా చేశారు. ఇందులో 7,329 పనులను అధికారులు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 1,044 పనులను ప్రారంభించారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 305 పనులు, తూర్పుగోదావరిలో 202, బాపట్లలో 200, శ్రీకాకుళంలో 157, కాకినాడ జిల్లాలో 152 పనులు ప్రారంభమయ్యాయి. అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 513 పనులు, ప్రకాశంలో 483, అనకాపల్లిలో 443, కాకినాడలో 440, పల్నాడులో 423, బాపట్ల జిల్లాలో 404 పనులు మంజూరు చేశారు. ఈ పనులను చేపట్టేందుకు ప్రభుత్వం సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున రూ.3,000.88 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే.


గుర్తించిన మరుసటి రోజే పనులు అప్‌లోడ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మంత్రులు సచివాలయాలను సందర్శించిన మరుసటి రోజే ప్రాధాన్యతగా గుర్తించిన పనులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నాం. వారంలోగా మంజూరు చేసి, నెలలోనే పనులు ప్రారంభించేలా చూస్తున్నాం. వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నూరు శాతం పూర్తయ్యే వరకు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఇప్పటికే ప్రాధాన్యత పనులుగా గుర్తించిన వాటిలో మిగిలిన 5,099 పనులను ఈ నెల 5వ తేదీలోగా మంజూరు చేసి, ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తాం.

– అజయ్ జైన్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

శ్రీశైలానికి మళ్లీ పెరిగిన వరద

- 1.85 లక్షల క్యూసెక్కుల ప్రవాహం
- 881.60 అడుగుల్లో 196.56 టీఎంసీలు నిల్వ
- నాగార్జున సాగర్ నుంచి 75 వేల క్యూసెక్కులు విడుదల


సాగర్ నుంచి విడుదలవుతున్న నీరు

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మళ్లీ పెరిగింది. కృష్ణా నది పరీవాహక ప్రాంతాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరుగుతోంది. శనివారం సాయంత్రం జూరాల, సుంకేసుల, హంద్రీల నుంచి 1,85,809 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వస్తోంది. శుక్రవారం నుంచి శనివారం వరకు కుడిగట్టు కేంద్రంలో 13.382 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు కేంద్రంలో 10.682 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. వీటి ద్వారా 50,307 క్యూసెక్కులు నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 8,666 క్యూసెక్కులు, హంద్రీ–నీవా సుజల స్రవంతికి 1,350 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,033 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 196.56 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యామ్ నీటిమట్టం 881.60 అడుగులకు చేరుకుంది.

సాగర్ ఆరు గేట్ల ద్వారా కృష్ణమ్మ పరవళ్లు

విజయపురి సౌత్: నాగార్జున సాగర్‌కు ఎగువ నుండి వచ్చే వరద పెరగడంతో శనివారం ఆరు రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వచ్చే నీటితోపాటు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఉపనదులు ఉప్పొంగుతున్నాయి. మొత్తం 88,997 క్యూసెక్కులు జలాశయానికి వస్తోంది. దీంతో సాగర్ జలాశయం నీటిమట్టం మరోసారి గరిష్ట స్థాయి 590.00 అడుగులకు చేరింది. ఆరు గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కులు, విద్యుదుత్పాదనతో 26,552 క్యూసెక్కులతో కలిపి మొత్తం 75,152 క్యూసెక్కులు సాగర్ నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ కాల్వలు, వరద కాలువ, ఎస్ఎల్‌బీసీలకు 13,845 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

క్లుప్తంగా...

పాక్ ప్రభుత్వ ట్విట్టర్ ఖాతా భారత్‌లో నిలిపివేత



న్యూఢిల్లీ: పాకిస్తాన్ ప్రభుత్వ అధికారిక ట్విట్టర్ ఖాతాను భారత్‌లో నిలిపివేశారు. చట్టపరమైన డిమాండ్ కారణంగా ఈ ఖాతాను నిలిపివేసినట్లు [illegible] ట్విట్టర్ [illegible]

ప్రశాంత్ కిశోర్ పాదయాత్ర

[illegible] రాజకీయ [illegible] పాదయాత్ర అని మీడియా [illegible] 3,500 కిలోమీటర్ల పాదయాత్రకు శ్రీకారం [illegible]

ఐదేళ్లూ అధికారంలో: గెహ్లోత్

[illegible] ఆశ్రమం నుంచి యాత్ర మొదలుకానుంది. గాంధీజీ సత్యాగ్రహ [illegible] పూర్తి కాలం ఉంటుందని రాష్ట్ర సీఎం అశోక్ [illegible]

ఢిల్లీలో విద్యుత్ సబ్సిడీ పథకం ప్రారంభం


[illegible] అందిస్తోంది. ఇందులో ఢిల్లీలోని మొత్తం 58 [illegible]

శాంతి, సామరస్యాలకు అంకితమవుదాం: ముర్ము

[illegible]

అణు ప్లాంట్ చీఫ్ కిడ్నాప్

[illegible] కిడ్నాప్ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కాగా, లేమాన్ [illegible] నుంచి



ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్పూన్లతో అస్సాంలో రూపొందించిన దుర్గామాత విగ్రహం

భారత్‌లో 5జీ శకం

- 5జీ టెలీ సేవలను లాంఛనంగా ప్రారంభించిన ప్రధాని మోదీ
- విప్లవాత్మకమైన మార్పుకు నాందిగా అభివర్ణించిన ప్రధాని
- తొలి దఫాలో ఢిల్లీసహా 8 నగరాల్లో ఎయిర్‌టెల్ 5జీ సేవలు షురూ

న్యూఢిల్లీ: అత్యంత హై–స్పీడ్ ఇంటర్నెట్ సేవలకు చిరునామాగా మారనున్న ఐదోతరం(5జీ) టెలీ సేవలు దేశ ప్రజలకు అందుబాటులోకి వచ్చేశాయి. టెలీ సేవల రంగంలో విప్లవాత్మక మార్పులకు, టెలీ వాణిజ్యరంగంలో అనంతమైన అవకాశాలకు నాంది పలికామని 5జీ సేవల ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ ప్రకటించారు. 5జీ టెలిఫోనీ సర్వీస్‌ల శ్రీకారానికి శనివారం ఢిల్లీలో ఆరో 'ఇండియన్ మొబైల్ కాంగ్రెస్' కార్యక్రమం వేదికైంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. 'టెలికం పరిశ్రమ.. దేశ ప్రజలకు 5జీ రూపంలో కొత్త బహుమతిని తీసుకొచ్చింది. దేశంలోని వందల కోట్ల డివైజ్‌ల మధ్య 4జీని మించిన వేగంతో అనుసంధానానికి 5జీ బాటలు పరిచింది. దీంతో వైద్యం, విద్య, వ్యవసాయం, విపత్తు నిర్వహణ రంగాల్లో విప్లవాత్మక మార్పులు సాధ్యంకానున్నాయి. జియో 5జీ సేవలు 2023 డిసెంబర్‌కల్లా , ఎయిర్‌టెల్ 5జీ 2024 మార్చికల్లా మొత్తం భారతావనికి అందుబాటులోకి రానున్నాయి. గతంలో 2జీ, 3జీ, 4జీ సేవల కోసం విదేశాలపై ఆధారపడిన భారత్... నేడు దేశీయ టెక్నాలజీతో విదేశాలు విస్తుపోయేలా 5జీలో సత్తా చాటింది. 5జీ ఒక కొత్త శకానికి నాంది. టెలీ వాణిజ్యంలో అపార వ్యాపార అవకాశాల గని మన ముందుకొచ్చింది' అని మోదీ అన్నారు.



ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో 5జీ సేవలను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

డిజిటల్ భారత్‌కు మూలస్తంభాలు

'5జీతో దేశం తొలిసారిగా అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుంది. డిజిటల్ ఉపకరణాల ధర, కనెక్టివిటీ, డేటా ఖర్చు, డిజిటల్ దిశగా ముందడుగు–– ఇవే డిజిటల్ భారత్‌కు నాలుగు మూలస్తంభాలు. డిజిటల్ ఇండియా పేరుకే ప్రభుత్వ పథకం. వాస్తవానికి ఈ పథకం లక్ష్యం.. సామాన్యునికి మెరుగైన సేవలు అందించడం. ప్రభుత్వ చొరవతోనే ఎనిమిదేళ్ల క్రితం కేవలం రెండు ఉన్న మొబైల్ తయారీయూనిట్లు నేడు 200కుపైగా పెరిగాయి. డేటా చార్జీలనూ నేలకు దించాం. 2014లో 1 జీబీ డేటాకు రూ.300 ఖర్చయ్యేది. ఇప్పుడు కేవలం రూ.10 అవుతోంది' అని మోదీ అన్నారు. 5జీని బీజేపీ సర్కార్ ఘనతగా పేర్కొంటూ.. గత యూపీఏ హయాం నాటి 2జీ స్పెక్ట్రమ్ స్కామ్‌ను ప్రధాని ప్రస్తావించారు. '2జీకి 5జీకి తేడా ఇదే' అని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశంలో రెండో అతిపెద్ద టెలి కమ్యూనికేషన్స్ సర్వీసెస్ సంస్థ అయిన భారతీ ఎయిర్‌టెల్ శనివారం తన 5జీ సేవలను ఈ కార్యక్రమంలో ప్రారంభించింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, చెన్నై, వారణాసి, బెంగళూరుసహా ఎనిమిది నగరాల్లో ఈ సేవలు మొదలయ్యాయి. టెలి కమ్యూనికేషన్స్‌లో టాపర్ అయిన రిలయన్స్ జియో ఈ నెలలోనే 4 మెట్రో నగరాల్లో తన 5జీ సేవలు మొదలుపెట్టనుంది. మరో ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా తన సేవల ప్రారంభ తేదీని ఇంకా ప్రకటించలేదు. భిన్న రంగాల్లో 5జీ సేవల ఉపయోగాన్ని ఈ మూడు టెలీ కమ్యూనికేషన్స్ సంస్థలు 'మొబైల్ కాంగ్రెస్'లో ప్రదర్శించాయి. అగ్యుమెంట్ రియాలిటీ(ఏఆర్) డివైజ్ లేకుండానే ఎగ్యుమెంట్ రియాలిటీని స్క్రీన్‌పై చూస్తూ 3 వేర్వేరు ప్రాంతాల పాఠశాల విద్యార్థులతో మోదీ మాట్లాడారు.

స్వీడన్‌లోని కారును ఢిల్లీ నుంచే నడిపారు

ఆరో 'ఇండియన్ మొబైల్ కాంగ్రెస్' వేదికపై 5జీ టెక్నాలజీని ప్రధాని మోదీ పరీక్షించారు. 5జీ లింక్ ద్వారా స్వీడన్‌లోని కారును ఢిల్లీలోని ఎరిక్సన్ మొబైల్ బూత్ నుంచే ప్రధాని మోదీ టెస్ట్‌డ్రైవ్ చేయడం విశేషం. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.

వచ్చే ఏడాది మార్చికల్లా అన్ని నగరాల్లో ఎయిర్‌టెల్ 5జీ : మిట్టల్

'మార్చి, 2023కల్లా అన్ని నగరాల్లో ఎయిర్‌టెల్ 5జీ అందుబాటులో ఉంటుంది. సాంకేతికత ప్రాధాన్యతపై ప్రధాని మరింత దృష్టిసారించారు. ఆయనే దేశ పురోభివృద్ధితో టెక్నాలజీని అనుసంధానించారు. 5జీ సాయంతో దేశంలో కొత్తగా వందలాది పటిష్టమైన అంకుర సంస్థలు ఉద్భవిస్తాయి' అని ప్రారంభకార్యక్రమంలో భారతీ ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్ అన్నారు. ప్రస్తుతం 4జీ టారిఫ్‌లోనే 5జీ ఇస్తారని, త్వరలో 5జీ కొత్త టారిఫ్ వస్తుందని ఎయిర్‌టెల్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

గ్రామీణ భారతంలో విస్తరిస్తాం: బిర్లా

'మా కస్టమర్ బేస్ ఎక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో 5జీ సేవల విస్తృతిపై దృష్టిపెడతాం. కస్టమర్లు, టెక్నాలజీ భాగస్వాములతో మా 5జీ యాత్ర త్వరలోనే మొదలవుతుంది' అని వొడాఫోన్ ఐడియా అధిపతి, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా వ్యాఖ్యానించారు. అయితే, 5జీ సేవలు ఏ తేదీన మొదలుపెడతారనే విషయాన్ని కంపెనీ వెల్లడించలేదు.

2023 డిసెంబర్‌కల్లా దేశమంతా: ముకేశ్ అంబానీ

వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా దేశమంతటికీ 5జీ సేవలను విస్తరిస్తామని రిలయన్స్ జియో చైర్మన్ ముకేశ్ అంబానీ చెప్పారు. 'దేశీయంగా ప్రతీ రంగంలో 5జీ సేవలతో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అందుబాటులోకి తెస్తే భారత్ ప్రపంచ మేధో రాజధానిగా మారనుంది. భారీ జనాభాకు విస్తృత డిజిటల్ టెక్నాలజీ తోడైతే 2047కల్లా 40 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించే వీలుంది' అని అంబానీ ఆశాభావం వ్యక్తంచేశారు. జియో ట్రూ5జీ నెట్‌వర్క్‌తో అనుసంధానమైన ఒడిశాలోని రాష్ట్రపతి ముర్ము స్థాపించిన ఓ పాఠశాల విద్యార్థులతో మోదీ లైవ్‌స్ట్రీమింగ్‌లో మాట్లాడారు.

టెస్లా 'ఆప్టిమస్' రోబో డ్యాన్స్

వాషింగ్టన్: ఎలక్ట్రిక్ కార్ల తయారీ కంపెనీ టెస్లా తాజాగా ఒక రోబోను అభివృద్ధి చేసింది. దీనికి ఆప్టిమస్ అని నామకరణం చేశారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో పాలో ఆల్టోలో ఉన్న టెస్లా కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఈ మరమనిషిని ప్రదర్శించారు. వేదికపై వెనక్కి, ముందుకు నడుస్తూ నాట్యం చేస్తూ ఆహూతులను అలరించింది. వేదికపై తన యజమానికి, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌కు అభివాదం చేసింది. ఇది ప్రోటోటైప్ హ్యూమనాయిడ్ రోబో అని టెస్లా వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నామని వెల్లడించాయి. దీన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని పేర్కొన్నాయి. వైర్లతో అనుసంధానం లేకుండా వేదికపై డ్యాన్స్ చేసిన తొలి రోబో బహుశా ఇదే కావొచ్చని ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు. ఇకపై ఆప్టిమస్ రోబోలను విక్రయిస్తామని, ఒక్కోటి 20 వేల డాలర్లకు కొనుగోలు చేయొచ్చని సూచించారు. అంటే కొన్ని రకాల టెస్లా కార్ల కంటే దీని ధర తక్కువే. వచ్చే మూడు–ఐదేళ్లలో ఆర్డర్లు తీసుకుంటామని మస్క్ తెలిపారు.



ఆప్టిమస్‌తో ఎలాన్ మస్క్

ఇక ఖర్గే వర్సెస్ థరూర్

- కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక నుంచి కేఎన్ త్రిపాఠి ఔట్
- ఆయన నామినేషన్‌ను తిరస్కరించిన ఎలక్షన్ అథారిటీ
- బరిలో మిగిలింది ఇద్దరే



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో ద్విముఖ పోరు తప్పదని తేలిపోయింది. మూడో అభ్యర్థి, జార్ఖండ్ మాజీ మంత్రి కేఎన్ త్రిపాఠి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో చివరకు బరిలో ఇద్దరే మిగిలారు. మల్లికార్జున ఖర్గే, శశి థరూర్ పరస్పరం పోటీ పడబోతున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 8. అదే రోజు సాయంత్రం 5 గంటలకు అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తారు. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ శనివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నామినేషన్లను పరిశీలించామని, మొత్తం 20 పత్రాలు వచ్చాయని, సంతకాలు రిపీట్ కావడం, సరిపోలకపోవడం వంటి కారణాలతో 4 పత్రాలను తిరస్కరించామని చెప్పారు. నామినేషన్లలో భాగంగా ఖర్గే 14 పత్రాలు, థరూర్ 5 పత్రాలు, త్రిపాఠి ఒక పత్రం సమర్పించారు. త్రిపాఠి నామినేషన్‌ను తిరస్కరించామని, ఆయన పేరును ప్రతిపాదించిన వారిలో ఒకరి సంతకం సరిపోలలేదని, మరొకరి సంతకం రిపీట్ అయ్యిందని తెలిపారు. పోటీలో ఖర్గే, థరూర్ మిగిలారని మిస్త్రీ వెల్లడించారు. నామినేషన్ల ఉపసంహరణకు మరో వారం రోజులు గడువు ఉందని, అధ్యక్ష ఎన్నికలో పోటీ చేసే అభ్యర్థులపై ఈ నెల 8న పూర్తి స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. తిరస్కరణకు గురైన మరో మూడు పత్రాలు ఎవరు సమర్పించారన్న సంగతి మిస్త్రీ బయటపెట్టలేదు.

ప్రతిపక్ష నేత పదవికి ఖర్గే రాజీనామా

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడి పదవికి మల్లికార్జున ఖర్గే రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో 'ఒక వ్యక్తికి ఒకే పదవి' అనే నిబంధనకు కట్టుబడి ప్రతిపక్ష నేత పోస్టు నుంచి తప్పుకున్నారు. ఆయన తన రాజీనామా లేఖను శుక్రవారం రాత్రి పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి పంపించినట్లు కాంగ్రెస్ వర్గాలు శనివారం వెల్లడించాయి. ఖర్గే రాజీనామాతో ఖాళీ అయిన పదవి కోసం కాంగ్రెస్ సీనియర్లు దిగ్విజయ్ సింగ్, పి.చిదంబరం, ప్రమోద్ తివారీ పోటీ పడుతున్నట్లు సమాచారం.

గాంధీ కుటుంబం తటస్థమే: థరూర్

నాగ్‌పూర్: కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో సోనియా గాంధీ కుటుంబం తటస్థంగా వ్యవహరిస్తుందని శశి థరూర్ తెలిపారు. ఈ ఎన్నికలో అధికారిక అభ్యర్థి అంటూ ఎవరూ లేరంటూ గాంధీ కుటుంబం తనతో చెప్పిందని అన్నారు. అధ్యక్ష ఎన్నికలో పోటీ చేస్తున్న థరూర్ శనివారం ప్రచారం ప్రారంభించారు. మహారాష్ట్రలోని దీక్షాభూమి స్మారక చిహ్నాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీ వాద్రాను కలిశానని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక పూర్తి పారదర్శకంగా జరగాలని, పార్టీ బలోపేతం కావాలని వారు కోరుకుంటున్నారని వివరించారు. గాంధీ కుటుంబం తటస్థంగా ఉంటుందని, పార్టీ యంత్రాంగం మొత్తం పక్షపాతానికి తావులేకుండా వ్యవహరించాలని విన్నవించారు. గాంధీ కుటుంబం మల్లికార్జున ఖర్గే పట్ల మొగ్గుచూపుతోందా? అని ప్రశ్నించగా.. అలాంటి అనుమానాలు తనకు లేవని థరూర్ బదులిచ్చారు.

పీయూసీ ఉంటేనే బంకుల్లో పెట్రోల్, డీజిల్

ఈ నెల 25 నుంచి ఢిల్లీలో అమలు



న్యూఢిల్లీ: ఢిల్లీలోని వాహనదారులు డీజిల్, పెట్రోల్ కోసం పెట్రోల్ పంపుల్లో పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (పీయూసీ) చూపించడం తప్పనిసరి. ఈ నెల 25 నుంచి ఇది అమల్లోకి రానుందని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ చెప్పారు. పీయూసీ లేని వాహన యజమానులకు 6 నెలల వరకు జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా ఉంటుందన్నారు. మోటారు వాహన చట్టం ప్రకారం అవసరమైతే ఈ రెండు శిక్షలు అమలవుతాయని కూడా స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేస్తామని చెప్పారు. నిబంధనలను వారంలో వెల్లడి చేస్తామన్నారు. 'ఢిల్లీలో కాలుష్యానికి వాహన ఉద్గారాలు కూడా ఒక కారణమే. ఢిల్లీ రవాణా శాఖ తాజా గణాంకాల ప్రకారం ..13 లక్షల ద్విచక్ర వాహనాలు, 3 లక్షల కార్లు సహా మొత్తం 17 లక్షల వాహనాలకు పీయూసీ లేదు'అని మంత్రి చెప్పారు. 'నో పీయూసీ, నో ఫ్యూయెల్' కార్యక్రమం అమలుపై మార్చిలో ఇచ్చిన నోటిఫికేషన్‌తో అందిన పలు సలహాలు, సూచనలు అందాయి. వీటిపై తాజాగా పర్యావరణం, రవాణా, ట్రాఫిక్ విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని రాయ్ అన్నారు. ఢిల్లీలో కాలుష్య నివారణకు తీసుకునే చర్యల అమలు కోసం ఈనెల 3వ తేదీ నుంచి వార్ రూం పనిచేస్తుందని కూడా రాయ్ వెల్లడించారు.

కుంటలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్ ట్రాలీ

ఉత్తరప్రదేశ్‌లో 22 మంది దుర్మరణం

కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించింది. ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి, పక్కనే ఉన్న నీటి కుంటలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడ్డారు. భడేవునా గ్రామం సమీపంలో శనివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు. ఫతేపూర్‌లోని చంద్రికాదేవి ఆలయంలో ఓ వేడుకకు హాజరైన 50 మంది ట్రాక్టర్‌లో ఘటంపూర్‌కు బయలుదేరారు. మార్గంమధ్యలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలానికి చేరుకొని, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ ట్రాలీ నీటి పడి 22 మంది చనిపోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తగిన వైద్య సాయం అందించాలని మోదీ ఆదేశించారు. వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడినవారికి రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. సహాయక చర్యలను పర్యవేక్షించడానికి మంత్రులు రాకేశ్ సచాన్, అజిత్ పాల్‌ను సంఘటనా స్థలానికి పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ విశాక్ జి.అయ్యర్ చెప్పారు.

కొలీజియంపై ఫిర్యాదులను విస్మరించలేం

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థ పనితీరుపై ప్రభుత్వం సహా పలు వర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని విస్మరించలేమని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చెప్పారు. కొలీజియం విషయంలో పౌర సమాజం, న్యాయవాద సంఘాల ఆందోళనలను కొట్టిపారేయలేమని అన్నారు. న్యాయ వ్యవస్థలో వైవిధ్యం కోసం ఒక సంస్థాగత యంత్రాంగం లేకపోవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. ఆసియన్ ఆస్ట్రేలియన్ లాయర్స్ అసోసియేషన్ నిర్వహించిన 'కల్చరల్ డైవర్సిటీ, లీగల్ ప్రొఫెషన్' అంశంపై సదస్సులో జస్టిస్ రమణ ప్రసంగించారు. కోర్టు ధర్మాసనాల్లో వైవిధ్యం ఉంటే మంచిదని అభిప్రాయపడ్డారు. విభిన్న అనుభవాలు కలిగిన న్యాయమూర్తులు ధర్మాసనంలో సభ్యులుగా ఉండాలని చెప్పారు. న్యాయ వ్యవస్థలో తాము కూడా భాగస్వాములమేనన్న నమ్మకం ప్రజలకు కలిగేలా జడ్జీలు వ్యవహరించాలన్నారు. భిన్నమైన నేపథ్యాలు కలిగినవారిని నియమించేందుకు తాను ప్రయత్నించానని చెప్పారు. దాదాపు తాను చేసిన అన్ని సిఫార్సులను కేంద్రం ఆమోదించిందని పేర్కొన్నారు.

'రష్యా రిఫరెండం'పై ఓటింగ్‌కు భారత్ దూరం

ఐరాస భద్రతా మండలిలో తీర్మానాన్ని వీటో చేసిన రష్యా

ఐక్యరాజ్యసమితి: ఉక్రెయిన్‌లోని 4 కీలక ప్రాంతాలను విలీనం చేసుకోవడమే లక్ష్యంగా రష్యా నిర్వహించిన 'చట్టవిరుద్ధ రిఫరెండం'పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఓటింగ్ జరిగింది. భారత్ ఈ ఓటింగ్‌లో పాల్గొనకుండా దూరంగా ఉండిపోయింది. రష్యా మాత్రం వీటో చేసింది. రష్యా రిఫరెండాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా, అల్బేనియా దేశాలు భద్రతా మండలిలో ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై శుక్రవారం ఓటింగ్ నిర్వహించారు. ఉక్రెయిన్‌లోని లుహాన్స్క్, డొనెట్స్క్, ఖేర్సన్, జపొరిజాజియాలను రష్యాలో విలీనం చేస్తూ ఒప్పంద పత్రాలపై పుతిన్ సంతకాలు చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ ఓటింగ్ జరగడం గమనార్హం. అయితే, భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన రష్యా వీటో చేయడంతో అమెరికా, అల్బేనియా తీర్మానం ఆమోదం పొందలేదు. భద్రతా మండలిలో మొత్తం 15 సభ్యదేశాలు ఉండగా, 10 దేశాలు ఈ తీర్మానానికి మద్దతు పలికాయి. భారత్, చైనా, గబాన్, బ్రెజిల్ మాత్రం ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఐరాసలో భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడారు. ఉక్రెయిన్ పరిణామాలు భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రజల ప్రాణాలను బలిపెట్టి శాంతిని సాధించలేరని తెలిపారు. హింసకు స్వస్తి పలికితేనే ఉక్రెయిన్–రష్యా సమస్యకు పరిష్కార మార్గం లభిస్తుందని సూచించారు. ఉక్రెయిన్‌లో రష్యా చేపట్టిన రిఫరెండం చెల్లదని ఐరాసలోని అమెరికా ప్రతినిధి లిండా థామస్–గ్రీన్‌ఫీల్డ్ తేల్చిచెప్పారు.

వడివడిగా రాహుల్ పాదయాత్ర

మైసూరు: భారత్ జోడో యాత్ర కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లా నుంచి శనివారం మైసూరు జిల్లాలో ప్రవేశించింది. శనివారం ఉదయం వర్షం కారణంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పాదయాత్రను సుమారు గంట ఆలస్యంగా ప్రారంభించారు. జిల్లాలోని తొండవాడి గేట్ వద్ద నుంచి ప్రారంభమైన యాత్రలో కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్, సీఎల్పీ నేత సిద్దరామయ్య పాల్గొన్నారు. మధ్యాహ్నం వరకు సుమారు 15 కిలోమీటర్ల దూరం నడిచి భోజనానంతరం సాయంత్రం 4 గంటల వరకు విశ్రాంతి తీసుకున్నారు. నంజనగూడు తాలూకా తాండవపురలోని ఎంఐటీ కళాశాల ఎదురుగా రాహుల్‌గాంధీ బస చేశారు. యాత్రకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. నడకలో రాహుల్ వేగాన్ని అందుకునేందుకు సీనియర్ నేతలు ఇబ్బంది పడ్డారు.



పాదయాత్రలో రాహుల్, సిద్దరామయ్య

చైనా ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లకు పైలట్ల కొరత

బీజింగ్: ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ల (విమానవాహక నౌకల)పై నుంచి యుద్ధ విమానాలను నడపడంలో సుశిక్షితులైన పైలట్లు దొరక్క డ్రాగన్ దేశం తంటాలు పడుతోంది. విమానవాహక నౌకల కోసం తయారు చేసిన యుద్ధ విమానాలు ముఖ్యంగా జె–15 జెట్లు నడిపే అర్హులైన పైలట్ల డిమాండ్‌ను తీర్చేందుకు చైనా సైన్యం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ (పీఎల్ఏఎన్) శిక్షణ కార్యక్రమాన్ని వేగవంతం చేసింది. మొదటి విమాన వాహక నౌక లియోనింగ్‌ను ప్రారంభించిన దశాబ్దం తర్వాత చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమం అనేక అవరోధాలను ఎదుర్కొంటోందని చైనా మిలటరీ మేగజీన్ ఆర్డినెన్స్ ఇండస్ట్రీ సైన్స్ టెక్నాలజీ తాజా కథనంలో తెలిపింది. గత వారం సముద్రంలో ట్రయల్స్ ప్రారంభించిన అత్యాధునిక మూడో విమాన వాహక నౌక ఫుజియాన్‌పై ఉండే 130 యుద్ధ విమానాలను నడిపేందుకు కనీసం 200 మంది క్వాలిఫైడ్ పైలట్లు అవసరం ఏర్పడిందని అందులో తెలిపింది. అంతేకాదు, అమెరికాతో సరితూగగల ఇలాంటి మరికొన్ని ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను తయారు చేసుకోవాలని చైనా ప్రణాళికలు వేస్తోంది. 'అయితే, విమానాల డిజైనింగ్‌తోపాటు అందుకు తగ్గట్లుగా పైలట్లను తయారు చేసుకోవడం చాలా కష్టతరమైన అంశం. ఎందుకంటే ఇలాంటి కీలక సాంకేతిక అంశాలను మీతో ఎవరూ పంచుకోరు. ఎవరికి వారు వీటిని సొంతంగా సమకూర్చుకోవాల్సిందే' అని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. చైనా కనీసం ప్రతి రెండు నెలలకో యుద్ధ నౌకను రంగంలోకి దించుతూ తన నావికాశక్తిని వేగంగా ఆధునీకరిస్తోంది. పైలట్ల కొరతను అధిగమించేందుకు నేవీ అధికారులు ఎయిర్‌ఫోర్స్‌లోని అర్హులైన సిబ్బందికి బదులు హైస్కూల్ విద్య పూర్తి చేసిన 19 ఏళ్ల వారిని ఎంపిక చేస్తూ శిక్షణను వేగవంతం చేసినట్లు అధికార చైనా సెంట్రల్ టెలివిజన్ తెలిపింది. పలు సాంకేతిక అంశాల్లో అమెరికాతో పోలిస్తే చైనా పైలట్లు శిక్షణలో వెనుకబడినట్లే భావించాల్సి ఉంటుందని ఆర్డినెన్స్ ఇండస్ట్రీ సైన్స్ టెక్నాలజీ పత్రిక పేర్కొంది.



జీఎస్టీ వసూళ్లు రయ్ రయ్

- సెప్టెంబర్‌లో రూ.1.47లక్షల కోట్ల వసూళ్లు
- గతంతో పోలిస్తే 26 శాతం అధికం
- తెలంగాణలో రూ.3,915 కోట్లు
- ఏపీలో రూ.3,132 కోట్లు

సాక్షి, న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో జోష్ మరింత పెరిగింది. ఈ ఏడాది మార్చి నుంచి వరుసగా ఏడోసారి జీఎస్టీ వసూళ్లు రూ.1.40 లక్షల కోట్ల మార్కును దాటేశాయి. గడిచిన సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.1,47,686 కోట్లుగా ఉందని శనివారం కేంద్ర ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. సెంట్రల్ జీఎస్టీ రూ.25,271 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.31,813 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ.80,464 కోట్లు(వస్తువుల దిగుమతిపై సేకరించిన మొత్తం రూ.41,215 కోట్లతో కలిపి), సెస్ రూ.10,137 కోట్లు (వస్తువుల దిగుమతిపై సేకరించిన రూ.856 కోట్లతో కలిపి)గా నమోదయ్యాయి. ఈ సెప్టెంబర్ వసూళ్లు.. గత ఏడాది సెప్టెంబర్ నెల వసూళ్లతో పోలిస్తే ఏకంగా 26 శాతం ఎక్కువ కావడం విశేషం. గత ఏడాదితో పోలిస్తే వస్తువుల దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయాలు 39 శాతం పెరిగింది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చే ఆదాయాలు 22 శాతం ఎక్కువయ్యాయి. జీఎస్టీ వసూళ్ల ప్రారంభమైనప్పటి నుంచి నెలవారీ జీఎస్టీ వసూళ్లు రూ.1.40 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఎనిమిదవ సారి. రూ.1.4 లక్షల కోట్ల మార్క్ దాటడం ఈ ఏడాది మార్చి నుంచి చూస్తే వరుసగా ఏడోసారి. ఈ ఏడాదిలో అత్యధిక సింగిల్ డే కలెక్షన్ జూలై 20న నమోదైంది. ఆ రోజు 9.58 లక్షల చలాన్‌ల ద్వారా రూ.57,846 కోట్లు వచ్చాయి. రెండో అత్యధిక సింగిల్ డే కలెక్షన్‌లు సెప్టెంబర్ 20న నమోదయ్యాయి.

ఏపీలో 21 శాతం.. తెలంగాణలో 12 శాతం

జీఎస్టీ వసూళ్లలో రెండు తెలుగు రాష్ట్రాలు గణనీయ వృద్ధిని సాధించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. గత ఏడాది సెప్టెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2,595 కోట్లు ఉండగా, అది ఈ ఏడాది 21 శాతం మేర పెరిగి రూ.3,132 కోట్లకు చేరిందని తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది రూ.3,494 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు 12శాతం మేర పెరిగి రూ.3,915 కోట్లకు పెరిగాయని వెల్లడించింది.

కాత్యాయనీదేవిగా శ్రీశైల భ్రమరాంబ

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల క్షేత్రంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో 6వ రోజైన శనివారం భ్రమరాంబాదేవి.. కాత్యాయనీదేవిగా దర్శనమిచ్చారు. అంతకు ముందు భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామిని హంస వాహనంపై అలంకరించి అర్చకులు, వేదపండితులు పూజ చేసి హారతులిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి ఉత్సవమూర్తులను రథశాల వద్ద ఏర్పాటు చేసిన పుష్ప పల్లకిలో అధిష్టింపజేశారు. గంగాధర మండపం నుంచి ప్రారంభమైన పుష్ప పల్లకి అంకాలమ్మ గుడి, నంది మండపం, బయలు వీరభద్రస్వామి వద్దకు చేరి.. తిరిగి రథశాలకు వచ్చింది.

మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ

- ఇంద్రకీలాద్రిపై పెరిగిన భక్తుల రద్దీ
- రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు.. ప్రత్యేక దర్శనాలు రద్దు
- నేడు మూలా నక్షత్రం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరుగుతుందని అంచనా
- భక్తులందరికీ ఉచిత దర్శనం

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా బెజవాడ ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆరో రోజైన శనివారం అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 11 వరకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వల్ల ఐశ్వర్యప్రాప్తి, విజయం లభిస్తాయని భక్తుల నమ్మకం. శనివారం సాయంత్రం నగరోత్సవం కనుల పండువగా సాగింది. ఆదివారం అమ్మవారి జన్మనక్షత్రమైన మూలానక్షత్రం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి 2.5 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి ఆదివారం రాత్రి 11 గంటల వరకు భక్తులందరికీ ఉచితంగా అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. వీఐపీలకు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక దర్శనాలుండవని అధికారులు చెప్పారు. కొండపైకి వాహనాలను అనుమతించేది లేదన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా నగరంలోకి వాహనాలు



మహాలక్ష్మీదేవి రూపంలో అమ్మవారు..

రాకుండా వెలుపల నుంచే మళ్లిస్తున్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి వినాయక టెంపుల్ వరకు, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు, కుమ్మరిపాలెం నుంచి మోడల్ గెస్ట్‌హౌస్ వరకు వాహనాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. కాగా, శనివారం అమ్మవారిని మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ దర్శించుకున్నారు.

నేటి అలంకారం శ్రీ సరస్వతిదేవి

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): దసరా ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గమ్మ మూలా నక్షత్రం రోజైన ఆదివారం సరస్వతిదేవి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. సరస్వతిదేవిని దర్శించుకోవడం వల్ల సర్వ విద్యలలో విజయం లభిస్తుందని భక్తుల నమ్మకం.

నేడు దుర్గమ్మకు సీఎం జగన్ పట్టువస్త్రాల సమర్పణ

సాక్షి, అమరావతి: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అత్యంత ప్రాశస్త్యమైన మూలా నక్షత్రం రోజైన ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమలను సమర్పించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం వైఎస్ జగన్ శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానానికి చేరుకుంటారు. అనంతరం పట్టు వస్త్రాలు సమర్పించి.. శ్రీ సరస్వతీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత సీఎం జగన్ తిరిగి తాడేపల్లికి చేరుకుంటారు.

సీఎం పర్యటనకు పటిష్ట భద్రత..

సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలోని భద్రతా ఏర్పాట్లను ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణతో పాటు అధికారులు శనివారం పరిశీలించారు. సీఎం సెక్యూరిటీ వింగ్ టెస్ట్ రన్ నిర్వహించింది. జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, దుర్గగుడి ఈవో భ్రమరాంబ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అంగరంగ వైభవంగా గరుడోత్సవం

గరుడ వాహనంపై విశ్వపతి దివ్యదర్శనం

- గోవిందనామ స్మరణతో మార్మోగిన తిరుమల గిరులు
- ఉదయమే భక్తులతో నిండిపోయిన గ్యాలరీలు
- మకరకంఠి.. లక్ష్మీహారం.. సహస్రనామ కాసులమాల విశేషాలంకరణతో గరుడోత్సవం
- నేడు స్వర్ణ రథోత్సవం



తిరుమల మాడ వీధుల్లో పోటెత్తిన భక్తజనం

తిరుమల: విశ్వపతి శ్రీ వేంకటేశ్వరుడు శనివారం గరుడ వాహనంపై అంగరంగ వైభవంగా ఊరేగుతూ భక్తకోటిని అనుగ్రహించారు. రాత్రి 7 గంటలకు ఆరంభమైన ఈ వాహన సేవ అర్ధరాత్రి వరకు సాగింది. లక్షలాది మంది భక్తులు ఉత్సవమూర్తిని దర్శించుకుని ఆనందపరవశులయ్యారు. తన నిత్య సేవకుడు గరుత్మంతుడిని వాహనంగా చేసుకుని జగాన్ని పాలించే జగత్కల్యాణ చక్రవర్తి మలయప్ప దేదీప్యమాన కాంతులతో ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఉత్కృష్టమైన ఈ గరుడ వాహన సేవలో గర్భాలయ మూలమూర్తికి అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ కాసులమాల, సుదర్శన చక్రమాల, మూలవిరాట్టు పురాతన బ్రాస్‌లెట్ వంటి ఎన్నెన్నో విశేష ఆభరణాలు, శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ తులసి, పుష్పమాల, చెన్నై నూతన ఛత్రాలు (గొడుగులు) అలంకరించారు. గరుత్మంతుడితో స్వామికి ఉన్న అనుబంధాన్ని ఈ వాహన సేవ లోకానికి తెలియజేస్తోంది. స్వామి వైభోగాన్ని కళ్లారా చూసి తరించిన లక్షలాది మంది భక్తులు ఆనంద పరవశులయ్యారు. గోవిందా.. గోవిందా ... నామస్మరణతో తిరుమల గిరులు మార్మోగాయి. ప్రారంభం నుంచి ముగిసే వరకు వాహనాన్ని తిప్పుతూ భక్తులందరూ ఉత్సవమూర్తిని దర్శించుకునే విధంగా టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి, సీవీఎస్‌ఓ నరసింహ కిషోర్ స్వయంగా పర్యవేక్షించారు. వాహన సేవల ముందు భక్త బృందాలు, భజనలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల వేషధారణలు, నగర సంకీర్తనలు ఆకట్టుకున్నాయి.

భక్తజన సంద్రంలో తిరుమలకొండ..

ఇక గరుడ వాహన సేవ దర్శనం కోసం భక్తులు తిరుమలకు పోటెత్తారు. ఉదయం నుంచే గ్యాలరీల్లో పడిగాపులు కాశారు. రెండు లక్షల మంది కూర్చునే విధంగా సిద్ధంచేసిన గ్యాలరీల్లో మధ్యాహ్నం ఒంటిగంటకే భక్తులు కిక్కిరిసి కనిపించారు. భక్తులు మాడ వీధుల్లోకి వెళ్లేందుకు అష్టకష్టాలు పడ్డారు. పోలీసులు ఎక్కడికక్కడ కట్టడిచేయడంతో గందరగోళానికి గురయ్యారు. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాలు కూడా నడిచి వచ్చే భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్లన్నీ కిటకిటలాడాయి. వైకుంఠం క్యూకాంప్లెక్స్ భక్తులకు త్వరగా దర్శనం కల్పించారు.

శ్రీవారి దర్శనానికి 14 గంటలు

మరోవైపు.. క్యూ కంపార్ట్‌మెంట్లు కూడా పూర్తిగా నిండిపోయాయి. దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 75,382 మంది స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు హుండీలో రూ.2.85 కోట్లు కానుకల రూపంలో సమర్పించుకున్నారు. అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేసి సామాన్య భక్తులకు పెద్దపీట వేయడం విశేషం.

మోహిని అవతారంలో గోవిందుడు

మరోవైపు.. బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజైన శనివారం ఉదయం స్వామివారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి. రాజ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఎన్నడూలేని విధంగా 'గరుడ' దర్శనం

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ రోజున ఎన్నడూ లేని విధంగా భక్తులను వాహనం వద్దకు తీసుకొచ్చి గరుడ వాహన దర్శనం చేయించారు. ఆయా గేట్ల వద్దనున్న హారతి పాయింట్లలో హారతులకు బదులు భక్తులను స్వామివారి వాహన సేవకు అనుమతించారు. ప్రతి పాయింట్లో 10 వేల మందికి గరుడసేవ దర్శనం కల్పించారు. అదేవిధంగా గ్యాలరీల్లో రెండు లక్షల మంది, షాపింగ్ కాంప్లెక్స్ నుంచి భక్తులను రెండవసారి అనుమతించడం ద్వారా మరో 25 వేల మందికి అదనంగా దర్శనం కల్పించారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, రాంభగీచ వద్ద ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

గరుడ వాహన సేవలో సీజేఐ



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ గరుడ వాహన సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు.. ఆయన ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి ఆయనను లడ్డూ ప్రసాదాలు, స్వామివారి శేష వస్త్రం, చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. అలాగే, ఉదయం జగన్మోహిని వాహనాన్ని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ మోశారు. దీనికి ముందు తిరుమల శ్రీవారిని వారు దర్శించుకున్నారు. కేంద్రమంత్రి భగవత్ కుబా, కేంద్ర రక్షణ శాఖ సాంకేతిక సలహాదారుల చైర్మన్ సతీష్‌రెడ్డి కూడా స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు స్వర్ణరథం ఊరేగింపు

తిరుమలలో ఆదివారం శ్రీవారి స్వర్ణరథోత్సవం (రథరంగ డోలోత్సవం) నిర్వహిస్తారు. సుమారు రూ.30 కోట్లతో తయారుచేసిన ఈ స్వర్ణరథాన్ని 2013 నుంచి ఉత్సవాల్లో ఊరేగిస్తున్నారు. సా.4 గంటల నుంచి ఆలయ పురవీధుల్లో స్వర్ణ రథాన్ని ఊరేగించనున్నారు.

మహాలక్ష్మిగా.. రాజశ్యామల

- విశాఖ శ్రీశారదాపీఠంలో అమ్మవారికి విశేష పూజలు
- ఏకాదశ దివ్య హారతులతో పీఠార్చన చేసిన ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి
- సామూహిక కుంకుమార్చనకు తరలివచ్చిన మహిళలు



రాజశ్యామల అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామీజీలు

విశాఖ శ్రీశారదాపీఠంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం శ్రీశారదాస్వరూప రాజశ్యామల అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్‌కు పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పూజలు నిర్వహించి, హారతులు ఇచ్చారు. పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ఏకాదశ దివ్య హారతులతో పీఠార్చన ఘనంగా నిర్వహించారు. పురుషసూక్తం, నమకచమకాల పారాయణ మధ్య చంద్రమౌళీశ్వరుల ఆరాధనని వైభవంగా జరిపారు. అలాగే పీఠం ప్రాంగణంలో జరిగిన సాముహిక కుంకుమార్చనకు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులంతా స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులు తీసుకున్నారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సరస్వతీపూజ, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించేందుకు పీఠం ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.

- సింహాచలం

దుర్గమ్మను దర్శించుకున్న చిన జీయర్‌స్వామి



అమ్మవారి ఆలయంలో చిన్నజీయర్ స్వామి

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో కనకదుర్గ అమ్మవారిని ప్రముఖ పీఠాధిపతి చినజీయర్ స్వామీజీ శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో అమ్మవారికి స్వామీజీ పూజలు నిర్వహించారు. విజయకీలాద్రిపై కొలువున్న వెంకటేశ్వరస్వామి వారి పక్షాన పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలను అమ్మవారికి అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ స్వామీజీకి అమ్మవారి ప్రసాదాలను అందించారు. అనంతరం చినజీయర్ స్వామీజీ మీడియాతో మాట్లాడుతూ అమ్మవారు మహాలక్ష్మీగా దర్శనమిచ్చిన రోజున దర్శించుకోవటం సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వివరించారు.

- వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

రైతు సేవలో వలంటీర్లు

- ఆర్బీకేల్లో ప్రారంభమైన వలంటీర్ల సేవలు
- ఈ కేవైసీ నమోదులో, ధాన్యం సేకరణలో భాగస్వామ్యం
- ధాన్యంసేకరణ పూర్తయ్యే వరకు నెలకు రూ.1500 ప్రోత్సాహకం
- దసరా తర్వాత ఆర్బీకే సేవలపై శిక్షణ



ఏలూరు జిల్లా పల్లంట గ్రామంలో ఈ పంట నమోదు.లో భాగంగా రైతు వేలి ముద్రలు సేకరిస్తున్న ఆర్బీకే వలింటీర్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకేల్లో) వలంటీర్ల సేవలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆర్బీకే సిబ్బందితో పాటు వలంటీర్లు కూడా రైతుల సేవలో భాగస్వాములు కానున్నారు. ఆర్బీకే సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లే సమయంలో రైతుల సేవల్లో అంతరాయం కలగకుండా గ్రామాల్లో చురుగ్గా పని చేసే వలంటీర్లను ఆర్బీకేలకు ప్రభుత్వం అనుసంధానించింది. రాష్ట్రంలోని 10,778 ఆర్బీకేల్లోనూ ఒక్కో వలంటీర్ చొప్పున కేటాయించింది. ఇంటర్‌లో బయాలజీ చదివిన వారికి ప్రాధాన్యతనిచ్చింది.

ఈ కేవైసీ నమోదులో వలంటీర్లు

ఈ పంట నమోదులో ఆర్బీకే సిబ్బందితో పాటు వలంటీర్లు కూడా భాగస్వాములవుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 100 శాతం ఈ పంట నమోదు పూర్తయ్యింది. వీఏఏ/ వీహెచ్‌ఏలు 87 శాతం, వీఆర్‌ఏలు 77 శాతం ఈ కేవైసీ (వేలిముద్రలు) పూర్తి కాగా, 10 శాతం రైతుల నుంచి వేలిముద్రల సేకరణ పూర్తయ్యింది. ఈ దశలో వలంటీర్లను రైతుల ఇళ్లకు పంపి వారి వేలిముద్రల నమోదులో భాగస్వామ్యం చేశారు. స్పెషల్ డ్రైవ్ రూపంలో ఈ నెల10 కల్లా దీనిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


ధాన్యం సేకరణలోనూ భాగస్వామ్యం

అక్టోబర్ 15 నుంచి ప్రారంభమయ్యే ఖరీఫ్ ధాన్యం సేకరణలోనూ వలంటీర్లను భాగస్వాములను చేస్తున్నారు. ఏ కేటగిరీ ఆర్బీకేలకు నలుగురు, బి, సి కేటగిరీ ఆర్బీకేలకు ఇద్దరు చొప్పున వలంటీర్లను కేటాయిస్తున్నారు. వీరిలో ఒకరు ఆర్బీకేకు అనుసంధానించిన వలంటీర్ కూడా ఉంటారు. ధాన్యం సేకరణ అసిస్టెంట్, రూట్ అసిస్టెంట్‌లుగా వీరి సేవలను వినియోగించుకుంటారు. కల్లాల్లోని ధాన్యం శాంపిళ్లను తీసుకొచ్చి తేమ శాతం తదితర ఐదు రకాల పరీక్షలు నిర్వహించడం, గోనె సంచులు సిద్ధం చెయ్యడం, లోడింగ్, అన్ లోడింగ్‌కు హమాలీలు, రవాణాకు వాహనాలను సమకూర్చడం, ధాన్యాన్ని మిల్లులకు తరలించడం, మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు ఫొటోలు తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం వంటి సేవలందిస్తారు. కొనుగోలు కేంద్రాల సిబ్బందితో పాటు వీరికీ శిక్షణ ఇస్తారు. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు వీరికి నెలకు రూ.1,500 ప్రోత్సాహకం అందించనున్నారు.

దసరా తర్వాత రెండ్రోజుల పాటు శిక్షణ

ఆర్బీకే కార్యకలాపాలపై వలంటీర్లకు దసరా తర్వాత రెండ్రోజులు శిక్షణ ఇస్తారు. ఆర్బీకేలకు వచ్చే రైతుల పట్ల మర్యాదగా నడుచుకోవడం, వారికి అవసరమైన ఇన్‌పుట్స్ కోసం కియోస్క్ ద్వారా దగ్గరుండి బుక్ చేయించడం, ఆర్బీకేలకు కేటాయించే ఇన్‌పుట్స్‌ను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయడం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారు. పంటల వారీగా శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలతో కూడిన వీడియోలను స్మార్ట్ టీవీల్లో ప్రదర్శించడం, డిజిటల్ లైబ్రరీలో ఉండే పుస్తకాలను, ఇతర సమాచారాన్ని రైతులకు అందించడంతో పాటు ఆర్బీకే ద్వారా అందించే ఇతర సేవల్లోనూ రైతులకు తోడుగా నిలిచేలా తర్ఫీదునిస్తారు.


సీఎం ఆశయాల మేరకు..



నేను పల్లంట్ల 2వ వార్డు వలంటీర్‌ను. నా పరిధిలో 93 కుటుంబాలున్నాయి. ఇప్పటివరకు వారికి అవసరమైన సేవలు మాత్రమే అందిస్తున్నా. ఇప్పుడు పల్లంట్ల ఆర్బీకేకు నన్ను అటాచ్ చేశారు. రైతులకు సేవ చేసే భాగ్యం కలగడం ఆనందంగా ఉంది. వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సీఎం వైఎస్ జగన్ ఆశయాల మేరకు సేవలందిస్తా.

– పి.సందీప్, పల్లంట్ల ఆర్బీకే, ఏలూరు జిల్లా


రైతులకు తోడుగా ఉంటా



ఊళ్లో ఉన్న రైతులందరికీ సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. రైతులకు సేవ చేస్తే దేశానికి సేవ చేసినట్టే. కొత్తగా వచ్చే తెగుళ్లు, పురుగుల సమాచారాన్ని పై అధికారులకు తెలియజేసి వాటి నివారణలో రైతులకు తోడుగా ఉంటాను.

–పూల అన్వర్‌బాషా, ఎర్రగుడిదిన్నె ఆర్బీకే, నంద్యాల జిల్లా

ఆర్బీకే సేవలు రైతు ముంగిటకు తీసుకెళ్తా



మూడేళ్లుగా వలంటీర్‌గా సంతృకరమైన సేవలందించాను. ఇప్పుడు మా ఆర్బీకే పరిధిలో రైతులకు సేవ చేసే అదృష్టం కల్పించినందుకు సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటా. ఆర్బీకే సేవలు రైతుల ముంగిటకు తీసుకెళ్తాను.

– గంగదాసు ఉషారాణి, పెద్దవరం ఆర్బీకే, కృష్ణా జిల్లా

నేటి నుంచి ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ)/లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్) : ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ, గుంటూరు డివిజన్ల మీదుగా ఆదివారం నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు తెలిపారు. ఈ నెల 2 నుంచి 30వ తేదీ వరకు ప్రతి ఆదివారం విశాఖపట్నం–బెంగళూరు, ఈ నెల 3 నుంచి 31వ తేదీ వరకు ప్రతి సోమవారం బెంగళూరు–విశాఖపట్నం ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. 3 నుంచి 31 వరకు ప్రతి సోమవారం విశాఖపట్నం–తిరుపతి, 4 నుంచి నవంబర్ ఒకటో తేదీ వరకు ప్రతి మంగళవారం తిరుపతి–విశాఖపట్నంకు ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఈ నెల 2న నరసాపూర్–యశ్వంత్‌పూర్(07153), 3న యశ్వంత్‌పూర్–నరసాపూర్(07154) ప్రత్యేక రైళ్లు నడపనున్నారు.

'ధన'లక్ష్మీదేవిగా దర్శనం




రూ.4 కోట్ల కరెన్సీతో ధనలక్ష్మి అలంకరణ

దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకుని అమ్మవారు 'ధన'లక్ష్మీదేవిగా శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఏలూరు జిల్లా నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలోని ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయతన క్షేత్రంలో దుర్గాదేవి సన్నిధానం రూ.4 కోట్ల కరెన్సీతో తీర్చిదిద్దారు. 50 కాసుల బంగారు ఆభరణాలను అమ్మవారికి అలంకరించారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి సన్నిధిని రూ.2.16 కోట్ల కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. రూ.10 నుంచి రూ.500 నోట్ల వరకు వినియోగించారు. అమలాపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు యెండూరి వెంకట్రామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ నందిపాటి శ్రీను, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా అదనపు కార్యదర్శి యెండూరి రాఘవ ఆధ్వర్యంలో ఈ అలంకరణ జరిగింది. అదేవిధంగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో 150 కేజీల బంగారు ఆభరణాలతో అమ్మవారిని అలంకరించారు. స్వర్ణరూపిణిగా భక్తులకు దర్శనమిచ్చారు.

- నిడమర్రు(ఏలూరు జిల్లా)/అమలాపురం టౌన్/నెల్లూరు బృందావనం

ఆదిత్యుడికి స్వర్ణ కిరణాభిషేకం



ఆదిత్యుడి మూల విరాట్టును తాకుతున్న సూర్యకిరణాలు

ఆదిత్యుడిని స్వర్ణ కిరణం అభిషేకించిన అద్భుత దృశ్యం శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం ఆవిష్కృతమైంది. ఉదయం 6.09 నిమిషాల నుంచి 6.13 నిమిషాల వరకు తొలి సూర్య కిరణాలు ఆదిత్యుడి మూల విరాట్టును అభిషేకించాయి. గర్భాలయమంతా స్వర్ణ కాంతులతో వెలిగిపోయింది. అరుదైన దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఉత్తరాయణ, దక్షిణాయణ కాలమార్పుల్లో భాగంగా ఈ దృశ్యాలు కనిపిస్తాయని, ఆదివారం కూడా ఇలాగే సూర్యకిరణాలు స్వామిని స్పృశించే అవకాశం ఉందని ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ తెలిపారు.

- అరసవల్లి (శ్రీకాకుళం)


నెల్లూరు జిల్లా గుమ్మళ్లదిబ్బ ప్రాంతంలో జోరువానలో పర్యటిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నల్లపురెడ్డి


అనంతపురం 25వ డివిజన్‌లో మహిళకు సంక్షేమ లబ్ధి గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మీ దీవెనలే ప్రభుత్వానికి బలం

'గడప గడపకు మన ప్రభుత్వం'లో ప్రజాప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. అన్ని జిల్లాల్లో శనివారం ఈ కార్యక్రమం ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కి, మీకు మా ఆశీస్సులు ఉంటాయని ప్రజాప్రతినిధులను ప్రజలు దీవించారు. మీ చల్లని దీవెనలే మన ప్రభుత్వానికి బలమని, మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నామని ఈ సందర్భంగా వారు ప్రజలకు చెప్పారు.


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తొత్తరమూడిలో మహిళకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కె.చిట్టిబాబు


విజయనగరం జిల్లా కల్లెంపూడిలో ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

క్లుప్తంగా

కేజీబీవీ కాంట్రాక్టు టీచర్లకూ కనీస పేస్కేల్

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- 6 వారాల్లో బకాయిలతో సహా చెల్లించాలని స్పష్టీకరణ

సాక్షి, అమరావతి : కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు కూడా కనీస వేతన స్కేల్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 2022 సవరించిన పే స్కేళ్ల ప్రకారం పిటిషనర్లకు కనీస వేతన స్కేల్‌ను బకాయిలతో సహా ఆరు వారాల్లో చెల్లించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే చాలా మంది కేజీబీవీ టీచర్ల బదిలీలు జరిగిపోవడం, కొత్త పోస్టుల్లో చేరిపోవడం జరిగినందున వారిని అక్కడి నుంచి కదల్చడం సరికాదంది. బదిలీలపై కొందరే కోర్టుకొచ్చారని, వారి బదిలీలపై విధించిన స్టే యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. పిటిషనర్లు ప్రస్తుతం ఉన్న చోటనే కొనసాగుతారని తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కుంభజడల మన్మథరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. కనీస వేతన పేస్కేల్ అమలు చేసేలా ఆదేశాలివ్వాలని, బదిలీల విషయంలోనూ జోక్యం చేసుకోవాలని పలువురు కేజీబీవీల్లో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ మన్మథరావు విచారణ జరిపారు. పిటిషనర్ల తరపు న్యాయవాదుల్లో ఒకరైన ఎన్వీ సుమంత్ వాదనలు వినిపిస్తూ.. రెగ్యులర్ టీచర్లు, పిటిషనర్ల విధులు ఒకటే అయినప్పటికీ, వేతనాల్లో ఎంతో తేడా ఉందని తెలిపారు. కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా అధికారులు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ న్యాయవాది కేవీ రఘువీర్ వాదనలు వినిపిస్తూ.. కాంట్రాక్టు ఉద్యోగులు కనీస వేతనానికి అర్హులు కారని తెలిపారు. పిటిషనర్లు సొసైటీ ద్వారా ఏడాది కాంట్రాక్ట్‌తో నియమితులయ్యారని, వారికి గౌరవ వేతనం చెల్లిస్తున్నామని అన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. కాంట్రాక్టు టీచర్లకు కనీస వేతన స్కేల్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

టీడీపీ ట్విట్టర్ ఖాతా హ్యాక్

సాక్షి, అమరావతి : టీడీపీ అధికారిక ట్విట్టర్ అకౌంట్ హ్యాక్‌కు గురైందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. దీనిని టైలర్ హాబ్స్ పేరుతో హ్యాకర్లు మార్చారు. ఆ అకౌంట్‌లో టీడీపీ పోస్టులకు బదులుగా గ్రాఫిక్ పోస్టులు కనిపిస్తున్నాయి. దీని పునరుద్ధరణకు టీడీపీ డిజిటల్ విభాగం ప్రయత్నిస్తోంది. గతంలోనూ ఓ సారి ఈ అకౌంట్ హ్యాక్‌కు గురైన విషయం తెలిసిందే.

6, 7 తేదీల్లో హెచ్ఆర్‌సీ దసరా వెకేషన్ కోర్టు

కర్నూలు(సెంట్రల్) : స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్(హెచ్ఆర్‌సీ) దసరా సెలవుల నేపథ్యంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో వెకేషన్ కోర్టును నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సెలవుల్లోనూ సింగిల్ బెంచ్ కోర్టును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ రెండు తేదీల్లో జ్యూడీషియల్ సభ్యుడు దండే సుబ్రమణ్యం అందుబాటులో ఉండి ఫిర్యాదుల స్వీకరణ, కేసుల విచారణ చేపడతారని తెలిపారు.

గ్రానైట్ గనుల లీజులకు ఈ వేలం కరెక్టే

రాష్ట్ర ప్రభుత్వ నూతన మైనింగ్ విధానానికి హైకోర్టు సమర్థన

- కొత్త వేలం నిబంధనలు కేంద్ర గ్రానైట్ నిబంధనలకు విరుద్ధం కాదు
- వేలం ద్వారా లీజుల మంజూరు పారదర్శకంగా ఉంటుంది
- ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుంది
- ఈ విషయాన్ని సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది
- న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు తీర్పు
- ఫెడరేషన్ ఆఫ్ మైనర్ మినరల్స్ ఇండస్ట్రీ అభ్యర్థన తిరస్కృతి



సాక్షి, అమరావతి : రాష్ట్రంలో చిన్న తరహా ఖనిజాల తవ్వకాల లీజులను వేలం ద్వారా మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త మైనింగ్ విధానాన్ని హైకోర్టు సమర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్ట సవరణలను గ్రానైట్ ఖనిజానికి వర్తింపజేయకుండా ప్రభుత్వాన్ని నియంత్రించి, గ్రానైట్ గనులకు వేలం నిర్వహించకుండా ఆదేశాలివ్వాలన్న ఫెడరేషన్ ఆఫ్ మైనర్ మినరల్స్ ఇండస్ట్రీ అభ్యర్థనను తోసిపుచ్చింది. వేలం ద్వారా లీజులు మంజూరు చేయడం వల్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా ఉంటుందని, ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుందన్న సుప్రీం కోర్టు తీర్పును హైకోర్టు గుర్తు చేసింది. కేంద్రం తీసుకొచ్చిన గ్రానైట్ నిబంధనలు, రాష్ట్రం కొత్తగా తీసుకొచ్చిన చిన్న తరహా ఖనిజాల వేలం నిబంధనలు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయన్న ఫెడరేషన్ వాదనను హైకోర్టు తిరస్కరించింది. 'మైనింగ్ లీజు ఎలా ఇవ్వాలన్న విషయాన్ని గ్రానైట్ నిబంధనలు చెప్పడంలేదు. మొదట వచ్చిన వారికి మొదట అన్న సూత్రం ప్రకారం లీజు మంజూరు గురించి ఏపీ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్ చెబుతున్నాయి. ఈ నిబంధనల ప్రకారమే గ్రానైట్ లీజు మంజూరు చేస్తూ వచ్చారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వేలం ద్వారా చిన్న తరహా ఖనిజాల లీజు మంజూరు నిబంధనలు కేంద్రం గ్రానైట్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని చెప్పడానికి వీల్లేదు' అని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు తీర్పు వెలువరించారు. వేలం ద్వారా మైనింగ్ లీజులు కేటాయించేలా ప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనలను ఫెడరేషన్ ఆఫ్ మైనర్ మినరల్స్ ఇండస్ట్రీ, సాయి దుర్గా మినరల్స్ హైకోర్టులో సవాలు చేశాయి. గ్రానైట్ లీజుకు కొత్త వేలం నిబంధనలు వర్తించవని, అందువల్ల వేలం వేయకుండా ప్రభుత్వాన్ని నియంత్రించాలని కోరాయి. దీనిపై వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావు తీర్పునిచ్చారు. 'ఏపీ మైనర్ మినరల్స్ కన్సెషన్ రూల్స్ 2022 అమల్లోకి రావడానికి ముందు మైనింగ్ లీజు కోసం పెట్టుకున్న దరఖాస్తులన్నీ చెల్లుబాటు కావన్న కొత్త వేలం నిబంధనల్లోని రూల్ 12(5)(డీ)పై పిటిషనర్లు అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ నిబంధన కేంద్రం తీసుకొచ్చిన గ్రానైట్ రూల్స్‌కు విరుద్ధమని చెబుతున్నారు. ఈ వాదన సరికాదు. కొత్త వేలం నిబంధనలు కేంద్ర ప్రభుత్వ గ్రానైట్ రూల్స్‌కు ఎంతమాత్రం విరుద్ధం కాదు. దరఖాస్తులను ఈ విధంగా చెల్లుబాటు కావని చెప్పే నిబంధన ఏదీ కేంద్ర గ్రానైట్ రూల్స్‌లో లేదు. రాష్ట్ర ప్రభుత్వ కొత్త వేలం నిబంధనల్లోని రూల్ 12(5)(హెచ్)(9)(ఐ) ప్రకారం గ్రానైట్ క్వారీ లీజు గడువు గరిష్ఠంగా 20 ఏళ్లు. అదే కేంద్ర గ్రానైట్ నిబంధనల్లోని రూల్ 6 ప్రకారం లీజు గడువు 30 ఏళ్లు. అంతేకాక గ్రానైట్ రూల్స్‌లో రెన్యువల్‌కు అవకాశం ఉంది. ఆ అవకాశం కొత్త వేలం నిబంధనల్లో లేదు. ఒకే అంశానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు ఉన్నప్పుడు అందులో కేంద్ర ప్రభుత్వ నిబంధనలే చెల్లుబాటు అవుతాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రూల్ 12(5)(హెచ్)(9)(ఐ) గ్రానైట్ క్వారీ లీజుకు వర్తించదు. గ్రానైట్ రూల్స్ ప్రకారం లీజు మంజూరు ప్రాంతంలో గ్రానైట్ ఉన్నట్లు ప్రభుత్వం తగిన ఆధారాలు చూపాలి. ఈ నిబంధన కొత్త వేలం నిబంధనల్లో లేదు. ఈ విషయంలో ప్రభుత్వం గ్రానైట్ రూల్స్‌ను ఉల్లంఘిస్తే బాధిత వ్యక్తులు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు' అని జస్టిస్ రఘునందన్‌రావు తన తీర్పులో పేర్కొన్నారు.

ఇక చకచకా లీజులు

గ్రానైట్ ఈ-వేలానికి హైకోర్టు సమర్థనతో 500కి పైగా గ్రానైట్ లీజులిచ్చే అవకాశం

- అన్ని ఖనిజాలు కలిపి 1,000 క్వారీలకు అనుమతులు
- కొత్త విధానం ద్వారా ఎవరైనా లీజులు పొందే అవకాశం
- అక్రమాలకు, ఆలస్యానికి తావు లేకుండా నిబంధనలు
- ప్రభుత్వ ఆదాయం రూ.500 కోట్లు పెరుగుతుందని అంచనా



సాక్షి, అమరావతి : గ్రానైట్ లీజుల ఈ-వేలానికి అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 500కిపైగా గ్రానైట్ గనులకు ఈ-వేలం నిర్వహించనుంది. మైనింగ్ నిబంధనలు సరళతరం చేస్తూ ప్రభుత్వం ఇటీవల కొత్తగా పారదర్శక విధానాన్ని తీసుకువచ్చింది. ఎలక్ట్రానిక్ వేలం (ఈ-ఆక్షన్) ద్వారా రాష్ట్రంలోని ఖనిజ వనరుల మైనింగ్ కోసం ఉత్సాహం ఉన్న ఎవరైనా లీజులు పొందే అవకాశం కల్పించింది. నూతన విధానం ద్వారా తొలి దశలో 234 ఖనిజాల లీజుకు గనుల శాఖ ప్రభుత్వం ఇంతకు ముందే జిల్లాలవారీగా టెండర్లు పిలిచింది. అందులో 169 కలర్ గ్రానైట్‌వే. కానీ ఈ-వేలం నిర్వహించవద్దని గ్రానైట్ అసోసియేషన్ హై కోర్టుకు వెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వ విధానం సరైనదేనని హైకోర్టు తీర్పు చెప్పింది. దీంతో గ్రానైట్ లీజుల వేలానికి అధికారులు సిద్ధమవుతున్నారు. తొలి దశలో 200 గ్రానైట్ గనుల లీజుకు ఈ-వేలం నిర్వహించనున్నారు. 6 నెలల్లో వివిధ రకాల ఖనిజాలకు చెందిన వెయ్యి క్వారీల లీజులకు ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిలో గ్రానైట్‌వే సగం ఉన్నాయి. ఈ వెయ్యి లీజుల ద్వారా ప్రభుత్వ ఆదాయం రూ.500 కోట్ల మేర పెరిగే అవకాశం ఉందని గనుల శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి తెలిపారు.

గుత్తాధిపత్యానికి చెక్

గతంలో మైనింగ్ రంగంలో గుత్తాధిపత్యం ఉండేది. పలుకుబడి కలిగిన వ్యక్తులే క్వారీలను శాసించేవారు. కొత్తవారికి అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. 55 ఏళ్ల క్రితం రూపొందించిన ఈ విధానంలో ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి లీజులు కేటాయించేవారు. పైగా, లీజుకు తీసుకున్నప్పటికీ, వాటికి అనుమతులు తీసుకొనేవారు కాదు. లీజు దరఖాస్తుల నుంచి క్వారీయింగ్ ప్రారంభం వరకు అనేక అవకతవకలు జరిగేవి. పదేళ్లు, ఇరవై ఏళ్లకు కూడా తవ్వకాలు మొదలయ్యేవి కావు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడేది. గతంలో ఖనిజ వనరులను గుర్తించడం, వాటికి ఎన్‌వోసీల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం, తర్వాత లీజులు తెచ్చుకోవడం ఒక ప్రహసనంలా ఉండేది. అనుమతులకూ పారదర్శక విధానం లేకపోవడంతో ఇబ్బందులు నెలకొనేవి. వైఎస్ జగన్ ప్రభుత్వం ఇప్పుడు ఎటువంటి అక్రమాలకు, ఆలస్యానికి తావు లేకుండా కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ముందుగా వచ్చిన వారికే లీజుల విధానాన్ని రద్దు చేసింది. రాష్ట్రంలో ఖనిజ వనరులను గనుల శాఖ ద్వారా గుర్తించి, వాటిలో క్వారీయింగ్ చేసే ఉత్సాహం ఉన్న వారిని ప్రోత్సహించేందుకు ఈ-వేలం విధానాన్ని తెచ్చింది. దీనివల్ల ఎవరైనా సులువుగా ఈ రంగంలోకి ప్రవేశించవచ్చు. ఇప్పటికే గనుల లీజు పొంది క్వారీయింగ్ చేస్తున్న వారు, పట్టా భూముల్లో క్వారీయింగ్ చేస్తున్న వారు, అటవీ భూముల్లో లీజు పొందిన వారి ప్రయోజనాలను కూడా కాపాడుతూ కొత్త విధానాన్ని తెచ్చింది. ప్రస్తుతం క్వారీయింగ్ చేస్తున్న వారికి వచ్చే ఏడాది వరకు కొనసాగే అవకాశం కల్పించింది. లీజు గడువు ముగిసిన తరువాత ఆ ప్రాంతాల్లో రెవెన్యూ భూముల్లో ఖనిజాలకు వేలంలో ఎంత విలువ నిర్ధారణ అవుతుందో దానిని చెల్లిస్తే, వారికే లీజు అనుమతులు ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది.

సీఎం సతీమణిపై తప్పుడు ప్రచారం ఐటీడీపీ పనే

సూత్రధారి చింతకాయల విజయ్‌కు సీఐడీ నోటీసు

సాక్షి, అమరావతి/బంజారాహిల్స్ (హైదరాబాద్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిపై సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారం వెనుక పాత్రధారులు, సూత్రధారులను సీఐడీ గుర్తించింది. 'భారతీపే' అంటూ ఒక తప్పుడు వార్తను సృష్టించి సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ చేస్తున్నది ఐటీడీపీ పనేనని సీఐడీ ప్రాథమిక విచారణలో నిర్ధారించింది. చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ఐటీడీపీ నిర్వహిస్తున్నట్టు విచారణలో తేలింది. దీంతో క్రైం నెంబర్ 14/2022 ఐపీసీ సెక్షన్ 419, 469, 153-ఎ, 505(2), 120-బి రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్-2000 సెక్షన్ 66(సి) ప్రకారం సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో దర్యాప్తునకు సహకరించాలంటూ చింతకాయల విజయ్‌కు సీఐడీ అధికారులు సెక్షన్ 41-ఎ నోటీసు ఇచ్చారు. హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నెం. 3లోని ట్రెండ్‌సెట్ అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న ఆయన నివాసంలో శనివారం ఉదయం సీఐడీ అధికారులు నోటీసును అందజేశారు. విజయ్ టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడు.

నా మీద 14 కేసులు పెట్టి ఏం పీకారు : అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం: నా మీద 14 కేసులు పెట్టి ఏం పీకారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. తన కుమారుడు విజయ్ ఇంటికి సీఐడీ అధికారులు మఫ్టీలో వెళ్లి దౌర్జన్యం చేయటం సరికాదని శనివారం విడుదల చేసిన ఒక వీడియోలో చెప్పారు. ఆ వీడియోలో ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. సీఎం ఆలోచన మారాలన్నారు. ఏదో ఒక కేసు పెట్టి తమను జైల్లో పెట్టాలని ఈ ప్రభుత్వం చూస్తోందని అన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు 11వ పీఆర్సీ అమలుపై హర్షం

- మాట నిలబెట్టుకున్న సీఎం జగన్
- థాంక్యూ సీఎం సార్ అంటూ.. జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు

సాక్షి, అమరావతి: పీటీడీ(ఆర్టీసీ) ఉద్యోగులకు 11వ పీఆర్సీ అమలుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలివ్వడంపై పలు ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మాట నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం థాంక్యూ సీఎం సార్.. అంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు డీఎస్పీ రావు, ముఖ్య ఉపాధ్యక్షుడు నాయుడు, ప్రధాన కార్యదర్శి అబ్రహాంలు ప్రసంగించారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని గుర్తు చేశారు. 52,000 మంది ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మారుస్తూ 2020 జనవరి 1న నూతన సంవత్సర కానుక ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేర్చి పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతన స్కేల్స్ ద్వారా పీఆర్సీని అమలు చేస్తూ ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం జగన్‌కు ఆర్టీసీ ఉద్యోగులంతా రుణపడి ఉంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనిట్లలోనూ 'థాంక్యూ సీఎం సార్' అంటూ కృతజ్ఞత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకాలు నిర్వహించారు.

ఏపీ పీటీడీ ఈయూ హర్షం

ఆర్టీసీ ఉద్యోగులకు 11వ పీఆర్సీ అమలుకు సీఎం వైఎస్ జగన్ ఆదేశాలివ్వడంపై ఏపీ పీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వైవీరావు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ సుబ్రమణ్యంరాజు, ఉప ప్రధాన కార్యదర్శులు జీవీ నరసయ్య, ఆవుల ప్రభాకర్‌లు శనివారం ప్రకటనలు విడుదల చేశారు. సీఎం జగన్ ఆదేశాలతో దసరా పండగకు ముందే ఆర్టీసీ ఉద్యోగులకు పండుగొచ్చిందంటూ హర్షం వ్యక్తం చేశారు.

సీఎం జగన్ 'కారుణ్యం'

ప్రొబేషన్‌కు ముందు చనిపోయిన సచివాలయాల ఉద్యోగుల కుటుంబాలకూ కారుణ్య నియామకం

- ఫైలుపై సంతకం చేసిన ముఖ్యమంత్రి
- కరోనా సమయంలో చేసిన సేవలకు గుర్తింపు
- సర్వీస్ నిబంధనలను సడలించి, ఆ కుటుంబాలకు మేలు
- కృతజ్ఞతలు తెలిపిన సచివాలయాల ఉద్యోగుల సంఘం

సాక్షి, అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ఉదార నిర్ణయం తీసుకున్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులలో ఎవరైనా ప్రొబేషన్ ఖరారుకు ముందే చనిపోయి ఉంటే, వారి కుటుంబీకులకు కారుణ్య నియామకాల్లో అవకాశం కల్పించేందుకు ఆమోద ముద్ర వేశారు. సర్వీస్ నిబంధనల ప్రకారం ప్రొబేషన్ ఖరారుకు ముందు చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల్లో అవకాశం ఉండదు. అయితే 2019 అక్టోబరులో కొత్తగా ఉద్యోగాల్లో చేరిన గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిలో దాదాపు 200 మంది చనిపోయారు. అందులో అత్యధికులు కరోనా సమయంలో మరణించారు. కరోనా సమయంలో వలంటీర్లతో పాటు సచివాలయాల ఉద్యోగుల ప్రత్యేక సేవలకు గుర్తింపుగా ప్రత్యేక పరిస్థితుల్లో మృతుల కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాల్లో వీలు కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకొన్నారు. దానికి సంబంధించిన ఫైలుపై సంతకం చేశారు.

గొప్ప మనస్సు ఉన్న సీఎం..

సర్వీస్ నిబంధనలను సడలించి ప్రొబేషన్ ఖరారుకు ముందు చనిపోయిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల్లో అవకాశం కల్పించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గొప్ప మనస్సుకు అద్దం పడుతుందని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఒక ప్రకటనలో కొనియాడింది. మానవతా దృక్పథంతో ఆలోచించి చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్‌కు సచివాలయాల ఉద్యోగులందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు గౌరవాధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి, అధ్యక్షుడు భీంరెడ్డి అంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు విప్పర్తి నిఖిల్ కృష్ణ, భార్గవ్ తేజ్, ఉపాధ్యక్షుడు బీఆర్ఆర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అధికారులకు పెనాల్టీ విధించే అధికారం లేదు

- గనుల శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులు రద్దు
- పెనాల్టీ, శిక్షలు కోర్టు పరిధిలోకి వస్తాయని హైకోర్టు తీర్పు

సాక్షి, అమరావతి : మైన్స్ అండ్ మినరల్ (డెవలప్‌మెంట్, రెగ్యులేషన్) చట్టం (ఎంఎండీఆర్), ఏపీ మైనర్ మినరల్స్ కన్సెషన్ రూల్స్ ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడిన కంపెనీలకు పెనాల్టీ విధించే అధికారం, శిక్షార్హులని తేల్చే అధికారం గనుల శాఖ లేదా ఏ ఇతర ప్రభుత్వ శాఖ అధికారికి లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఉల్లంఘనలు, పెనాల్టీ విధింపు తదితర అంశాలు తగిన న్యాయ పరిధి కలిగిన కోర్టు పరిధిలోకి వస్తాయని తేల్చి చెప్పింది. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారన్న కారణంతో పెనాల్టీ చెల్లించాలంటూ పలు కంపెనీలకు గనుల శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులను రద్దు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు తీర్పు ఇచ్చారు. 'ఎంఎండీఆర్ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ఖనిజ తవ్వకం, రవాణా చేపట్టాలి. ఇందులో ఉల్లంఘనలు జరిగితే అందుకు బాధ్యులపై సెక్షన్ 21(1), (2) ప్రకారం పెనాల్టీలు, జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు. అలాగే 21(4), (4ఏ) ప్రకారం జప్తు కూడా చేయవచ్చు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇవన్నీ క్రిమినల్‌లా పరిధిలోకి వస్తాయి. అందువల్ల ఉల్లంఘనలకు పాల్పడిన వారు నేరానికి పాల్పడ్డారా లేదా అన్నది తేల్చాల్సింది కోర్టులే.' అని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. ఉల్లంఘనలకు పాల్పడినందుకు పెనాల్టీ చెల్లించాలంటూ అధికారులు జారీ చేసిన నోటీసులపై ఆ కంపెనీలు వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలను విచారించిన న్యాయమూర్తి వాటన్నిటిపై ఉమ్మడి తీర్పు వెలువరించారు.

గడప గడపకూ వెళ్లే ధైర్యం ఉందా?

- చంద్రబాబు, టీడీపీ నేతలను నిలదీసిన జల వనరుల శాఖ మంత్రి అంబటి
- సీఎం వైఎస్ జగన్ కంటే మంచి పథకాలు అమలు చేశామని చెప్పగలరా?
- టీడీపీ వాగ్దానాల అమలుపై కథనాలు రాసే దమ్ము ఎల్లో మీడియాకు ఉందా?
- అది ఒళ్లు బలిసిన, కొవ్వెక్కిన కోటీశ్వరుల పాదయాత్ర
- చంద్రబాబు పని అయిపోయింది.. కుప్పంలో కూడా గెలవలేదు
- 175కు 175 గెలవబోతున్నామని సీఎం చెబితే ఎమ్మెల్యేలను అవమానించినట్టా రామోజీ?



సాక్షి, అమరావతి : 'రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాల కంటే గొప్ప పథకాలు అమలు చేశామని ఇంటింటికీ వెళ్లి చెప్పే ధైర్యం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ఆ పార్టీ నేతలకు ఉందా? 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు చేసిన 600కు పైగా వాగ్దానాల అమలుపై ఈనాడు, ఆంధ్రజ్యోతిలో రాసే దమ్ముందా?' అని జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని రీతిలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసి.. డీబీటీ రూపంలో రూ.1.71 లక్షల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి.. గడప గడపకూ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోను చూపించి మరీ హామీలను అమలు చేశామని ప్రజలకు చెబుతున్న ఏకైక ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. అందుకే గడప గడపకూ వెళ్తున్న ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేశారు. మంత్రి అంబటి ఇంకా ఏమన్నారంటే..

పోలవరంపై ఎలాంటి పేచీలు లేవు..

- కేంద్ర జల వనరుల శాఖ, సీడబ్ల్యూసీ అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించాకే 2009-11లోనే అన్ని అనుమతులు ఇవ్వడంతో పోలవరం పనులు జరుగుతున్నాయి. పోలవరం ముంపు వల్ల తమకు నష్టం అంటూ చత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలు కొన్ని అనుమానాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాయి. ఆ అనుమానాలను నివృత్తి చేయడం కోసం సుప్రీంకోర్టు ఆదేశాల కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
- ఉమ్మడి సర్వే చేయాల్సిన అవసరం లేదని, భద్రాచలానికి అసలు ముప్పేలేదని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఎల్లో మీడియా ఈ విషయం గురించి మాత్రం రాయలేదు. 'ఉమ్మడి సర్వేకు పట్టు.. పోలవరంపై కేంద్రాన్ని కోరిన పొరుగు రాష్ట్రాలు' రాశారు. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ అయితే 'పోలవరంపై పేచీలు' అని రాశారు. ఎందుకు పేచీలు, ఎవరికి పేచీలు? పక్క రాష్ట్రాలకు మద్దతు పలికేలా ఎల్లో మీడియా రాతలు రాయడం దురదృష్టకరం.
- ఆంధ్రప్రదేశ్ శ్రీలంకలా అయిపోవాలన్నది ఎల్లో మీడియా కోరిక. కానీ వారి బినామీల భూముల్లో పెట్టిన అమరావతి రాజధాని మాత్రం దేదీప్యమానంగా వెలిగిపోవాలని రాస్తారు. మా ప్రభుత్వం విధానం వికేంద్రీకరణే అని ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పాం. ఇందులో భాగంగా మూడు రాజధానులను నిర్ణయించాం. అలా ఉండటానికి వీల్లేదని మా ఊర్లోనే రాజధాని ఉండాలంటూ పాదయాత్రలు చేస్తున్నారు. అది రైతుల పాదయాత్ర కాదు.. ఒళ్లు బలిసిన వాళ్ల పాదయాత్ర. మళ్లీ మళ్లీ మాట్లాడితే.. ఇది కొవ్వెక్కిన కోటీశ్వరుల పాదయాత్ర అని కూడా చెబుతున్నా.
- ఈ పాదయాత్రకు వ్యతిరేకంగా, మూడు ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల వారు, గుండె రగిలి పోయేవాళ్లు, కడుపు మండేవాళ్లు పాదయాత్రలు ప్రారంభిస్తే దానికి బాధ్యత వహించాల్సింది చంద్రబాబే. అతడు కుప్పంలో కూడా గెలవడు.

- తెలంగాణ గురించి ఆ రాష్ట్ర మంత్రి హరీష్‌రావు గొప్పలు చెప్పుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. మా రాష్ట్రంతో, మమ్మల్ని పోల్చాల్సిన అవసరం లేదు. మీ రాష్ట్రంలో మీరు బలహీన పడిపోతున్నారని..మమ్మల్ని వేలుపెట్టి చూపిస్తే మీరు బలపడతారని అనుకుంటున్నారా?
- నేను అసెంబ్లీకి ఎప్పుడు రావాలో, ఎప్పుడు గెలవాలో బుచ్చయ్య చౌదరో, చంద్రబాబో నిర్ణయిస్తారా? వాళ్ల దయాదాక్షిణ్యాలతో నేను గెలవలేదు. రెండు సార్లు వద్దనుకునే పోటీకి దూరం.

ఆ అర్హత హరీష్‌కు లేదు..

- రాష్ట్రంలోని 87 శాతం మంది ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. దాంతో 2019 తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లో 90శాతానికి పైగా ప్రజా ప్రతినిధులుగా వైఎస్సార్‌సీపీ వారే గెలుపొందారు.
- పూర్తి అంకిత భావంతో, చిత్తశుద్ధితో 'గడప గడపకూ..' చేయడం ద్వారా 175కు 175 శాసనసభ స్థానాల్లోనూ క్లీన్ స్వీప్ చేస్తామని సీఎం వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేస్తే.. ఎమ్మెల్యేలను అవమానించినట్లా? వారసులు రాకూడదని సీఎం వార్నింగ్ ఇచ్చారంటూ.. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు దుష్ప్రచారం చేస్తుండటం దారుణం. ప్రజలు ఆమోదిస్తేనే ఎవరైనా రాజకీయాల్లో రాణిస్తారు. లేదంటే లోకేష్‌లా దొడ్డిదోవ ఎంచుకోవాలి రామోజీ!

ఉత్తరాంధ్రులకు అచ్చెన్న వెన్నుపోటు

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి: దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు వేసిన ఓట్లతో రాజకీయంగా అభివృద్ధి చెందిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. ఇప్పుడు అదే ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. అమరావతి ప్రాంతంలో చంద్రబాబు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రచారకర్తగా పనిచేస్తున్నారని అన్నారు. ఆయన శనివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో మద్రాసు, హైదరాబాద్ ప్రాంతాల్లో ఒకే రాజధాని ఉండటం వల్ల తీవ్రంగా నష్టపోయామన్నారు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా సీఎం వైఎస్ జగన్ ఉన్నత ఆశయంతో శ్రీకృష్ణ కమిటీ చెప్పిన ప్రకారం పాలన వికేంద్రీకరణకు ప్రణాళిక రూపొందించారని చెప్పారు. అమరావతిలో శాసన రాజధాని ఉంటుందనే విషయాన్ని అందరూ గమనించాలన్నారు. టీడీపీ హయాంలో రాజధాని పేరుతో రైతులను నిలువునా మోసం చేశారన్నారు.

ఎట్టకేలకు 84 మంది ఏపీ ఉద్యోగులకు జీతాలు

- తెలంగాణ ట్రాన్స్‌కో నిర్ణయం
- వ్యతిరేకించిన ఇంజనీర్ల అసోసియేషన్

సాక్షి, హైదరాబాద్‌: విద్యుత్‌ ఉద్యోగుల విభజన వివాదంపై సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో సుదీర్ఘకాలంగా జీతభత్యాలు లేక ఇబ్బంది పడుతున్న 84 మంది ఏపీ ఉద్యోగులకు సెప్టెంబర్‌ నెల నుంచి జీతాలు చెల్లించాలని తెలంగాణ ట్రాన్స్‌కో నిర్ణయించింది. ఈ మేరకు ట్రాన్స్‌కో సీఎండీ డి.ప్రభాకర్‌రావు గత నెల 26న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉద్యోగులకు జీతభత్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కోతో పాటు జెన్‌కో, టీఎస్‌ఎస్పీడీసీఎల్‌, టీఎస్‌ఎన్పీడీసీఎల్‌ సంస్థలను సూచించారు. తెలంగాణ విద్యుత్‌ సంస్థలు రిలీవ్‌ చేయగా, ఏపీ విద్యుత్‌ సంస్థలు కూడా చేర్చుకోకపోవడంతో ఈ 84 మంది ఉద్యోగులు గత కొంతకాలంగా ఎటూ కాకుండా ఉండిపోయారు. సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి జీతాల చెల్లింపుపై భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని ట్రాన్స్‌కో సీఎండీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వ్యతిరేకించిన ఇంజనీర్ల అసోసియేషన్‌..

సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, 84 మంది ఏపీ విద్యుత్‌ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని తెలంగాణ ట్రాన్స్‌కో తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్‌ అసోసియేషన్‌ తీవ్రంగా వ్యతిరేకించింది. తక్షణమే ఈ నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని యూనియన్‌ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది.

వికేంద్రీకరణకే జై

మూడు రాజధానులతోనే రాష్ట్ర భవిష్యత్‌

- విద్యార్థులు, యువత ముందుకు రావాలి
- మూడు రాజధానులతోనే అభివృద్ధిలో సమతుల్యత
- కాకినాడ, ఎచ్చెర్ల సమావేశాల్లో మేధావుల ఉద్ఘాటన



రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో వక్తలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ/ఎచ్చెర్ల క్యాంపస్‌: రాష్ట్ర భవిష్యత్తు బంగారు బాట పట్టాలంటే మూడు రాజధానులతో కూడిన వికేంద్రీకరణతోనే సాధ్యమవుతుందని పలువురు మేధావులు జైకొట్టారు. స్వాతంత్ర్యానంతరం నాలుగుసార్లు రాజధాని మార్పుతో జరిగిన నష్టాన్ని గుర్తించి యువత పరిపాలనా వికేంద్రీకరణ కోసం ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అధికారం అంతా ఒకేచోట కేంద్రీకృతం కాకుండా ప్రభుత్వ మూడు రాజధానుల ప్రతిపాదనకు సంఘటితంగా మద్దతు తెలపాలని వక్తలంతా అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఉద్యమ స్ఫూర్తితో యువత, విద్యావంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వికేంద్రీకరణపై కాకినాడలో శనివారం నిర్వహించిన రౌండ్‌ టేబుల్‌ సమావేశానికి ఐఎంఏ, ప్రొఫెసర్లు, వైద్యులు, రిటైర్డ్‌ ఉద్యోగులు, విద్యార్థి, వ్యాపార, వాణిజ్య, జర్నలిస్టు, రవాణా, ప్రజా సంఘాలు, వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజాప్రతినిధులతోపాటు 52 అసోసియేషన్ల నుంచి పెద్దఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాజనీతి శాస్త్రజ్ఞుడు ప్రొ. చంద్రశేఖర్‌ మాట్లాడుతూ.. అభివృద్ధిని కాంక్షించే ప్రపంచమంతా వికేంద్రీకరణ వైపు అడుగులేస్తున్న వైపే మనం కూడా అడుగులు వేయాలన్నారు. చాలా దేశాల్లో పరిపాలన అంతా ఒకేచోట కేంద్రీకృతం కాకుండా ఉండటాన్ని మనం ఆకళింపు చేసుకోవాలన్నారు. ఇంజనీర్స్‌ అసోసియేషన్‌ ప్రతినిధి బాదం సుందరరావు మాట్లాడుతూ.. వికేంద్రీకరణతో అధికారులు అటూఇటూ తిరగాల్సి రావడంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనేది ఒట్టి మాటన్నారు. తానే రాజు.. తానెక్కడ ఉంటే అక్కడే రాజధాని ఉండాలనుకోవడం సరికాదని ప్రముఖ విద్యావేత్త డాక్టర్‌ చిరంజీవినీ కుమారి అభిప్రాయపడ్డారు. వికేంద్రీకరణతోనే అభివృద్ధిలో సమతుల్యత సాధ్యమవుతుందన్నారు.

బాబు ఒక్కటైనా శాశ్వత కట్టడం కట్టారా?

కాకినాడ బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఏలూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. చంద్రబాబు ఒక్కటైనా శాశ్వత భవనం నిర్మించారా అని ప్రశ్నించారు. 23 గ్రామాల ప్రజలు అమరావతే రాజధాని అంటూ పాదయాత్ర చేసి.. మిగిలిన రాష్ట్రమంతా కలిసి వికేంద్రీకరణ కోసం పాదయాత్ర చేస్తే ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్నారు. ఇండియన్‌ మెడికల్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు చిట్లా కిరణ్‌, వాడ్రేవు రవి, ఎస్‌సీహెచ్‌ఎస్‌ రామకృష్ణ, ఈషా ఫౌండేషన్‌ కృష్ణప్రియ మాట్లాడుతూ.. వ్యవస్థలు కేంద్రీకృతమైతే జరిగే నష్టాన్ని గుర్తించి సీఎం వైఎస్‌ జగన్‌ ముందుచూపుతో ప్రతిపాదిస్తున్న వికేంద్రీకరణకే ఓటేయాలన్నారు. ఇక వికేంద్రీకరణ కోసం మేధావులు మౌనం వీడి ప్రజల తరఫున గళం వినిపించాలని యునైటెడ్‌ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్‌ అధ్యక్షుడు బయ్యా రాజేంద్రకుమార్‌, మైనార్టీ ప్రతినిధి సయ్యద్‌ సాలార్‌ పిలుపునిచ్చారు.

టీడీపీ, ఎల్లో మీడియా కుట్ర

మంత్రులు బొత్స సత్యనారాయణ, చెల్లుబోయిన వేణు, దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందకూడదని చంద్రబాబు, ఎల్లోమీడియా కుట్ర పన్నుతున్నాయన్నారు. మేధావులంతా కలిసి ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. చంద్రబాబు చెప్పినట్టు రూ.5 లక్షల కోట్లు ఖర్చుచేసినా అమరావతి నిర్మాణం సాధ్యం కాదన్నారు. ఇక ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌, వంగా గీత స్పందిస్తూ.. భవిష్యత్తులో రాష్ట్రం ఐక్యంగా ఉండాలంటే వికేంద్రీకరణ అనివార్యమన్నారు. సీఎం తలపెట్టిన మూడు రాజధానుల కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని మాజీమంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్యేలు జ్యోతుల చంటిబాబు అన్నారు. మంత్రి తానేటి వనిత, ఎంపీ భరత్‌రామ్‌, ఎమ్మెల్యే పెండెం దొరబాబు, హౌసింగ్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ దవులూరి దొరబాబు, షర్మిలా రెడ్డి వివిధ రంగాల ప్రతినిధులూ పాల్గొన్నారు.

వికేంద్రీకరణతోనే ఉత్తరాంధ్ర ప్రగతి

మరోవైపు.. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విశ్వవిద్యాలయంలో జరిగిన చర్చావేదికలో కూడా 26 జిల్లాలూ సమాన ప్రగతి సాధించాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ తప్పనిసరని ఉత్తరాంధ్ర మేధావుల ఫోరం అభిప్రాయపడింది. వికేంద్రీకరణ జరగకపోతే భవిష్యత్తులో కళింగాంధ్ర, సీమాంధ్ర ఉద్యమాలు తప్పవని వక్తలు హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం దూరదృష్టితో, మేధావుల సూచనలతో మూడు రాజధానుల నిర్ణయానికి వచ్చిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొ.బిడ్డిక అడ్డయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలూ సమాన అభివృద్ధి సాధించాలన్నారు. ఏయూ విశ్రాంత ప్రొఫెసర్‌ కె. తిమ్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్‌ ఆలోచనలకు అందరి మద్దతు అవసరమన్నారు. ఇక ఉత్తరాంధ్ర వెనుకబాటుకు శాశ్వత పరిష్కారం విశాఖపట్నం పరిపాలనా రాజధానేనని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం సభ్యుడు అట్టాడ అప్పలనాయుడు, న్యాయవాది బైరి దామోదరరావు అభిప్రాయపడ్డారు. ప్రజల మనోభావాలను గౌరవించి మూడు రాజధానులకు మద్దతివ్వాలని ఏయూ విశ్రాంత ప్రొఫెసర్‌ కెంబూరు చంద్రమౌళి, సీనియర్‌ జర్నలిస్టు నల్లి ధర్మారావు అన్నారు. అమరావతి రాజధానిగా ఉండాలని అరసవల్లికి రావటం నిజంగా హాస్యాస్పదమని.. ఉద్యమాలకు పుట్టినిల్లు శ్రీకాకుళం జిల్లా అని.. వీర గున్నమ్మ స్ఫూర్తితో జిల్లాలో ఉద్యమం సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా హాజరై మాట్లాడారు.

రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌ పురస్కారాలు



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు సురేష్‌ తదితరులు

సాక్షి, అమరావతి/ న్యూఢిల్లీ: రాష్ట్రంలోని పలు నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో అనుసరిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలకు స్వచ్ఛ భారత్‌ మిషన్‌ (అర్బన్‌) జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పలు అవార్డులు సొంతమయ్యాయి. పలు యూఎల్బీలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. ప్రజాభిప్రాయమే ప్రాతిపదికగా ఈ ఏడాది మూడు దశల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌ సర్వే నిర్వహించి, అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో రాష్ట్రానికి చెందిన పలు పట్టణాలు, నగరాలు ఉత్తమ ఫలితాలను సాధించి అవార్డులను సొంతం చేసుకున్నాయి. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్‌–2022 వేడుకలో రాష్ట్రానికి పలు అవార్డులు ప్రదానం చేశారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ పారిశుధ్య కార్మిక విధానాలు పాటిస్తున్నందుకు తిరుపతి మునిసిపల్‌ కార్పొరేషన్‌కు 'సఫాయిమిత్ర సురక్షా సెహెర్‌' అవార్డు దక్కింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి హర్‌దీప్‌ సింగ్‌ చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌, మున్సిపల్‌ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మిలు ఈ అవార్డులను అందుకున్నారు.

జాతీయ టాప్‌–10లో మూడు యూఎల్బీలు

- స్వచ్ఛ సర్వేక్షణ్‌–2022లో ఆంధ్రప్రదేశ్‌ జాతీయ స్థాయిలో ఏడో స్థానంలో నిలవగా, లక్ష కంటే ఎక్కువ జనాభా గల నగరాల్లో గ్రేటర్‌ విశాఖ మునిసిపల్‌ కార్పొరేషన్‌ (జీవీఎంసీ), విజయవాడ, తిరుపతి మున్సిపల్‌ కార్పొరేషన్లు టాప్‌–10 కేటగిరీలో స్థానం సంపాదించాయి. వీటితో పాటు కర్నూలు, నెల్లూరు, కడప, రాజమహేంద్రవరం యూఎల్బీలు (అర్బన్‌ లోకల్‌ బాడీస్‌) కూడా టాప్‌–100 కేటగిరీలో నిలిచాయి.
- సౌత్‌ జోన్‌లో 50 వేల నుంచి లక్ష జనాభా కేటగిరీలో టాప్‌–100 యూఎల్బీల్లో రాష్ట్రంలోని 21 నగరాలు నిలిచాయి. ఇందులో పుంగనూరు మున్సిపాలిటీ 3వ ర్యాంకు, పులివెందుల 9వ ర్యాంకు సాధించాయి.
- 25 – 50 వేల జనాభా విభాగంలో 8 యూఎల్బీలు టాప్‌ 100 ర్యాంకింగ్‌లో నిలిచాయి. విజయవాడ మునిసిపల్‌ కార్పొరేషన్‌ 'స్వచ్ఛ రాష్ట్ర రాజధాని నగరం'గా నిలవగా, 10–40 లక్షల జనాభా కేటగిరీలో విశాఖపట్నం 'క్లీన్‌ బిగ్‌ సిటీ'గా అవార్డు పొందింది.
- సౌత్‌ జోన్‌లోని 50 వేలు– లక్ష జనాభా కేటగిరీలో 'ఇన్నోవేషన్‌ అండ్‌ బెస్ట్‌ ప్రాక్టీసెస్‌ విభాగంలో పులివెందుల, 25–50 వేల జనాభా కేటగిరీలో సాలూరు అవార్డు సాధించగా, ప్రజాభిప్రాయం విభాగంలో పుంగనూరును మున్సిపాలిటీ అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఇదిలావుండగా, ఇండియన్‌ స్వచ్ఛతా లీగ్‌ విభాగంలో మిలియన్‌ ప్లస్‌ కేటగిరీలో విశాఖపట్నం 'టాప్‌ ఇంపాక్ట్‌ క్రియేటర్‌' అవార్డును సొంతం చేసుకోగా, ప్రత్యేక కేటగిరీలో శ్రీకాకుళం మునిసిపల్‌ కార్పొరేషన్‌, పొదిలి యూఎల్బీలు అవార్డులను అందుకున్నాయి. చెత్త రహిత నగరాల్లో తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్లు 'ఫైవ్‌ స్టార్‌' రేటింగ్‌ సాధించాయి.

సీఎం విప్లవాత్మక నిర్ణయాల వల్లే అవార్డులు

గత మూడేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు మంచి ఫలితాలు ఇచ్చాయనడానికి ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద సంఖ్యలో స్వచ్ఛ సర్వేక్షణ్‌ అవార్డులు రావడమే నిదర్శనమని రాష్ట్ర మునిసిపల్‌ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ తెలిపారు. శనివారం ఆయన ఢిల్లీలో ఈ అవార్డులను అధికారులతో కలిసి అందుకున్న అనంతరం ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'ఏపీలోని 123 స్థానిక సంస్థలు స్వచ్ఛ సర్వేక్షణ్‌ 2022 పోటీలో పాల్గొన్నాయి. ఇందులో ఏపీ మునుపెన్నడూ లేని విధంగా అవార్డులను గెలుచుకోవడం ఒక రికార్డు. గతంలో చంద్రబాబు సీఎంగా తన సొంత నియోజకవర్గం కుప్పంను అభివృద్ధి చేసుకోలేకపోవడం రాష్ట్ర ప్రజలంతా చూశారు. అదే సమయంలో పులివెందుల దేశ స్థాయిలో అవార్డును కైవసం చేసుకోవడం గమనార్హం' అన్నారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే..

అన్ని నగరాల అభివృద్ధికి పెద్దపీట

- చెత్త సేకరణ కోసం సుమారు 3 వేల వాహనాలను అందుబాటులోకి తెచ్చాం. 1.25 కోట్ల చెత్త బుట్టలను ఇంటింటికి పంపిణీ చేశాం. పారిశుధ్య కార్మికుల వేతనాలను గణనీయంగా పెంచాం. అధికారులు, కార్మికుల సమిష్టి కృషి.. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల పనితీరు.. వీటన్నింటి వల్ల ఇన్ని అవార్డులు వచ్చాయి.
- పరిపాలనలో వికేంద్రీకరణ, అభివృద్ధి అనే ఒక ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రభుత్వం ముందుకు వెళ్తున్న కారణంగా కేవలం విజయవాడ మాత్రమే కాకుండా ఇన్ని నగరాలు అభివృద్ధి చెందుతూ దేశ స్థాయిలో పోటీపడే స్థాయికి చేరుకున్నాయి.
- రాష్ట్రంలో అర్బన్‌ డెవలప్‌మెంట్‌ అథారిటీలను ఏర్పాటు చేసుకున్నాం. అర్బన్‌ హౌజింగ్‌, జగనన్న స్మార్ట్‌ టౌన్‌ షిప్‌లకు ఇప్పటికే శ్రీకారం చుట్టాం. అన్ని మున్సిపాలిటీల్లో దశల వారీగా ప్లాస్టిక్‌ వినియోగం పూర్తిగా తగ్గిస్తాం.

ఆధ్యాత్మిక నగరానికి అరుదైన గౌరవం

తిరుపతి తుడా: ఆధ్యాత్మిక నగరం తిరుపతికి అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక స్వచ్ఛ సిటీ అవార్డు అందుకుని చరిత్ర సృష్టించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మీ, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌ రెడ్డి, మేయర్‌ డాక్టర్‌ శిరీష, కమిషనర్‌ అనుపమ అంజలిలు అవార్డు అందుకున్నారు. ఇంటింటా చెత్త సేకరణ, చెత్త తరలింపు, సెగ్రిగేషన్‌, ప్రాసెసింగ్‌ వంటి అంశాల్లో తిరుపతి నగరం మేటిగా నిలిచింది. బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ, సుందరీకరణ వంటి అంశాల్లోనూ సత్తా చాటింది. వ్యర్థపు నీటిని శుద్ధి చేయడం, వాటి ద్వారా ఆదాయం పొందడం, రైతులకు ఉచితంగా సరఫరా చేయడం వంటి అంశాల్లోనూ ఆదర్శంగా నిలవడంతో ఈ ఘనత దక్కింది. తొలిసారిగా 5 స్టార్‌ రేటింగ్‌కు పోటీపడిన తిరుపతి అన్ని అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచి.. ఆ రేటింగ్‌ను సొంతం చేసుకుంది. గత కమిషనర్‌ పీఎస్‌ గిరీష, ఎమ్మెల్యే భూమనలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయాలు నేడు సత్ఫలితాలను ఇచ్చాయి.

నేటి ఏర్పాట్లపై మంత్రి చర్చ..



హరిజవహర్‌లాల్‌, కలెక్టర్‌, సీపీతో చర్చిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

వన్‌టౌన్‌ (విజయవాడ పశ్చిమ): దసరా ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రం రోజున భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఉన్నతాధికారులను కోరారు. దసరా ఉత్సవాల్లో భాగంగా కొండపైన పరిశీలన చేసిన మంత్రి వివిధ శాఖలకు చెందిన అధికారులతో చర్చించారు. దేవదాయ శాఖ కమిషనర్‌ హరిజవహర్‌లాల్‌, ఎన్టీఆర్‌ జిల్లా కలెక్టర్‌ ఢిల్లీరావు, పోలీస్‌ కమిషనర్‌ కాంతిరాణాటాటా ఇతర స్థానిక అధికారులతో ముచ్చటించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సాధారణ భక్తులు త్వరితగతిన దర్శనం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున అన్ని ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలని ఉన్నతాధికారులను కోరారు.

ఇరిగేషన్‌ స్థలం పరిశీలన



స్థలం ప్లాన్‌ను పరిశీలిస్తున్న మంత్రులు కొట్టు సత్యనారాయణ, అంబటి రాంబాబు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ) ఎన్టీఆర్‌ జిల్లా విజయవాడలోని ఇరిగేషన్‌ స్థలాన్ని అభివృద్ధి చేసి భక్తుల అవసరాల కోసం వినియోగించనున్నామని మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. వీఎంసీ కార్యాలయం వద్ద ఉన్న స్థలాన్ని మంత్రులు కొట్టు సత్యనారాయణ, అంబటి రాంబాబులు శనివారం పరిశీలించారు. శనివారం అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన మంత్రి అంబటి , అధికారులు ఇరిగేషన్‌ స్థలం వద్దకు చేరుకున్నారు. ఇరిగేషన్‌ స్థలాన్ని దుర్గగుడికి కేటాయించినందుకు మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థలాన్ని అభివృద్ధి చేసి భక్తుల అవసరాల కోసం వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఈఈ కోటేశ్వరరావు మంత్రులకు వివరించారు. అందుకు సంబంధించిన మాస్టర్‌ ప్లాన్‌ను మంత్రులకు వివరించారు.

మలి వయసు..కొత్త ఉషస్సు



- విజయవాడకు చెందిన కె.మల్లిఖార్జునరావుకు కంటిచూపు లోపం ఏర్పడితే దగ్గరలోని సచివాలయంలో నిర్వహించిన వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్‌ చేయాలని వైద్యులు చెప్పారు. రోజువారీ పనులు చేసుకునే తనకు ఆపరేషన్‌ చేయించుకునే స్తోమత లేదు. దీంతో వైఎస్సార్‌ కంటి వెలుగు పథకంలో ఉచితంగానే ఆపరేషన్‌ చేసి, కళ్లజోడు ఇచ్చారు. తమలాంటోళ్లకు అన్ని రకాలుగా ధైర్యం కల్పిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



మచిలీపట్నం ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో సౌకర్యాలతో వసతి



- మచిలీపట్నంకు చెందిన మామిడి సుగణ కుమారి డిగ్రీ వరకు చదువుకుంది. పెళ్లయిన కొన్ని రోజులకే భర్త చనిపోయాడు. పిల్లలు ఎవరూ లేరు. తల్లిదండ్రులు చనిపోయాక, పెద్దమ్మ(అమ్మ అక్క) ఇంట్లో కొన్నాళ్లు కాలం వెళ్లదీసింది. గుడివాడ (పెద్దమ్మ ఊరు)లో ఉంటూ, పొట్టకూటి కోసం కొంతకాలం హాస్టల్‌ వార్డెన్‌గా, కొన్ని రోజులు టీచర్‌గా పనిచేసింది. వయస్సు మీదపడుతుండటం, చూసేవారు లేక పోవటంతో ఈడేపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఆశ్రయించింది. పదేళ్లుగా వృద్ధాశ్రమంలో ఉన్న వారినే కుటుంబీకులుగా భావిస్తూ జీవనం సాగిస్తోంది.

పండుటాకులకు పెద్ద దిక్కుగా వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం

- వచ్చే జనవరి నుంచి పింఛన్‌ రూ. 2,750 అందజేత
- వయసు 60 దాటితే గుర్తింపు. ప్రయాణ చార్జీల్లో రాయితీ
- 'కంటి వెలుగు'తో ఉచిత నేత్ర పరీక్షలు, ఆపరేషన్లు
- అనాథలకు అండగా నిలుస్తున్న బందరులోని ప్రభుత్వ వృద్ధాశ్రమం

మచిలీపట్నం: వృద్ధాప్యంలో ఏ ఒక్కరూ అనాథలుగా మిగలకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. అందుకోసం వివిధ పథకాలు, వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేసి మలి వయసులో వారి ఏ ఇబ్బంది లేకుండా సాంత్వన చేకూరుస్తోంది.

పింఛన్‌ పెంపుతో భరోసా..

టీడీపీ హయాంలో రూ.1000 ఉన్న వృద్ధాప్య పింఛన్‌ను వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంలో రూ. 2 వేలుకు పెంచారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు ఏటా పింఛన్‌ డబ్బులు పెంపులో భాగంగా వచ్చే జనవరి నెల నుంచి 'అవ్వా–తాత'లు రూ. 2,750 అందుకోబోతున్నారు. అలాగే 60 ఏళ్ల వయస్సు పైబడిన వారందరికీ జిల్లా వయోవృద్ధుల శాఖ ద్వారా 'ప్రత్యేక గుర్తింపు కార్డు' ఇస్తున్నారు. ఇలా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 26,873 మందికి గుర్తింపు కార్డులు అందజేశారు. గుర్తింపు కార్డుతో ప్రయాణ చార్జీల్లో 25 శాతం రాయితీ కల్పించాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసి, వృద్ధుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకుంది.

బిడ్డలకు బాధ్యత గుర్తు చేస్తూ ..

జీవితమిచ్చిన తల్లిదండ్రులను ఆఖరిదశలో వదిలించుకునే ప్రబుద్ధులు నేడు ఎంతో మంది ఉన్నారు. కానీ కనిపెంచిన అమ్మానాన్నలను కాదనడానికి వీల్లేదని, ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి ప్రభుత్వం పటిష్టమైన చట్టాలను అమలు చేస్తోంది. ఇందుకోసం ఆర్డీవో పర్యవేక్షణలో డివిజన్‌ స్థాయిలో ట్రిబ్యునల్‌ ఏర్పాటు చేశారు. వృద్ధాప్యంలో తమను పట్టించుకోని బిడ్డలపై తల్లిదండ్రులెవరైనా ఫిర్యాదు చేయొచ్చు. కన్న వారిని కచ్చితంగా సాకాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ, అవసరమైన పక్షంలో తల్లిదండ్రుల నుంచి పిల్లలు పొందిన ఆస్తి పాస్తులను తిరిగి తీసుకొని ఆ వృద్ధులకు అప్పగించేలా ట్రిబ్యునల్‌ పని చేస్తుంది.

సొంతింటిని మరిపించేలా వృద్ధాశ్రమం..

అనాథలైన వృద్ధులు, బిడ్డలు కాదంటే ఇళ్ల నుంచి బయటకు వచ్చిన ఎంతో మందికి మచిలీపట్నం ఈడేపల్లిలో శ్రీ జెట్టి నరసింహం వృద్ధాశ్రమం సొంతిల్లులా మారింది. వృద్ధుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక వృద్ధాశ్రమం ఇది. ప్రస్తుతం 52 మంది వృద్ధులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. జిల్లా వయోవృద్ధుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితులు విషమించి మృతి చెందిన వారికి ప్రభుత్వ లాంఛనాలతో ఆఖరి మజిలీ నిర్వహిస్తున్నారు.


కళ్లల్లో వెలుగులు..

అవ్వా–తాతల కళ్లల్లో వెలుగులు నింపేలా వైఎస్సార్‌ కంటివెలుగు పథకాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి ప్రభుత్వం, 60 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచితంగానే కంటి పరీక్షలు చేసి కళ్ల జోళ్లు పంపిణీ చేస్తోంది. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు సైతం చేస్తూ, వారి కళ్లల్లో ఆనందం ప్రసరించేలా చేస్తోంది.

ఆరోగ్యానికి రక్ష..

వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు పెద్ద పీట వేసే క్రమంలో ఆస్పత్రులకు చికిత్సలకు వచ్చే సమయంలో వారిని వేచి ఉంచకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు కూర్చొనేందుకు వీలుగా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అరవై ఏళ్లు దాటిన వారికి వారి గుర్తింపు కార్డు ప్రామాణికంగా తీసుకొని చెవిటి వారికి రూ.6 వేలు ఖరీదు చేసే మిషన్‌ ఉచితంగానే అందజేస్తున్నారు. అదే విధంగా ట్రై సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

వారంతా అమ్మానాన్నలే..



వృద్ధాశ్రమంలో ఉన్న వారిని సొంత అమ్మానాన్నల మాదిరే చూసుకునేలా శ్రద్ధ తీసుకుంటున్నాం. ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధాశ్రమాలపై కూడా పర్యవేక్షణ పెంచుతున్నాం. ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్‌ ఏర్పాటుతో మంచి ఫలితాలు వస్తున్నాయి.

– బి.రామ్‌కుమార్‌, వయో వృద్ధుల విభాగం సహాయ సంచాలకుడు, ఉమ్మడి కృష్ణా జిల్లా

సీఎం రాక సందర్భంగా ఇంద్రకీలాద్రిపై తనిఖీలు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్న నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్‌ స్క్వాడ్‌తో పాటు సీఎం సెక్యూరిటీ వింగ్‌ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సీఎంకు ఎక్కడి నుంచి స్వాగతం పలుకుతారనే అంశాలపై సీపీ, కలెక్టర్‌తో పాటు ఈవో భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులతో చర్చించారు.



తనిఖీలు నిర్వహిస్తున్న బాంబ్‌ స్క్వాడ్‌


సొంతింటి కల సాకారానికే ప్రాపర్టీ షో




ప్రాపర్టీ షో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, అవినాష్‌ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో దసరా ఉత్సవాలు జరుగుతున్న వేళ సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారి కోసం ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. క్రెడాయ్‌ విజయవాడ ఛాప్టర్‌ ఆధ్వర్యంలో బృందావన కాలనీలోని ఎ కన్వెన్షన్‌ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 8వ ప్రాపర్టీ షోను శనివారం విజయవాడ తూర్పు వైఎస్సార్‌ సీపీ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్‌తో కలిసి వెలంపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి నుంచి నిర్మాణ రంగం కోలుకుంటున్న సమయంలో క్రెడాయ్‌ ముందుకొచ్చి ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి మధ్యతరగతి వారి కల అయిన సొంతింటిని సాకారం చేసుకునేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందన్నారు. సెంట్రల్‌ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్మాణ రంగానికి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం దేవినేని అవినాష్‌ మాట్లాడుతూ బిల్డర్లు, రియల్‌ ఎస్టేట్‌ వెంచర్లకు సంబంధింత వివరాలతో ప్రాపర్టీ షో ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా జీఎం ఓం నారాయణ శర్మ, డీజీఎం రంగరాజన్‌, క్రెడాయ్‌ విజయవాడ ఛాప్టర్‌ ప్రెసిడెంట్‌ కె.రాజేంద్ర, కార్యదర్శి కె.రమేష్‌ అంకినీడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.రమణరావు, క్రెడాయ్‌ ఏపీ ఛాప్టర్‌ పీఆర్‌ చైర్మన్‌ ఆర్వీ స్వామిలతో పాటు, స్థానిక కార్పొరేటర్‌ రెహానా నాహిద్‌ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాపర్టీ షోలో నిర్మాణ, రియల్‌ ఎస్టేట్‌ సంస్థలతో పాటు, నిర్మాణ సామాగ్రికి సంబంధించిన కంపెనీలు, రుణాలు అందించేందుకు బ్యాంకులు స్టాల్స్‌ ఏర్పాటు చేశారు.

బాలికల టి-20 క్రికెట్‌ టోర్నీ ప్రారంభం



54 పరుగులు సాధించిన అఫ్రీన్‌



నాలుగు వికెట్లు తీసిన ముస్తాన్‌

విజయవాడ స్పోర్ట్స్‌: బీసీసీఐ అండర్‌–19 అంతర్‌ రాష్ట్ర బాలికల టీ–20(ఎలైట్‌–ఈ గ్రూప్‌) క్రికెట్‌ టోర్నీ శుక్రవారం ఎన్టీఆర్‌ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు మైదానాల్లో ప్రారంభమైంది. ఆంధ్రా క్రికెట్‌ అసోసియేషన్‌(ఏసీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నీలో తమిళనాడు, ఒడిశా, పాండిచ్చేరి, జమ్మూకాశ్మీర్‌, పంజాబ్‌, గుజరాత్‌ రాష్ట్రాల జట్లు తలపడుతున్నాయి. ఈ నెల 8 వరకు జరిగే ఈ టోర్నీలో సీపీ, డీవీఆర్‌ మైదానాల్లో రోజుకు మూడు మ్యాచ్‌లు జరుగుతాయి. షెడ్యూల్‌ ప్రకారం సీపీ మైదానంలో గుజరాత్‌, పాండిచ్చేరి జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్‌ వర్షం కారణంగా రద్దయింది.

తమిళనాడు, పంజాబ్‌ జట్లు శుభారంభం: డీవీఆర్‌ మైదానంలో ఉదయం తమిళనాడు, జమ్ము కాశ్మీర్‌ జట్లు తలపడ్డాయి. టాస్‌ గెలిచిన జమ్ముకాశ్మీర్‌ జట్టు ఫీల్డింగ్‌ ఎంచుకోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో తమిళనాడు జట్టు నిర్ణీత 20 ఓవర్లకు ఆరు వికెట్లు నష్టపోయి 130 పరుగులు చేసింది. అఫ్రీన్‌సెయిత్‌ 53 బంతులకు 8 ఫోర్లతో 54(నాటౌట్‌) పరుగులు సాధించగా, సబ్రినా 24 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో జమ్ముకాశ్మీర్‌ జట్టు 96 పరుగులు మాత్రమే చేసింది. 34 పరుగులు తేడాతో విజయం సాధించిన తమిళనాడు జట్టు 4 పాయింట్లను ఖాతాలో వేసుకుంది. మధ్యాహ్నం పంజాబ్‌, ఒడిశా జట్లు తలపడ్డాయి. టాస్‌ గెలిచిన ఒడిశా బ్యాటింగ్‌ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లకు 9 వికెట్లు నష్టపోయి 103 పరుగులు చేసింది. పంజాబ్‌ బౌలర్‌ ముస్తాన్‌సోగి నాలుగు వికెట్లు తీసింది. రెండో ఇన్నింగ్స్‌లో పంజాబ్‌ జట్టు 18.3 ఓవర్లకు 105 పరుగులు చేసి గెలుపొందింది. ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి 4 పాయింట్లు సాధించింది.

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించండి

జిల్లా కలెక్టర్‌ పి.రంజిత్‌బాషా

మచిలీపట్నంటౌన్‌: జిల్లాలోని వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది వలంటీర్ల కలిసి ఆయా ప్రాంతాల్లో గుర్తించిన బడి బయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు పూనుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్‌ పి.రంజిత్‌బాషా సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ఈ వివరాలను కన్సిస్టెం రిథిమ్స్‌ యాప్‌లో తప్పకుండా నమోదు చేయాలని కలెక్టర్‌ సూచించారు. 2022–23 విద్యా సంవత్సరంతో గత సంవత్సర డేటాను పోలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.25 లక్షల మంది విద్యార్థులు బడి బయట ఉన్నట్లు గమనించటం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు ఎంపీడీఓలు, మునిసిపల్‌ కమిషనర్‌లు, వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలన్నారు. వలంటీర్ల పరిధిలోని గుర్తించిన డ్రాప్‌అవుట్స్‌ పేర్లను ధ్రువీకరించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. జిల్లాలో 5,410 మంది పిల్లలు బడి మానేసినట్లు గుర్తించటం జరిగిందని వీరిని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ కోరారు.



భారత టీటీ జట్లకు మిశ్రమ ఫలితాలు

చైనాలో జరుగుతున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత జట్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత మహిళల జట్టు 2–3తో జర్మనీ చేతిలో ఓడిపోగా... భారత పురుషుల జట్టు 3–0తో ఉజ్బెకిస్తాన్‌పై గెలిచింది. తొలి మ్యాచ్‌లో మనిక 3–11, 1–11, 2–11తో 8వ ర్యాంకర్ హాన్ యింగ్ చేతిలో ఓడింది. రెండో మ్యాచ్‌లో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ 11–9, 12–10, 11–7తో 14వ ర్యాంకర్ నీనా మిటెల్‌హామ్‌పై నెగ్గడంతో స్కోరు 1–1తో సమమైంది. మూడో మ్యాచ్‌లో దియా 11–9, 11–8, 6–11, 13–11తో 46వ ర్యాంకర్ సబినె వింటర్‌ను ఓడించడంతో భారత్ 2–1తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే నాలుగో మ్యాచ్‌లో మనిక 11–7, 6–11, 7–11, 8–11తో మిటెల్‌హామ్ చేతిలో... ఐదో మ్యాచ్‌లో శ్రీజ 3–11, 5–11, 4–11తో హాన్ యింగ్ చేతిలో ఓడిపోవడంతో భారత ఓటమి ఖరారైంది.

సిక్కి రెడ్డి జోడీ ఓటమి



హో చి మిన్ సిటీ: వియత్నాం ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–100 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. మిక్స్‌డ్ డబుల్స్ బరిలో మిగిలిన ఏకైక జోడీ సిక్కి రెడ్డి–రోహన్ కపూర్ (భారత్) సెమీఫైనల్లో వెనుదిరిగింది. 37 నిమిషాలపాటు జరిగిన సెమీఫైనల్లో టాప్ సీడ్ రెహాన్ నౌఫల్–లీసా కుసుమవతి (ఇండోనేసియా) ద్వయం 21–16, 21–14తో సిక్కి రెడ్డి–రోహన్ జోడీపై గెలిచి ఫైనల్ చేరింది. సెమీస్‌లో ఓడిన భారత జంటకు 1,050 డాలర్ల (రూ. 85 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 3,850 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ తొలిపోరు



సాక్షి, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్ ఎనిమిదో సీజన్‌లో చివరిదైన పన్నెండో స్థానంలో నిలిచిన తెలుగు టైటాన్స్ తొమ్మిదో సీజన్‌కు సిద్ధమైంది. ఈనెల ఏడో తేదీన బెంగళూరులో జరిగే తొలి మ్యాచ్‌లో మాజీ చాంపియన్ బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ తలపడుతుంది. కొత్త ఆటగాళ్లు, కొత్త కోచ్‌తో తెలుగు టైటాన్స్ బరిలోకి దిగనుందని, ఈసారి మెరుగైన ప్రదర్శన చేస్తామని టీమ్ యజమానులు శ్రీనివాస్ శ్రీరామనేని, నేదురుమల్లి గౌతమ్ రెడ్డి, మహేశ్ కొల్లి విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగు టైటాన్స్‌కు కోచ్‌గా వెంకటేశ్ గౌడ్, కెప్టెన్‌గా రవీందర్ పహల్ వ్యవహరించనున్నారు. సిద్ధార్థ్ దేశాయ్, అంకిత్ బెనివాల్, మోనూ గోయట్, రజనీశ్, అభిషేక్ సింగ్, వినయ్, సుర్జీత్ సింగ్, విశాల్ భరద్వాజ్, పర్వేశ్, విజయ్ కుమార్, ఆదర్శ్, ప్రిన్స్, నితిన్, రవీందర్, మోహిత్, హనుమంతు, మొహమ్మద్ షిహాస్, పల్లా రామకృష్ణ, మోసిన్, హమీద్, అంకిత్, మోహిత్ పహల్, సుమిత్ జట్టులోని ఇతర సభ్యులు.

గెలిచేది ఇక్కడేనా!

- సిరీస్‌పై కన్నేసిన రోహిత్ సేన
- నేడు దక్షిణాఫ్రికాతో రెండో టి20
- రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్–1లో ప్రత్యక్ష ప్రసారం



గువాహటి: తొలి టి20లో బౌలర్ల అద్భుత ప్రదర్శనతో శుభారంభం చేసిన టీమిండియా ఇప్పుడు వరుస విజయంతో వరుసగా మరో సిరీస్‌పై కన్నేసింది. ప్రధాన సీమర్ బుమ్రా అనూహ్యంగా గాయంతో వైదొలిగినప్పటికీ భారత బౌలింగ్ ఇప్పుడు పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌కు అదనపు బలంగా మారడం జట్టు మేనేజ్‌మెంట్‌లో ఎక్కడలేని ఉత్సాహం నింపింది. మరోవైపు భారత సొంతగడ్డపై 20 ఫార్మాట్‌లో మంచి రికార్డు కలిగిన దక్షిణాఫ్రికా జట్టు తిరువనంతపురంలో పేలవమైన ఆటతీరుతో డీలాపడింది. సిరీస్ రేసులో ఉండాలంటే తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఈ మ్యాచ్‌కు సిద్ధమైంది. బౌలింగ్‌పై బెంగ లేకపోయినా... బ్యాటింగ్ దళంపై సఫారీ ఆందోళన చెందుతోంది. మ్యాచ్ వేదికైన బర్సాపారా స్టేడియంలో భారత్ రెండు టి20 మ్యాచ్‌లు ఆడింది. 2017లో ఆస్ట్రేలియా చేతిలో ఎనిమిది వికెట్ల తేడాతో భారత్ ఓడిపోయింది. 2020లో భారత్, శ్రీలంక మ్యాచ్ టాస్ వేశాక వర్షం కారణంగా రద్దయింది. నేటి మ్యాచ్‌కు కూడా వాన గండం పొంచి ఉంది.

సిరాజ్‌ని ఆడిస్తారా

సిరీస్‌లో ఘనమైన శుభారంభంతో భారత జట్టు ఆత్మవిశ్వాసంతో ఉంది. స్టార్ బ్యాటర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తొలి మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ వారి ఫామ్‌పై ఎలాంటి అనుమానాలు లేవు. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు. త్వరలో జరిగే టి20 ప్రపంచకప్‌కు ముందు రోహిత్ బృందానికి అతని సూపర్ ఫామ్ కొండంత బలాన్నిస్తోంది. అతను ఆడే కచ్చితమైన షాట్లు, టైమింగ్, ప్లేసింగ్ ఎలాంటి బౌలర్‌కైనా కలవరపెట్టక మానదు. అతని ఇన్నింగ్స్‌లవల్లే పంత్, దినేశ్ కార్తీక్‌లకు క్రీజులో సరైన అవకాశాలు రావట్లేదనే చెప్పాలి. ఇక బౌలింగ్ విషయానికొస్తే బుమ్రా స్థానంలో వచ్చిన హైదరాబాద్ స్పీడ్‌స్టర్ సిరాజ్‌ను తుదిజట్టుకు ఆడిస్తారో లేదో చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే సీమర్లు చహర్, అర్ష్‌దీప్, హర్షల్ పటేల్ వైవిధ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకుంటున్నారు.

ఒత్తిడిలో సఫారీ

గత మ్యాచ్ ఫలితం కంటే ప్రదర్శనే దక్షిణాఫ్రికాకు ఏమాత్రం మింగుడుపడటం లేదు. ప్రత్యేకించి పరిమిత ఓవర్ల స్పెషలిస్టులు, హిట్టర్లు అందుబాటులో ఉన్న సఫారీ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిన తీరు ఆ జట్టును తీవ్రంగా కలవరపెడుతోంది. మూడు ఓవర్లు ముగియకముందే బ్యాటింగ్ బలగమంతా కకావికలమైంది. టెయిలెండర్ కేశవ్ మహరాజ్ పుణ్యమాని వంద దాటింది. లేదంటే ఆరంభ ఓవర్ల ఆటచూస్తే దక్షిణాఫ్రికాకు 50 పరుగులే కష్టమనిపించింది. ఇప్పుడు భారత బౌలర్లనే కాదు... తప్పక గెలవాల్సిన ఒత్తిడిని ఆ జట్టు ఎలా ఎదుర్కొంటుందో చూడాలి. నోర్జే, రబడ, పార్నెల్, షమ్సీలతో కూడిన బౌలింగ్ విభాగం మెరుగ్గానే ఉంది. బౌలర్లు పట్టుబిగించాలంటే పోరాడే స్కోర్లు నమోదు కావాలి. లేదంటే గువాహటిలోనే సిరీస్‌ను కోల్పోవాల్సి వస్తుంది.

చెలరేగిన జెమీమా

మహిళల ఆసియా కప్ టి20 టోర్నీలో భారత్ శుభారంభం



ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ జెమీమా

సిల్హెట్: ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న జెమీమా రోడ్రిగ్స్ (53 బంతుల్లో 76; 11 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి చెలరేగడంతో ఆసియా కప్ మహిళల టి20 టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తమ తొలి లీగ్ పోరులో భారత్ 41 పరుగులతో శ్రీలంకపై జయభేరి మోగించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన (6), షఫాలీ వర్మ (10) జట్టు స్కోరు 23 పరుగులకే పెవిలియన్ చేరారు. ఈ దశలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (30 బంతుల్లో 33; 2 ఫోర్లు, 1 సిక్స్)తో జతకట్టిన జెమీమా భారత్ స్కోరును మెరుపు వేగంతో నడిపించింది. ఇద్దరు కలిసి దాదాపు 13 ఓవర్లపాటు క్రీజులో నిలవడంతో లంక బౌలర్లకు కష్టాలు తప్పలేదు. మూడో వికెట్‌కు 92 పరుగులు జోడించారు. ఈ క్రమంలో జెమీమా 38 బంతుల్లోనే (7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది. నిజానికి భారత్ స్కోరు మరింత పెరగాలి. అయితే డెత్ ఓవర్లలో జెమీమాతో పాటు రిచా ఘోష్ (9), పూజ (1) విఫలమవడంతో ఆశించినన్ని పరుగులు రాలేదు. అనంతరం శ్రీలంక జట్టు 18.2 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లు హేమలత (3/15), పూజ (2/12), దీప్తి శర్మ (2/15) లంకను దెబ్బ తీశారు. హర్షిత (26; 5 ఫోర్లు), హాసిని పెరీరా (30; 3 ఫోర్లు) మినహా ఇంకెవరూ చెప్పుకోదగ్గ స్కోర్లే చేయలేకపోయారు. మరో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 9 వికెట్లతో థాయ్‌లాండ్‌పై గెలిచింది.

జ్యోతి పసిడి పరుగు

- జాతీయ క్రీడల్లో స్వర్ణం నెగ్గిన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్
- రజతాలు గెలిచిన జ్యోతిక, నీలం రాజు



జ్యోతి



జ్యోతిక

గాంధీనగర్: జాతీయ క్రీడల్లో శనివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు పతకాలతో మెరిశారు. మహిళల అథ్లెటిక్స్ 100 మీటర్ల విభాగంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన జ్యోతి యెర్రాజీ స్వర్ణ పతకం సాధించగా... 400 మీటర్ల విభాగంలో దండి జ్యోతిక శ్రీ రజత పతకం సొంతం చేసుకుంది. పురుషుల వెయిట్‌లిఫ్టింగ్ 67 కేజీల విభాగంలో నీలం రాజు రజత పతకం దక్కించుకున్నాడు. మరోవైపు తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో విజేతగా నిలిచి బంగారు పతకాన్ని గెల్చుకుంది. రోలర్ స్కేటింగ్ కపుల్ డ్యాన్స్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన అనుపోజు కాంతిశ్రీ–చలంచర్ల జూహిత్ జోడీ కాంస్య పతకాన్ని సాధించింది. ఈ ద్వయం 71 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. మహారాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ స్కేటర్ ఏలూరి కృష్ణసాయి రాహుల్ –యాష్వి శిరీష్ షా జోడీ 90.8 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.

ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న జ్యోతి యెర్రాజీ అదే ఉత్సాహంతో జాతీయ క్రీడల్లోనూ అదరగొట్టింది. 100 మీటర్ల రేసును జ్యోతి 11.51 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. అర్చన (తమిళనాడు; 11.55 సెకన్లు) రజతం, డియాండ్ర (మహారాష్ట్ర; 11.62 సెకన్లు) కాంస్యం సాధించారు. 400 మీటర్ల ఫైనల్ రేసును జ్యోతిక శ్రీ 53.30 సెకన్లలో ముగించి రెండో స్థానంలో నిలిచి రజతం గెలిచింది. ఐశ్వర్య మిశ్రా (మహారాష్ట్ర; 52.62 సెకన్లు) స్వర్ణం, రూపల్ చౌదరీ (ఉత్తరప్రదేశ్; 53.41 సెకన్లు) కాంస్యం సొంతం చేసుకున్నారు.



కాంతిశ్రీ, జూహిత్

వెయిట్‌లిఫ్టింగ్ 67 కేజీల విభాగంలో నీలం రాజు మొత్తం 270 కేజీలు (స్నాచ్‌లో 124+క్లీన్ అండ్ జెర్క్‌లో 146) బరువెత్తి రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు. 73 కేజీల విభాగంలో ఆంధ్రప్రదేశ్ లిఫ్టర్ జె.కోటేశ్వర రావు 280 కేజీల బరువెత్తి నాలుగో స్థానంలో నిలిచాడు. శుక్రవారం రాత్రి జరిగిన రోలర్ స్పోర్ట్స్ ఆర్టిస్టిక్ సింగిల్ ఫ్రీ స్కేటింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆకుల సాయిసంహిత రజతం, భూపతిరాజు అన్మిష కాంస్య పతకం సాధించారు.

ఇషా బంగారు గురి

మహిళల షూటింగ్ 25 మీటర్ల పిస్టల్ విభాగంలో తెలంగాణ షూటర్ ఇషా సింగ్ చాంపియన్‌గా నిలిచింది. ఎనిమిది మంది మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో ఇషా 26 పాయింట్లు స్కోరు చేసి స్వర్ణం దక్కించుకుంది. రిథమ్ సాంగ్వాన్ (హరియాణా; 25 పాయింట్లు) రజత పతకం, అభిద్న్యా (మహారాష్ట్ర; 19 పాయింట్లు) కాంస్యం గెలిచారు. ఈ క్రీడల్లో తెలంగాణకిది రెండో స్వర్ణం. ఆర్టిస్టిక్ సింగిల్ ఫ్రీ స్కేటింగ్‌లో రియా సాబూ బంగారు పతకం గెలిచింది.



సౌరాష్ట్ర 98 ఆలౌట్

రాజ్‌కోట్: ఇరానీ ట్రోఫీ మ్యాచ్‌లో హనుమ విహారి కెప్టెన్సీలోని రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు... మొదట బ్యాటింగ్‌కు దిగిన రంజీ మాజీ చాంపియన్ సౌరాష్ట్ర జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 24.5 ఓవర్లలో కేవలం 98 పరుగులకే ఆలౌట్ చేసింది. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లు ముకేశ్ కుమార్ (4/23), కుల్దీప్ సేన్ (3/41), ఉమ్రాన్ మాలిక్ (3/25) సౌరాష్ట్రను దెబ్బ తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ ఇండియా ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 205 పరుగులు చేసింది. సర్ఫరాజ్ ఖాన్ (125 బ్యాటింగ్; 19 ఫోర్లు, 2 సిక్స్‌లు), విహారి (62 బ్యాటింగ్; 9 ఫోర్లు, 1 సిక్స్) క్రీజులో ఉన్నారు.



● అల్లు అర్జున్, చిరంజీవి, శిరీష్, సురేఖ, బాబీ, అల్లు అరవింద్

అల్లు నాటిన మొక్క వ్యవస్థగా మారింది - చిరంజీవి

రంగస్థల నటుడి స్థాయి నుంచి పద్మశ్రీ అందుకునే స్థాయి వరకు ఎదగటంతో పాటు అనునిత్యం ఆయన్ను స్మరించుకునే కుటుంబం ఉన్న అల్లు రామలింగయ్యగారు చిరస్మరణీయమైన ఘనత సాధించారు'' అని చిరంజీవి అన్నారు. దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్మించిన అల్లు స్టూడియోను శనివారం చిరంజీవి ప్రారంభించారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ– ''అల్లు రామలింగయ్యగారు నటనతో నాటిన మొక్క నేడు ఓ వ్యవస్థగా రూపాంతరం చెందింది. ఆయన స్థాపించిన గీతా ఆర్ట్స్ ద్వారా ఎంతోమందికి అవకాశాలు లభించాయి. అల్లు అనే మాటను ఓ బ్రాండ్‌గా నిలిపేందుకు ఆయన వారసులకు అవకాశం దక్కటం గర్వకారణం'' అన్నారు.

అల్లు రామలింగయ్య తనయుడు, నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ– ''ఇప్పటివరకు నేను నిర్వహించిన గీతా ఆర్ట్స్, స్టూడియో, ఆహా, సినీ నిర్మాణాన్ని ఇక నా వారసులు చూసుకుంటారు. చిత్రపరిశ్రమలో నా తండ్రి సంపాదించిన పేరును నిలిపేందుకు కృషి చేశాను. ఇక ఆ బాధ్యత నా వారసులది'' అన్నారు. అల్లు అర్జున్ మాట్లాడుతూ – ''హైదరాబాద్‌లో స్టూడియో నిర్మించాలనే మా తాత కోరికను ఇన్నాళ్లకు నెరవేర్చగలిగాం'' అన్నారు. - మణికొండ

ఆరోగ్యకరమైన హాస్యాన్ని అందించారు అల్లు - వెంకయ్యనాయుడు



● పుస్తకావిష్కరణలో...

''ఆరోగ్యకరమైన హాస్యాన్ని చేరువ చేయడానికి అల్లు రామలింగయ్యగారు చేసిన కృషి మరువలేనిది'' అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హాస్య నటుడు అల్లు రామలింగయ్య జీవన ఛాయ చిత్ర మాలిక పుస్తకాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ– ''హావభావాల ద్వారా తన నటనలో హాస్యాన్ని పండించిన సిద్ధహస్తుడు రామలింగయ్యగారు. సమాజంలో వ్యక్తులను అధ్యయనం చేస్తూ ఆయన సాధించిన గొప్ప కళ హాస్యం పండించడమే. సమాజానికి దిశానిర్దేశం చేసే విధంగా కళాకారులు చొరవ చూపాలి. ప్రజలను ఆకర్షించడానికి హాస్య రసాన్ని ఉపయోగించుకుంటూనే ఆలోచింపజేసే విధంగా సమాజం పట్ల ఓ బాధ్యతను ప్రజల్లో తీసుకురావాల్సిన అవసరం ఉంది. పుస్తక సంపాదకులు మన్నెం గోపీచంద్, విషయాలను కూర్పు చేసిన వెంకట సిద్ధారెడ్డి, పరిశోధన చేసిన శ్రీకాంత్ కుమార్‌కు అభినందనలు'' అన్నారు. - బంజారా హిల్స్

పోస్టర్ నచ్చింది- వీవీ వినాయక్



● శివమ్, శివకృష్ణ, వినాయక్...

నేహా లీడ్ రోల్‌లో వేదాంత్ వర్మ, ప్రణీతా రెడ్డి బాల నటులుగా కె. బాబురెడ్డి, జి. సతీష్‌కుమార్ నిర్మించిన పాన్ ఇండియా బాలల చిత్రం 'లిల్లీ'. రాజ్‌వీర్ ముఖ్య పాత్ర చేశారు. శివమ్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. 'లిల్లీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు ఓ ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేసిన ముఖ్య అతిథి వీవీ వినాయక్ మాట్లాడుతూ– ''క్యాన్సర్‌ని డైనోసార్‌తో పోలుస్తూ పోస్టర్ డిజైన్ చేసిన విధానం నచ్చింది. ఈ చిత్రం క్యాన్సర్ పై పోరాటం మీద ఉంటుంది. శివమ్ పెద్ద దర్శకుడు అవ్వాలి. శివకృష్ణగారి మనవడు, ఇందులో నటించిన మిగతా పిల్లలకి మంచి భవిష్యత్తు ఉండాలి'' అన్నారు. ''ఈ రోజుల్లో ఒక బాలల చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తున్న నిర్మాతలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను'' అన్నారు శివమ్. ''ప్రస్తుత సమాజంలో పిల్లల్ని సినిమాలకు తీసుకెళ్లాలంటే తల్లితండ్రులు భయపడుతున్నారు. కానీ, 'లిల్లీ' సినిమా చూడమని పెద్దవాళ్లే పిల్లల్ని పంపుతారు'' అన్నారు బాబురెడ్డి. ''కూతురున్న తల్లితండ్రులు లిల్లీ లాంటి బంగారు తల్లి మా ఇంట్లో ఉంటే బావుండు అనుకుంటారు'' అన్నారు సతీశ్‌కుమార్. ''ఈ చిత్రంలో నటించిన నేహా, దివ్యతో పాటు నా మనవడు వేదాంత్ వర్మ కూడా ఎంతో చక్కగా నటించాడు'' అన్నారు శివకృష్ణ.

సినిమా

ధూమ్ ధామ్ దోస్తాన్



● నాని

స్నేహితులతో కలిసి నాని ధూమ్ ధామ్ చేశారు. బొగ్గు గనుల్లో మాస్ స్టెప్స్‌తో రెచ్చిపోయారు. ఈ మాస్ లోకల్ స్ట్రీట్ సాంగ్ నాని హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'దసరా' లోనిది. 'ధూమ్ ధామ్ దోస్తాన్..' అంటూ సాగే ఈ పాటకు చిత్ర సంగీతదర్శకుడు సంతోష్ నారాయణ్ స్వరాలందించారు. ఈ పాటలోని నాని మాస్ లుక్‌ని శనివారం విడుదల చేశారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కీర్తీ సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 30న ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు. సముద్రఖని, సాయి కుమార్, జరీనా వహాబ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సత్యన్ సూర్యన్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: విజయ్ చాగంటి.

అప్పుడు ప్రతి సినిమా హిట్టే! - ప్రవీణ్ సత్తారు

"నా దృష్టిలో సినిమా తీయడం అంటే సినిమా చరిత్రలో ఓ పేజీ రాయడంలా భావిస్తాను. అలా ఆ చరిత్రలో 'ది ఘోస్ట్' ఓ పేజీ. వెయ్యి సంవత్సరాల తర్వాతే కాదు.. మనం చనిపోయిన తర్వాత కూడా సినిమా చరిత్రలో ఆ పేజీ ఉంటుంది. అందుకే ఈ పేజీని చాలా జాగ్రత్తగా రాయాలన్న భయం, బాధ్యత ఉంటే ప్రతి సినిమా బాగుంటుంది" అన్నారు దర్శకుడు ప్రవీణ్ సత్తారు. నాగార్జున హీరోగా ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ది ఘోస్ట్'. సునీల్ నారంగ్, శరత్ మరార్, రామ్మోహన్ రావు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రవీణ్ సత్తారు చెప్పిన విశేషాలు.



● నాగార్జునగారి ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని 'ది ఘోస్ట్' కథ రాశాను.. నాగార్జునగారు అద్భుతంగా చేశారు. ఇంటర్‌పోల్ డిపార్ట్‌మెంట్ నుంచి రిటైర్ అయిన ఆఫీసర్ విక్రమ్ పాత్ర చేశారు నాగార్జునగారు. ఈ చిత్రంలో 12 యాక్షన్ సీక్వెన్సెస్ ఉన్నాయి. ఎమోషన్స్ కూడా ఉన్నాయి. సినిమాలోని చెల్లి, మేనకోడలు సెంటిమెంట్ ఆడియన్స్‌ను మెప్పిస్తుంది. రొమాన్సూ ఉంది. ● నాకు 'గరుడవేగ' సినిమా ఫ్లస్ అయ్యిందనే భావిస్తున్నాను. ఈ విషయంలో జీవితా రాజశేఖర్‌గార్లకు ధన్యవాదాలు. నేను మూడు సినిమాలు నిర్మించాను. సినిమాలో మంచి కంటెంట్ ఉన్నప్పటికీ దాన్ని ఆడియన్స్‌కు రీచ్ అయ్యేలా చేయడం అనేది కొంచెం కష్టమే. నిర్మాతల కష్టాలు నాకు తెలుసు. నా తర్వాతి చిత్రం వరుణ్ తేజ్‌తో ఉంది. ఈ నెల 10న యూకేలో ఆ సినిమా షూటింగ్ ఆరంభిస్తాం. అలాగే ఓ వెబ్ సిరీస్ కూడా చేస్తున్నాను.

● పోస్టర్స్, టీజర్, ట్రైలర్స్‌ను చూసే సినిమా చూడాలా? వద్దా అని ఆడియన్స్ డిసైడ్ చేసుకుంటున్న రోజులివి. సినిమా స్టాండర్డ్స్ విషయంలో తెలుగు ప్రేక్షకుల ఆలోచనలు మారాయి. ప్రేక్షకులను ఎంగేజ్ చేయడం అంటే ఎంటర్‌టైన్ చేయడమే. థియేటర్స్‌లో ఆడియన్స్ సినిమా చూస్తున్నప్పుడు వారు తమ మొబైల్ ఫోన్స్ మెసేజ్‌లను చెక్ చేసుకోనంత వరకు స్క్రీన్ పై ఏ జానర్ సినిమా ఉన్నా అప్పుడు అది హిట్టే.

హిందీలో రిలీజ్ చేస్తాం – సునీల్ నారంగ్

'ది ఘోస్ట్' సినిమాను హిందీలో కూడా రిలీజ్ చేస్తున్నాం. ఈ నెల 7న రిలీజ్ అవుతుంది. ముందుగా హిందీ రిలీజ్ ప్లాన్ చేయలేదు. ఆ తర్వాత చేశాం. నాగార్జునగారు చాలా బాగా నటించారు. ప్రవీణ్ సత్తారు భవిష్యత్‌లో పెద్ద దర్శకుడు అవుతాడు. కోవిడ్ వల్ల అనుకున్నదాన్ని కన్నా సినిమా బడ్జెట్ కాస్త పెరిగింది.

నేను దక్షిణాదికి రావాలనుకుంటున్నాను - సల్మాన్ ఖాన్



● సల్మాన్‌ఖాన్, చిరంజీవి

''హిందీలో 'ప్రతిబంధ్' (1990), 'ఆజ్ కా గూండారాజ్' (1992), 'ది జెంటిల్ మేన్' (1994) వంటి సినిమాలు చేశాను. ఆ తర్వాత తెలుగు సినిమాలతో బిజీ అయి, హిందీ సినిమాలకు దూరంగా ఉన్నాను. ప్రాంతీయ, జాతీయ సినిమాలు అనే తేడాలు పోవాలి. ఏ సినిమా అయినా ఇండియన్ సినిమాయే అనే రోజులు రావాలని కోరుకుంటున్నాను'' అని చిరంజీవి అన్నారు. చిరంజీవి హీరోగా మోహన్‌రాజా దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గాడ్‌ఫాదర్'. కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్బీ చౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. శనివారం ముంబైలో జరిగిన ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిరంజీవి మాట్లాడుతూ – ''ఈ సినిమాలో నటించినందుకు నిర్మాతలు సల్మాన్‌కు పారితోషికం ఇవ్వాలనుకున్నప్పుడు 'చిరంజీవిగారు, రామ్‌చరణ్‌లపై నాకు ఉన్న ప్రేమను ఈ చెక్‌తో వెలకడతారా?''అని తిరస్కరించారు. 'గాడ్‌ఫాదర్' పార్టు 2 ఉండొచ్చు'' అన్నారు.

సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ – ''గాడ్‌ఫాదర్'లో ఓ చిన్న రోల్ అన్నారు. చిరంజీవిగారు మీ వెనకాల నిలబడతారు అనగానే ఓకే అన్నాను. 'గాడ్‌ఫాదర్' తెలుగులో నా తొలి సినిమా. కొందరు హాలీవుడ్‌కు వెళ్లాలనుకుంటారు. నేను దక్షిణాదికి వెళ్లాలనుకుంటున్నాను. నేను మల్టీస్టారర్ మూవీస్ చేయడానికి రెడీ. ఎందుకంటే మేం సోలో హీరోగా చేస్తే ఆ సినిమా మూడు వందల కోట్లు సాధిస్తోంది. అదే స్టార్స్ కలిసి చేస్తే మూడు వేల కోట్లు కూడా సాధించే చాన్స్ ఉంది'' అన్నారు.

చిరంజీవి, రామ్‌చరణ్ హీరోలుగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన 'ఆచార్య' ఈ ఏడాది ఏప్రిల్ 29న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా ఫలితం పట్ల చిరంజీవి తాజాగా ఓ బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో – ''ఆచార్య' దర్శకుడి చాయిస్. దర్శకుడు ఏం చెప్పాడో అదే మేం చేశాం. అయితే నేను, చరణ్ కలిసి నటించిన తొలి సినిమా 'ఆచార్య' హిట్ కాకపోవడం కొంచెం బాధగా అనిపించింది. మళ్లీ నేను, చరణ్ కలిసి భవిష్యత్‌లో మరో సినిమా చేయాలనుకుంటే అంత జోష్ ఉండదేమో'' అని అన్నారు.

నేను స్వాతిముత్యం కాదు - నాగవంశీ

"దసరా, సంక్రాంతి సీజన్స్‌లో సినిమాల రిలీజ్‌లకు కాస్త స్పేస్ ఉంటుంది. అందుకే 'గాడ్‌ఫాదర్', 'ది ఘోస్ట్' వంటి పెద్ద సినిమాలు వస్తున్నప్పటికీ మా 'స్వాతిముత్యం'ను దసరాకే రిలీజ్ చేస్తున్నాం. చిన్న సినిమా, పెద్ద సినిమా, చిన్న హీరో, పెద్ద హీరో అని కాకుండా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు సినిమాని హిట్ చేస్తున్నారు" అన్నారు సూర్యదేవర నాగవంశీ. బెల్లంకొండ గణేష్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'స్వాతిముత్యం'. సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 5న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సూర్యదేవర నాగవంశీ చెప్పిన విశేషాలు.



● ఫన్ ఫిల్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ 'స్వాతిముత్యం'. పండగ రోజు థియేటర్స్‌కు వచ్చే ప్రేక్షకులు కచ్చితంగా నవ్వుకుని వెళ్తారని మాత్రం చెప్పగలను. స్పెర్మ్ డొనేషన్ అనే చర్చనీయాంశాన్ని వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం. సినిమాలో ఎలాంటి వల్గారిటీ లేదు. ● ఈ చిత్ర హీరో గణేష్ కథతో పాటు మా దగ్గరకు వచ్చాడు. కథ నచ్చి ఈ సినిమాను ఓకే చేశాం. గణేష్‌కు మంచి పేరు వస్తుందనే నమ్మకం ఉంది. కథలోని కుర్రాడి క్యారెక్టరైజేషన్‌లో ఉన్న అమాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మా సినిమాకు 'స్వాతిముత్యం' అనే టైటిల్ పెట్టాం. ఇక నా గురించి చెప్పాలంటే నేను స్వాతిముత్యంను కాదు (సరదాగా...). లక్ష్మణ్ కొత్త దర్శకుడు అయినా సినిమాను బాగా డీల్ చేశాడు. ● 'డీజే టిల్లు', 'వరుడు కావలెను', 'బుట్టబొమ్మ' వంటి ప్రయోగాత్మక సినిమాలు చేశాం. నెక్ట్స్ బాలకృష్ణ, మహేశ్‌బాబు, రవితేజగార్లు, వైష్ణవ్ తేజ్, సిద్ధు జొన్నలగడ్డతో 'డీజే టిల్లు 2', నవీన్ పొలిశెట్టితో సినిమా, ఓ ముగ్గురు హీరోలతో ఓ కాలేజీ ఫిల్మ్ (ఈ సినిమాతో తారక్ (ఎన్టీఆర్) అన్న బావమరిది నితిన్ లాంచ్ కానున్నాడు) ఇలా... ఫుల్‌గా కమర్షియల్ సినిమాలు చేస్తున్నాం. మా బ్యానర్‌లోని సినిమా కథల ఎంపికలో త్రివిక్రమ్‌గారి రోల్ ఉంటుంది. చిరంజీవిగారితో ఓ సినిమా చేయాలని ఉంది. ఎదురు చూస్తున్నాం. ● మహేశ్‌బాబుగారు–త్రివిక్రమ్‌గార్ల 'అతడు, ఖలేజా' చిత్రాలకు థియేటర్స్‌లో లభించాల్సినంత ఆదరణ లభించలేదు.. కానీ బుల్లితెరపై మంచి ఆదరణకు నోచుకున్నాయి. ఇప్పుడు ఈ ఇద్దరి తాజా సినిమా గురించి ఆడియన్స్ ఎంత ఊహించికుని వస్తే అంతకన్నా ఎక్కువే ఉంటుంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C. Govt. బ్యాంక్ మేనేజర్/ SBI/80,000/-PM/5'10" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14516]

SC మాల/B.Tech/C.Govt.బ్యాంక్ మేనేజర్/ ఆంధ్రా బ్యాంక్/60,000/-PM/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14516]

రెడ్డి/B.Tech/Govt.ఇన్‌స్పెక్టర్/కమర్షియల్ Dept / 60,000/-PM / '6" ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-9119]

రజక/కట్నం ప్రసక్తి లేదు/M.Sc/Govt. గ్రేడ్-I ఆఫీసర్/లేబర్ Dept/55,000/-PM/ "6" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-9119]

SC హిందు మాదిగ/B.Tech/C.Govt. Asst.మేనేజర్/SBI బ్యాంక్/76,000/-PM /5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-9119]

వాల్మీకి బోయ/B.Tech/Govt. ల్యాండ్ సర్వేయర్/ రెవెన్యూ Dept/ 42,000/-PM/ 5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-9119]

యాదవ/M.Tech/C.Govt.Asst Engineer(IOCL)/80,000/-PM/ 5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-9118]

మాల హిందూ/M.Tech/C.Govt.Asst Engineer(HPCL) / 85,000/-PM / 5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-9118]

మాల క్రిస్టియన్/M.Tech/C.Govt. PO (SBI) / 90,000/-PM / 5'8" ఎత్తు /28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-9118]

మాల/30/5'11"/M.Tech IIT/Kanpur సెంట్రల్ Govt. Job/HPCL/20L P/A బాగా స్థిరపడిన Hyd వరుడికి వధువు కావలెను. Ph: 7702195227 [HA-9121]

II Match/Govt.Job/50/5'9"/రైల్వే ఇంజినీర్/16L PA/10 కోట్ల ఆస్తి /సొంత ఇల్లు ఏ బాదరబందీలేని వ్యక్తికి వధువు కావలెను. Ph: 9391646037 [HA-9121]

BC/CNB/II Mach/35/5'10"/B.Tech/ MBA/ Govt. Job in Income Tax Dpt. Sal: 16L PA వెల్ సెటిల్డ్ in Hyd వరుడికి తగిన వధువు కావలెను. Ist/IInd Also. OK. Ph: 6301621607 [HA-9121]

క్రిస్టియన్ మాల/ 2వ పెళ్లి / B.Tech/ SWE / 70,000/-PM / 5'8" ఎత్తు / 42 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 8790016395 [HA-14519]

మున్నూరు కాపు/B.Tech (సివిల్)/ Govt.A.E.E. / పంచాయితిరాజ్ Dept/ 65000/- PM/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14519]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/C. Govt.సివిల్ ఇంజినీర్/రైల్వే/70,000/-PM/ 5'10" ఎత్తు/29 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-14519]

క్రిస్టియన్ మాదిగ/2వ పెళ్లి/B.Tech/C. Govt. ఇంజినీర్/రైల్వే/60,000/-PM/ 5'8" ఎత్తు/40 సం॥ల పిల్లలులేని వరునికి వధువు కావలెను. Ph: 8790016395 [HA-14519]

క్రిస్టియన్ మాల/B.Tech/Govt.చీఫ్ డేటా ఆఫీసర్/80,000/-PM/5'8" ఎత్తు / 38 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8790016395 [HA-14519]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Business/ B.Tech/ MBA/ Very Handsome Boy/ 1995/ 6'/ Jubli Hills - Hyd/ 100Cr. * Cont : K.C. Reddy, Hyd. Ph:9849321309

Reddy/ B.Tech/ Business/ 1992/ 5'10"/ 300Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- Road No. 3, B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/Business/1990/6'/1000 Cr. *1989/5'11"/500Cr. *1992/6'/ 100Cr. *1994/5'9"/250Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Business/Royal Family/1994/5'11"/250Cr. *1988/5'11" / 100Cr. *1997/6'/300Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/MS/Job/Hyd/1994/ 5'8"/Father Bureaucrat/ 200Cr. * Cont: K.C. Reddy, Road No.3, B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Very Handsome Boy/B.Tech (VIT) MBA(IIM)/ 1993/6'/50Cr/ Business/ (No Dowry) Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/Divorcee/MBA/1986/5'5"/1000Cr/No Dowry. * Cont: K.C. Reddy-Mar-Bureau/Road No.3, B.Hills/ Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/NIT/1992/5'11"/18L/ yr/50Cr. * Cont: K.C. Reddy- Mar-Bureau/Road No.3, B.Hills/ Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG/DM/MCH/1993/5'10"/ 50Cr. *1994/5'10"/25Cr. *1995/5'10"/ 300 Cr. * 1994/5'9"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/USA/Very Handsome Boy/1997/6'/300Cr/25 Lakhs/ M/ Rental income. * Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/ B.Tech/ 1994/ 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C.Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MS/ INDIA/ 1995/ 5'7"/ 150Cr. * 1996/ 5'5"/ 120Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA/ 1998/ 5'5"/ 100Cr. * 2000/ 5'5"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ MS/ USA/ 1996/ 5'7"/ 50Cr. * 1993/ 5'4"/ 50Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1988/5'4"/150K/15Cr/Un Married/Needs, even divorcee also. * Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/MBBS/USA-Doctor/1981/ 5'1"/ USA-Citizen/Father USA Doctor. * Needs even divorcee also. * Cont: K.C. Reddy. Ph: 9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995/5'2"/50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

[D-414]

క్రిస్టియన్/డైవర్సీ/కుల ప్రసక్తి లేదు/ B.Tech/SWE/60,000/-PM/ 5'8" ఎత్తు / 38 సం॥ల పిల్లలు లేని వరునికి తగిన వధువు కావలెను. Ph: 8374801504 [HA-14519]

మున్నూరు కాపు/B.Tech/C.Govt. Sr.ఇంజినీర్/రైల్వే/11 Lakhs PA/ 5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9912280929 [HA-14519]

పద్మశాలి/B.Tech, MBA/Govt.ఎక్సైజ్ & కస్టమ్స్ ఆఫీసర్/14 Lakhs PA/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9908209244 [HA-14519]

యాదవ/ M.Tech, (IT) / C.Govt.Sr. ఇంజినీర్/ రైల్వే / 80,000/-PM / 5'9" ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515755529 [HA-14519]

కుల ప్రసక్తి లేదు/15 కోట్ల ఆస్తి / 29/ 5'9" / B.Tech/ CBIT/ MBA, IBS వరుడికి సరిపడు తగిన వధువు కావలెను. డైరెక్ట్. Ph: 9032006001 [HA-14518]

రాజులు/CNB/2వ పెళ్లి/47/5'8"/Govt. జాబ్/ 40,000/-PM/4 కోట్ల ఆస్తి వరునికి ఓపెన్ మైండ్ వారు కావలెను. కులము, వయసుతో పని లేదు. వెరీ అర్జెంటు. Ph: 6303293337, వాట్సాప్: 8187053655 [HA-14518]

డైవర్సీ/45, FC, 42 కోట్ల ఆస్తి వరుడికి CNB తెల్లటి హిందు సౌమ్యమైన 31-37 పిల్లలులేని, కులం /ఆస్తి పట్టింపులేవు, ఖచ్చితంగా పిల్లలుకనే అవకాశం ఉన్న వధువు కావలెను. డైరెక్ట్: 9848585834 [HA-602]

కాపు/26 సం॥లు/5'5" ఎత్తు/ B.Com / బిజినెస్/Well Settled వరునికి తగిన 25 సం.ల అందమైన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9441443674 [H-14504]

కాపు, కన్వర్టెడ్, RCM, క్రిస్టియన్ (చెన్నై సెటిల్డ్, విజయవాడ వాస్తవ్యులు) 30సం. 6'2", BE (Civil) బిజినెస్ వరునకు వధువు కావలెను. 98400 26859 [B-1166905]

కమ్మ డైవర్స్ 51Y,52Y, ఉన్నత కుటుంబానికి చెందిన ఇద్దరికొరకు అనువైన వరులకు 42 to 50 y డైవర్స్ విడో వధువులు కావలెను. సపోర్ట్ వర్కర్కి పిల్లలు పుట్టే అవకాశం లేని వారికి ప్రాధాన్యత (నోఫీ) సంప్ర: 89190 54928 [P-1169064]

36 సం॥ల/బిజినెస్ మ్యాన్‌కి సెకండ్ మ్యారేజ్, కుల ప్రసక్తి లేని వరుడుకి సెకండ్ మ్యారేజ్/విడో, పిల్లలు ఉన్న వారు అయినా సంప్ర: No బ్రోకర్. Hyd. Ph: 9550398338 [HA-27681]

★★

వధువు కావలెను: పెద్దసంపద మరియు వ్యాపారములో భాగస్వామ్యం కలిగి మోచేతి కర్రల సాయముతో నడుస్తూ, మరే యితర లోపము లేని 37 సం॥ ఆర్యవైశ్య అబ్బాయికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. పేదవారైననూ, వితంతువులైననూ ఆమోదిస్తాము. పెండ్లి మేమే చేస్తాము. బ్రాహ్మణులకు, ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ 94402 66029 [O-771643]

బ్రాహ్మణ. /24/ ఇంటర్ / బ్రాహ్మణ /26/ డిగ్రీ/ కట్నములు ఇవ్వుకోలేని వధువులకు బ్రాహ్మణ వరులు కావలెను. 6303041072 [G-782191]

సగర-ఉప్పర/5.6"/42 సం॥/Govt. జాబ్/ 1.20 L - PM. / అప్పర్ మిడిల్ క్లాస్ వరుడికి వెల్ సెటిల్డ్ OC/BC కులానికి చెందిన వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర॥ 6305381643, కర్నూలు. [A-791518]

కమ్మ / 30 years/ 3 Lakhs P.A/ 1 CR Property గల వరుడికి తగిన వధువు కావలెను. Caste No Bar. నో బ్రోకర్స్. డైరెక్ట్‌గా సంప్ర: 79938 00559 [L-775601]

ST ప్రైవేట్ జాబ్ 30 సం॥లు, ఎత్తు 5'5", శాలరీ : నెలకు 30 వేలు వరుడికి సాంప్రదాయ మధ్యతరగతి కి చెందిన వధువు కావలెను. 94999 77658. [N-1159351]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి USA, BE, MS, 29, 5' 10", SWE, 110 K, 5 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, MBA, 30, 6' 1", Manager, 45 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 6", 5 L P/M, Rich, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Sr Data Scientist, 290 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 3", Business Analyst, Rich, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 24, 5' 3", Doctor, Rich, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 27, 5' 3", 190 K, H1, 6 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 4", 10 L P/A, 30 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Bengaluru, BE, 29, 5' 7", SWE, 14 L P/A, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", SWE, H1, 140 K, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 6', Doctor, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, Divorce, MBA, 42, 5'10", 165 K, 50 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Tirupati, BE, 23, 5' 7", Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 6", Product Analyst, 13 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి MBBS, MD, 27, 5' 6", Doctor, Rich, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BA, 28, 5' 1", 5 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

[LETTER]

మొదటి/రెండవ H.5.3 Age, 53 ఛాయ చాయ రంగు 1 కోటిరూ॥ ఆస్తి గల వరుడికి కులప్రసక్తిలేని 1,2వ పెళ్ళికి అమ్మాయి బిజినెస్‌లో సహాయ పడగల వారు కావలెను. నోబ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర: 9059519869 [P-1172797]

వరుడు కావలెను



ఆర్యవైశ్య/23y/5'3"/35వేలు/15లక్షలు. *27y/ 5'2" /40వేలు / 25లక్షలు/రెండోపెళ్ళి/34y/5'4"/ 50వేలు/30లక్షలు *40/5'3"/90వేలు/60లక్షలు. జి సుబ్రహ్మణ్యం గుప్తా "మా సేవ" Ph: 9291503949 [HA-9124]

గౌడ/MBA / Govt.Jr. అకౌంటెంట్ ఆఫీసర్. (JAO) / 60,000/-PM / 5'3" ఎత్తు /26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790689274 [HA-14516]

SC మాదిగ / ఏకైక కుమార్తె/ B.Tech /C. Govt.లైబ్రరి Asst/40,000/-PM/ 5'4" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [HA-14516]

SC మాల /B.Tech/C.Govt.బిల్ కలెక్టర్/ Tax. Dept/40,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14516]

రెండో పెళ్ళి/కుల పట్టింపు లేదు/54y/5'3"/ Govt/ 1L PM/2కోట్లు *46y/5'4"/Govt./ 75వేలు/ఒక కోటి *35y/5'2"/40వేలు/50 లక్షలు. "మా సేవ" Ph: 9291503949 [HA-9124]

వడ్డెర/B.Tech/Govt.R.I / రెవెన్యూ Dept /60,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14516]

యాదవ/B.Tech / Govt. Asst. ఇంజినీర్/ఎలక్ట్రికల్Dept / 60,000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-9119]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/ B.Tech/ Govt. Asst. ఇంజినీర్/RWS/50,000/-PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-9119]

రెడ్డి/24y/5'2"/20వేలు/18లక్షలు *28y / 5'3"/ 35వేలు/25లక్షలు/ రెండోపెళ్ళి/32y/5'4" / 60 వేలు/ 40లక్షలు *43y/ 5'2"/Govt/ 40వేలు/ 60లక్షలు. "మా సేవ" Ph: 9346333580 [HA-9124]

యాదవ/B.Tech/C.Govt.Officer (Income Tax Dept)/55,000/-PM/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-9118]

మాల హిందూ/B.Tech/C.Govt.Asst Manager (Canara Bank)/50,000/-PM/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-9118]

బలిజ/కాపు/నాయుడు/25y/5'1" / 50వేలు/ 30లక్షలు *31y/5'3"/35వేలు /20లక్షలు / రెండోపెళ్ళి/*33y/5'2"/40వేలు/28లక్షలు *39y/ 5'4"/ 46వేలు/35లక్షలు "మా సేవ" Ph: 9346333580 [HA-9124]

మాల క్రిస్టియన్/B.Tech/C.Govt.J.E (Railway) 60,000/-PM/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-9118]

II Mach/CNB/Railway/Govt.Job/ 41/5'4"/(M.Sc Mathematics)/ Sal: 12L P/A వెల్ సెటిల్డ్ in Hyd వధువుకు వరుడు కావలెను. Ph: 9391653299 [HA-9121]

SC మాదిగ/27/5'4" / B.Tech / Govt. Job/DRDO/Sal: 10L P/A/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6281925716 [HA-9121]

శ్రీ శ్రీరస్తు-శుభమస్తు మ్యారేజ్ బ్యూరో (ప్రభాకర్ రెడ్డి)

శ్రీ శ్రీరస్తు-శుభమస్తు (Only Reddy's) Branches: (Hyderabad, Vijayawada, Vizag రెడ్డిస్ : రిచ్ ఫ్యామిలీస్: డాక్టర్స్/ సాఫ్ట్‌వేర్స్/బిజినెస్/Govt./Civils All ఇండియా USA/UK/కెనడా/ ఆస్ట్రేలియా/సింగపూర్/ సంబంధాలు కలవు. సంప్ర: Mobiles: 9059189869, 9100454789

వధువు కావలెను

రెడ్డి/1994/5'11"/MCH Gastro/ 50Cr ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1993 / 5'9" / DM Cardiology / 150Cr ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1990/5'9" / DM Gastrology గల వరుడికి డాక్టర్ or Any వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1989/5'10"/B.Tech/ 200Cr ప్రాపర్టీ గల వరుడికి Well Settled వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1995/6 Feet/MS Engg/ 100Cr ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1994/5'10"/MS/Business/80 Cr ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1992/5'10"/MS Engg/USA/ 50Cr ప్రాపర్టీ గల వరుడికి India or USA లో ఉన్న వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1989/5'11"/DM Cardiology/ 100Cr ప్రాపర్టీ గల వరుడికి ఏదైనా 1వ, 2వ సంబంధం వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1990/MSC/5'11"/Own Pharma Company/ 1000Cr ప్రాపర్టీ గల వరుడికి Well Settled వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/ 1988/MBA/5'10" Own Business/500Cr ప్రాపర్టీ గల వరుడికి వధువు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

వరుడు కావలెను

రెడ్డి/1998 / MBBS / 5'6" / 400Cr ప్రాపర్టీ గల వధువుకి Well Settled వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1992/5'5"/MBA/1000Cr ప్రాపర్టీ గల వధువుకి Well Settled 1వ, 2వ వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1990/5'2"/MBBS/100Cr ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్ or Business వరుడు కావలెను. సంప్రదించండి: Ph: 9059189869, 9100454789

రెడ్డి/1994/5'5"/ B.Tech/ 100Cr ప్రాపర్టీ గల వధువుకి Well Settled వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/ 1990/5'5" / MD Dermotology/50 Cr ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్ or Business వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1996 / 5'7" / MBBS/ 150Cr ప్రాపర్టీ గల వధువుకి IAS/IRS/ Business వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1995/5'5"/MS Engg/USA/ 150Cr/ H1 B గల వధువుకి Well Settled USAలో ఉన్న వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1988/5'6" / MS Obg/ 20Cr ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/1991/5'5"/MBA(IIM)/30 Lakhs Package/50Cr ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

రెడ్డి/డైవర్సీ/1998/5'4"/MBA/Own Business Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. సంప్రదించండి : Ph: 9059189869, 9100454789

[D-000]

మాల హిందు/25/5'5"/B.Tech/IIT Job SWE/Sal: 15L PA/అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. Abroad Also OK. Ph: 7702195227 [HA-9121]

ముదిరాజ్/22y/5'4"/28వేలు / 10లక్షలు *26 y/ 5'2"/34వేలు/15లక్షలు/రెండోపెళ్ళి *30y/ 5'2"/ 33వేలు/16లక్షలు *37y/ 5'3"/42వేలు/ 25లక్షలు. "మా సేవ" Ph: 9346333580 [HA-9124]

కమ్మ/49y/విడో/5'5"/V.Fair/Govt.టీచర్/సొంత ఇల్లు & రెంట్స్/25 ఎకరాల మాగాణి/2.5L/PM & Income. పిల్లలులేని వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7095001526 [H-784729]

రెడ్డి/విడో/తక్కువ చదువు/ప్రైవేట్ జాబ్/2 చిన్న ఇళ్ళు గల వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-784729]

నాయుడు/58y/విడో/5'4"/House Wife / 2 సొంత ఇళ్ళు/మామిడి తోటలు ఎవరూ లేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. పిల్లలు లేరు. Ph: 9701190209 [H-784729]

కమ్మ/50y/విడో/MRO/సొంత ఫ్యాక్టరీ / 14 ఎకర్స్ ల్యాండ్ & రెంట్స్/15 Lac Income గల వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-784729]

No Caste Bar/1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK, త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph: W: 7794960803 [H-784729]

కమ్మ/24y/5'4"/60వేలు / 30లక్షలు *28y/ 5'5"/80వేలు/38లక్షలు/రెండోపెళ్ళి/36y/5'3"/ 55వేలు/40లక్షలు *45y/5'2"/75వేలు/ 60లక్షలు. "మా సేవ" Ph: 9346333580 [HA-9124]

రెడ్డి/60y/5'4"/విడోవర్/Degree/పెన్షనర్/బిజినెస్/సొంత ఇల్లు కలిగిన వధువుకి మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 9032646934 [H-784729]

రజక/B.Tech / Govt.Asst. ఇంజినీర్/ ట్రాన్స్ కో / 90,000/-PM / 5'4" ఎత్తు / 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14519]

SC మాల & మాదిగ/M.Tech(EEE)/C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9666887287 [HA-14519]

క్రిస్టియన్ మాల/MBBS,MS/Govt. డాక్టర్/మంచి జీతం/5'4" ఎత్తు/30 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [HA-14519]

బ్రాహ్మణ/27/5'4"/ ఇంటర్. *31/5'3"/B.Com. *35/5'3"/ఇంటర్. కట్నాలు ఇవ్వుకోలేని వధువులకు వరులు కావలెను. అన్ని శాఖల/వయసుల వారికి త్వరగా కుదుర్చబడును. వాట్సాప్: 7815999246 [HA-14518]

కుల పట్టింపు లేదు/59yrs, నెలకు 50,000/- ఆదాయం, సొంత ఇల్లు & వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8179207047 [HA-14518]

రెడ్డి/ విడో/ 31/ 5'4" / డిగ్రీ/బిజినెస్‌లు గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. సంప్ర: 9100717575 [HA-14518]

బ్రాహ్మణ/ 25/5'3" / ఇంటర్. *29/5'3"/ ఇంటర్. *34/5'3"/B.Sc. *38/5'3"/ B.Com అందమైన వధువులకు వరులు కావలెను. బిజినెస్ /పురోహితం OK. Ph: 7893005879 [HA-14518]

రెడ్డి/డైవర్సీ/28y/5'5"/ఫర్నీచర్ బిజినెస్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9948468507 [H-783745]

కుల పట్టింపు లేదు/విడో/47y/Dept of Leagal Metrology 1.5 L PM సొంత విల్లాలు /కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9502291405 [H-783745]

రెడ్డి/Unmarried /26y/5'4"/గవర్నమెంట్ టీచర్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9849319880 [H-783745]


రెడ్డి/విడో/60y/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు/ Shops Rents ఏ బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9676949745 [H-783745]

SC/ఆది ఆంధ్ర / ఇంటర్ /42y/5'3"/లేట్ మ్యారేజ్ వధువుకు Hydలో 50K పైన జీతం జాబ్ ఉన్న అప్పర్ క్లాస్ 1st మ్యారేజ్ వరుడు కావలెను. డైరెక్ట్. Ph: 9502172967 [H-783682]

కాపు వధువు B.Tech వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. శ్రీ ధనలక్ష్మి మారేజ్‌బ్యూరో అన్ని కులాల వాళ్ళకి లేట్, రెండవ, కన్వర్టెడ్ మ్యారేజెస్ చూడబడును. HO ఏలూరు. సంప్ర: 9390767614, BO JRG 9985450777 [P- 302]

కాపు / కులపట్టింపులేదు/48సం॥/ గ్రూప్-1 ఆఫీసర్/ అన్ మ్యారీడ్ / రిచ్ ఫ్యామిలీ వధువుకు 1వ/2వ ఆర్థికంగా స్థిరపడిన వరుడు కావలెను. 9392645955 [G-784384]

వేదికలు



సునీతా మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాలవారికి త్వరగా చూపబడును. (స్త్రీలకు ఫ్రీ). Ph: 9110593035 [H-783745]

వడ్డెర వధూవరుల వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి. Ph: 9381553423 [HA-14517]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784784]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-783745]

ధృవ మ్యారేజెస్ / అన్ని కులాల వారికి 1 / 2 / విడో/డైవర్సీ తగిన సంబంధాలు చూడబడును. స్త్రీలకు ప్రత్యేకం. Ph: 9949395407 [H-783398]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Hemanth, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784784]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-784774]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Sai Tej Ph:7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784784]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నాయుడు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-784701]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Sai Tej Ph:7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784784]

VEDIKA365.com నచ్చితేనే ఫీజు ప్రతీ నెల పరిచయ వేదిక ఫ్రీగా బయోడేటా పంపి ప్రొఫైల్స్ చూడండి. వివరాలు గోప్యం వాలంటీర్స్‌కి స్వాగతం. 8985811875 [H-783230]

NRI Special-USA, UK, CANADA, AUS పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784784]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-676]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Hemanth, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784784]

High Profiles బిజినెస్, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, గ్రూప్-1,విదేశీ, పొలిటికల్ వారికి ప్రత్యేక శ్రద్ధతో పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణమ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1640]

★★

కళ్యాణ కల్పవల్లి: గుంటూరు అన్ని కులముల వారికి దేశ విదేశీ సంబంధాలకై వెంటనే సంప్రదించండి. Y.రాఘవరెడ్డి. సంప్ర: 93941 10276 [G-784385]

Reddy's కు మాత్రమే: ఒకే ఫోన్ కాల్‌తో సంబంధములు కుదుర్చబడును. US, UK, Aus, Canada, Hyd, AP సంప్ర: B.Siva Rama Reddy. 7989086110, 6302388950 [G-784500]

మాల కులస్తులకు మాత్రమే ఫారిన్ సంబంధాలు రోజు వారి కూలి, సంప్రదాయ కుటుంబ సంబంధాలు రెడీగా ఉన్నాయి. వధువు వరుడు కావలసిన వారు సంప్రదించండి. 7093388591 [G-782104]

గాంధర్వ మ్యారేజెస్. అన్ని కులముల వారికి వివాహ సంబంధములు చూడబడును. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, కడప. 8985611100. [T-8234]

Mala - Madiga Christian/Hindu, IAS, IPS, Doctors (PG), Bank PO's, Railways, Govt. Employees, Software (IITs & NITs) ✆ 99497 20682. [T-1645]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1430/- for 4 Lines 385/- Extra Line	Andhra Pradesh: 990/- for 4 Lines (Incl. Hyd) 275/- Extra Line
Telangana : 880/- for 4 Lines (Incl. Hyd) 240/- Extra Line	* Color 25% Extra

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.

3+3 3 ప్రకటనలకు చెల్లించండి 3 ప్రకటనలు ఉచితంగా పొందండి

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లిగూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	: 99516 02861

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225453

ఆర్‌ఎస్ బ్రదర్స్ ఆఫర్ల వర్షం

సాక్షి, హైదరాబాద్: దసరా, దీపావళి పండుగల సందర్భంగా ఆర్‌ఎస్ బ్రదర్స్ ఆఫర్ల వర్షం కురిపిస్తోంది. ఈ పండుగలకు సంప్రదాయంతోపాటు ఆధునికత ఉట్టిపడే సరికొత్త వస్త్రాలతోపాటు నగలనూ పెద్ద ఎత్తున అందుబాటులో ఉంచినట్లు ఆర్‌ఎస్ బ్రదర్స్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్వదినాలను తెలుగు మహిళలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ... షాపింగ్ చేసిన వారికి 2.5 కేజీల బంగారం, 80 కేజీల వెండి, 150 శాంసంగ్ టీవీలు, 600 గ్రైండర్లు, 1375 ఎలక్ట్రిక్ కుక్కర్లతోపాటు మరెన్నో బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొంది.

ఆకర్షణీయమైన డిస్కౌంట్స్

సాక్షి, హైదరాబాద్: దసరా, దీపావళి పండుగల సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఆకర్షణీయమైన డిస్కౌంట్స్‌ను అందజేస్తోంది. చీరలు, మెన్స్‌వేర్‌పై డిస్కౌంట్‌తోపాటు అతి తక్కువ తరుగుతో బంగారు ఆభరణాలను, తరుగు, మజూరీ లేని వెండి ఆభరణాలను అందుబాటులో ఉంచినట్టు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్ పి.వి.ఎస్.అభినయ్ తెలిపారు. దసరా-దీపావళి లక్కీ బంపర్‌డ్రాలో భాగంగా రూ.ఆరుకోట్ల విలువైన బహుమతులను రెండువేల మంది విజేతలకు అందజేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా ఈనెల 5న, దీపావళి సందర్భంగా ఈనెల 25న బంపర్‌డ్రా ఫలితాలు వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు.

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

• విజయవాడలో 55 స్టాళ్లతో ఏర్పాటు • ఆకట్టుకుంటున్న సీఆర్డీఏ స్టాల్

సాక్షి, అమరావతి: రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగంలో సేవలందిస్తున్న సంస్థలతో ది కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్(క్రెడాయ్) విజయవాడ చాప్టర్ ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో శనివారం విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు కొనసాగే ఈ ప్రాపర్టీ షోను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహ నిర్మాణ సంస్థలతో పాటు నిర్మాణ పరికరాలు, ఇంటీరియర్ కంపెనీలను కూడా ఒకే చోటుకు చేర్చి.. ప్రాపర్టీ షో ఏర్పాటు చేయడం సొంతిల్లు కొనాలనుకునేవారికి ఎంతో ఉపయోగకరమన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తూ.. బిల్డర్లకు అండగా ఉంటోందన్నారు. కాగా, ఈ ప్రాపర్టీ షోలో 55 సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. కొనుగోలుదారులకు ఆర్థికంగా సహాయం చేసేందుకు, గృహ రుణాలిచ్చేందుకు ఎస్‌బీఐ కూడా స్టాల్ పెట్టింది.

సీఆర్డీఏ స్టాల్‌కు విశేష స్పందన

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీసీఆర్డీఏ) ఏర్పాటు చేసిన స్టాల్‌కు విశేష స్పందన వచ్చిందని అధికారులు తెలిపారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవినేని అవినాశ్ ఈ స్టాల్‌ను ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం టౌన్‌షిప్, నవులూరులోని అమరావతి టౌన్‌షిప్, ఇబ్రహీంపట్నంలోని ట్రక్ టెర్మినల్, తెనాలి చెంచుపేట టౌన్‌షిప్‌లలోని ప్లాట్ల వివరాలు తెలుసుకునేందుకు సందర్శకులు ఆసక్తి కనబరిచారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ అలీం బాషా నేతృత్వంలో అధికారులు ప్లాట్ల ప్రత్యేకతల గురించి సందర్శకులకు వివరించారు. అన్ని ప్రభుత్వ అనుమతులతో అందించే ఈ ప్లాట్లను కొనేవారికి 60 శాతం భూమి విలువపైనే రిజిస్ట్రేషన్ చార్జీలుంటాయని, మిగిలిన 40 శాతం అభివృద్ధి చార్జీలపై రిజిస్ట్రేషన్ ఫీజు ఉండదని అధికారులు చెప్పారు. ఆసక్తి గలవారికి బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం కూడా స్టాల్ కొనసాగుతుందని, వివరాలకుhttps://konugolu.ap.gov.in, https://crda.ap.gov.in వెబ్‌సైట్లను, 0866-2527124 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఆసక్తిదారులు ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని, 13న ఈ-వేలం నిర్వహిస్తామని తెలిపారు.

లాట్ దసరా, దీపావళి ధమాకా ఆఫర్లు



సాక్షి, హైదరాబాద్: మొబైల్ రిటైల్‌రంగంలో ఏపీ, తెలంగాణల్లో వేగంగా విస్తరించిన మల్టీ బ్రాండ్ మొబైల్ రిటైల్ చైన్ లాట్ మొబైల్స్ దసరా, దీపావళి ధమాకా ఆఫర్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం.అఖిల్ మాట్లాడుతూ తమ లాట్ మొబైల్స్ దక్షిణ భారతదేశపు మొబైల్ రంగంలో ఒక సంచలనం సృష్టించిందని, లాట్ షోరూంలన్నింటినీ అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని బ్రాండెడ్ మొబైల్స్, స్మార్ట్ టీవీలు, లాప్‌టాప్స్, స్మార్ట్ వాచెస్, హోం థియేటర్ వంటివి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై ఫైర్ బోల్ట్ కాలింగ్ వాచ్, టవర్ ఫ్యాన్, టీడబ్ల్యూఎస్ ఎయిర్ పాడ్స్, పోర్టబుల్ స్పీకర్, నెక్‌బ్యాండ్ హోం థియేటర్ కాంబో ఆఫర్లు లభిస్తాయన్నారు. స్మార్ట్ టీవీ రూ.8,999, లాప్‌టాప్స్ రూ.17,499 కే లభిస్తాయని తెలిపారు.

దేశం వంచనకు గురవుతోంది!

• అన్ని అనుకూలతలు ఉన్నా వెనుకబడే దుస్థితి ఎందుకు?: సీఎం కేసీఆర్
• అన్నపూర్ణగా నిలవాల్సిన మనం విదేశీ దిగుమతులపై ఆధారపడుతున్నాం
• నీచ ప్రయోజనాల కోసం కొందరు విష బీజాలు నాటుతున్నారు

సాక్షిప్రతినిధి, వరంగల్: ''ప్రపంచంలో ఏ దేశానికీ లేని అనుకూలతలు భారత్‌కు ఉన్నాయి. అయినా ప్రపంచ దేశాలతో పోలిస్తే వెనుకబడింది. ప్రపంచానికే అన్నపూర్ణగా నిలవాల్సిన మనం విదేశీ ఆహార పదార్థాల మీద ఆధారపడుతున్నాం. ఎందుకు మనకీ దుస్థితి. దేశం వంచనకు గురవుతోంది. అందరినీ కలుపుకొని పోయే పూలబొకే లాంటిది ఈ భారతదేశం. కానీ కొందరు దుర్మార్గులు నీచ ప్రయోజనాల కోసం దేశంలో విష బీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని సంస్కరించడానికి, దేశాన్ని మంచి మార్గంలో నడిపించడానికి మన వంతు కృషి చేయాలి..'' అని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం కేసీఆర్.. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ''దేశంలో మొత్తం 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అద్భుతమైన వ్యవసాయ అనుకూల వాతావరణం ఉంది. మనదేశం కంటే మూడు రెట్లు పెద్దగా ఉండే అమెరికాలో వ్యవసాయానికి అనుకూలమైన భూమి కేవలం 29 శాతమే. మనకంటే రెండింతలుండే చైనాలో ఇది 16 శాతమే. కానీ మన దేశం విస్తరించి ఉన్న 83 కోట్ల ఎకరాల భూభాగంలో సగం దాకా.. అంటే 41 కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉంది. అయినా విదేశీ ఆహార పదార్థాల మీద ఆధారపడుతున్నాం. ప్రపంచానికే ఆహారం అందించగల మన దేశం వంచించబడుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వేల మంది రైతులు 13 నెలలకుపైగా ధర్నాలు చేసే పరిస్థితి నెలకొంది. ఎందుకు మనకీ దుస్థితి?'' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

'జగనన్న విదేశీ విద్యా దీవెన' గడువు పెంపు

- మరింత మందికి మేలు చేసేందుకు 30 వరకు పెంచిన ప్రభుత్వం
- సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకుడు హర్షవర్ధన్



సాక్షి, అమరావతి: జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి దరఖాస్తుల గడువును ఈ నెల 30 వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకుడు హర్షవర్ధన్ తెలిపారు. దీనికి సంబంధించి ఆయన శనివారం వివరాలు వెల్లడించారు. పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి పేరొందిన యూనివర్సిటీల్లో పెద్ద చదువులు అభ్యసించాలన్న గొప్ప లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ(అగ్రవర్ణ పేదలు), దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇందుకు దరఖాస్తు చేసుకునేలా గత నెల 30 వరకు ప్రభుత్వం గడువిచ్చిందన్నారు. ఇప్పటి వరకు 392 దరఖాస్తులొచ్చాయని, అయితే ఈ పథకంలో మరింత మందికి మేలు చేసే లక్ష్యంతో మరో నెల రోజుల పాటు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఒకటి నుంచి 200 క్యూఎస్ ర్యాంకులు కలిగిన విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఇది వర్తిస్తుందని తెలిపారు. ఒకటి నుంచి వంద క్యూఎస్ ర్యాంకింగ్ కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు తెచ్చుకున్న విద్యార్థులకు ఫీజు రూ.కోటి అయినా నూరు శాతం రీయింబర్స్‌మెంట్, క్యూఎస్ ర్యాంకుల్లో 101 నుంచి 200లోపు కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు తెచ్చుకుంటే రూ.50 లక్షల వరకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చేసేలా పథకాన్ని రూపొందించినట్టు వివరించారు. రూ.8 లక్షల్లోపు వార్షికాదాయం కలిగిన వారు ఈ పథకానికి అర్హులని చెప్పారు. ఈ పథకంలో ఉన్న నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ఎంతమందికైనా ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని హర్షవర్ధన్ వివరించారు.

ట్రిపుల్ ఐటీలకు 9 వరకు దసరా సెలవులు

నూజివీడు: రాష్ట్రంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలకు 9వ తేదీ వరకు దసరా సెలవులను ప్రకటించారు. దీంతో ట్రిపుల్ ఐటీలకు చెందిన విద్యార్థులందరూ శనివారం ఇంటిబాట పట్టారు. సెలవుల నేపథ్యంలో నూజివీడు ట్రిపుల్ ఐటీలోని విద్యార్థులందరూ నేరుగా వారి ప్రాంతాలకు చేరుకునేందుకు గాను ఆర్టీసీ నూజివీడు అధికారులు ట్రిపుల్ ఐటీ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. దాదాపు 8 వేల మంది విద్యార్థులుండగా వారి కోసం రాజమండ్రి, అమలాపురం, రాజోలు, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, ఒంగోలు తదితర ప్రాంతాలకు 56 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. దీంతో ఈ బస్సలు శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు విద్యార్థులను వారి ప్రాంతాలకు తీసుకెళ్లాయి. అయితే దూర ప్రాంతాలకు చెందిన కొందరు విద్యార్థులు విజయవాడ, హనుమాన్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లకు వెళ్లారు.

ఏపీ బీఆర్క్ ప్రవేశాల ర్యాంకులు విడుదల

ఏఎఫ్‌యూ: రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(బీఆర్క్)లో ప్రవేశాలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ర్యాంకులను విడుదల చేసినట్టు ఏపీ బీఆర్క్ ప్రవేశాల స్టేట్ కన్వీనర్ ఆచార్య సురేంద్రనాథ్‌రెడ్డి శనివారం తెలిపారు. కడప నగరంలో ఆయన మాట్లాడుతూ ర్యాంకులు పొందిన అభ్యర్థులు 5 నుంచి 7వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచించారు. 8న కళాశాలల వారీగా సీట్లు పొందిన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచుతామని తెలిపారు. ప్రవేశాలు పొందిన కళాశాలల్లో విద్యార్థులు అక్టోబర్ 10న రిపోర్ట్ చేయడంతో పాటు నిర్దేశించిన ట్యూషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 11న మిగులు సీట్ల వివరాలను ప్రదర్శిస్తామని, అనంతరం 12, 13 తేదీల్లో రెండో విడత ప్రవేశాలు నిర్వహిస్తామని చెప్పారు. 14న ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రదర్శన, 15న కళాశాలలో రిపోర్టింగ్ ఉంటుందని తెలిపారు. 17న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని సురేంద్రనాథ్‌రెడ్డి వివరించారు.

12 నుంచి రెండో విడత ప్రవేశాలు

కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో బీఎఫ్‌ఏ, బి.డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 12న రెండో విడత ప్రవేశాల ప్రక్రియ నిర్వహిస్తున్నట్టు ఏడీసెట్-22 కమిటీ చైర్మన్, విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వీసీ ఆచార్య మునగల సూర్యకళావతి, ఏడీసెట్ కన్వీనర్, రిజిస్ట్రార్ ఆచార్య సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరంలో బీఎఫ్‌ఏ పెయింటింగ్, శిల్పం, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఇంటీరియర్ డిజైన్) కోర్సుల్లో ప్రవేశాలకు తొలి విడతలో హాజరుకాలేని విద్యార్థుల సౌకర్యార్థం రెండో విడత ప్రవేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాల కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత కలిగిన వారందరూ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, నిర్ణీత ఫీజుతో హాజరు కావాలన్నారు. కౌన్సెలింగ్‌కు వచ్చే అభ్యర్థులకు ఆ రోజే సీట్లు కేటాయించనున్నట్టు వివరించారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యం

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



స్కిల్ హబ్‌ను ప్రారంభిస్తున్న సజ్జల

కడప కార్పొరేషన్: యువతలో నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. వైఎస్సార్ జిల్లా కడపలోని ప్రభుత్వ ఐటీ కళాశాలల ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ను శనివారం ఆయన ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా మాట్లాడుతూ సీఎం ఆదేశాలతో ప్రతి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ సలహాదారు(స్కిల్ డెవలప్‌మెంట్, శిక్షణ) చల్లా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికులకు ఉపాధి కల్పించే లక్ష్యంలో భాగంగా సీఎం జగన్ రెండు స్కిల్ వర్సిటీలు, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన సజ్జల

సిద్దవటం: అన్నమయ్య జిల్లా సిద్దవటం మండలంలోని నేకనాపురానికి సమీపంలో డాక్టర్ సంజీవమ్మ, డాక్టర్ తక్కోలి మాచిరెడ్డి దంపతులు నిర్మించిన జీవని వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆశ్రమానికి తన వంతుగా రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పండుగాయల రత్నాకర్, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఓబులేసు పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.